


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 24-9-2025 పేజీలు: 22

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




## ఆదిలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా మంగళవారం కనకమహాలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

2వ పేజీలో



6వ పేజీలో

## చిరు వ్యాపారులపై కూటమి సర్కార్ కక్షసాధింపు...!

## వీధి విక్రయదారులకు శుభవార్త..



- అర్హులైన వీధి విక్రయదారుల గుర్తింపుకు జీవీఎంసీ చర్యలు
- అపోహలు,వదంతులు ,అసత్య ప్రచారాలు నమ్మవద్దు
- యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం.సత్యవేణి

వార్త 7పేజీలో

నేడు రాష్ట్ర మహిళా కమిషన్ రాయపాటి శైలజ

## నగరానికి రాక

సెంట్రల్ జైలు మహిళా ఖైదీలతో ముఖాముఖి..!

## ప్రజల మనిషిగా..

# సీపీ మార్క్





- సీపీకే మళ్లీ పట్టాభిషేకం..

- కొన్నేళ్లుగా సీపీ బదిలీపై వీడిన ఉత్కంఠ
- పోలీస్ శాఖలో అంతర్గతంగా చర్చ
- సిబ్బంది లో ఆపద్బాంధవుడిగా ఆదరణ
- అటు పోలీస్ అధికారిగా, ఇటు వ్యక్తిగతంగా అందరికీ చేరువ
- సీపీగా మరో ఏడాది సుపరిపాలనే..
- సీపీ పనితీరుపై సీఎం చంద్రబాబు హర్షం

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ బదిలీ అవుతారని కొన్నేళ్లుగా విస్తృత ప్రచారం జరుగుతుంది.దీనిపై పోలీసు శాఖలో కూడా అంతర్గతంగా చర్చ కొనసాగుతుంది.ఇక మీడియా వాట్సప్ గ్రూపులలో అయితే ఆ వార్త మరింత విస్తృతంగా హల్ చల్ చేసింది. ప్రభుత్వం కొత్త సిపిని నియమించారని నేడో రేపో కొత్త సీపీ బాధ్యతలు చేపడతాడని,ప్రస్తుత సీపీ బదిలీ కావడం ఖాయమని ఎలాంటి ఆధారాలు లేని ఫేక్ ప్రచారం కొనసాగింది. విస్తృత ప్రచారం జరుగుతున్న ఈ విషయంపైచివరకు ప్రస్తుత సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తాను బదిలీ కావడం లేదని స్వయంగా ఆయనే చెప్పడంతో ఒక్కసారిగా కమిషనరేట్‌లో కలవరం రేపింది. గత ఆరు నెలలుగా సిపి బదిలీ అంటూ పోలీసు శాఖలను కొందరు అధికారులు మీడియాకు లీకులు ఇస్తూ వచ్చారు...!

వార్త 2పేజీలో



## వీఆర్వో అండదండలతో

# భూ.. మాయు..!!

- మధురవాడ సర్వే నంబర్ 27 లో కబ్జాలు యధాతథం..
- కొండ దిగువ ప్రాంతం లో కొనసాగుతున్న కబ్జాలు
- బినామీలకు అడ్డగోలుగా నకిలీ పట్టాలు
- పెద్దమొత్తంలో బినామీ పేర్లతో అమ్మకాలు..!
- నిద్ర మత్తులో తహశీల్దార్..!!

2వ పేజీలో

# సిపికే మళ్లీ పట్టాభిషేకం..



(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ బదిలీ అవుతారని కొన్నేళ్లుగా విస్తృత ప్రచారం జరుగుతుంది. దీనిపై పోలీసు శాఖలో కూడా అంతర్గతంగా చర్చ కొనసాగుతుంది. ఇక మీడియా వాట్సప్ గ్రూపులలో అయితే ఆ వార్త మరింత విస్తృతంగా హల్ చల్ చేస్తుంది. ప్రభుత్వం కొత్త సిపిని నియమించారని నేడో రేపో కొత్త సిపి బాధ్యతలు చేపడతాడని, ప్రస్తుత సిపి బదిలీ కావడం ఖాయమని ఎలాంటి ఆధారాలు లేని ఫేక్ ప్రచారం ప్రస్తుతం కొనసాగుతుంది. విస్తృత ప్రచారం జరుగుతున్న ఈ విషయంపై చివరకు ప్రస్తుత సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తాను బదిలీ కావడం లేదని స్వయంగా ఆయనే చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.గత ఆరు నెలలుగా సిపి బదిలీ అంటూ పోలీసు శాఖలను కొందరు అధికారులు మీడియాకు లీకులు ఇస్తూ వస్తున్నారు. అయితే అది వాస్తవమో కాదో తెలియకుండా మీడియా వాళ్ళు కూడా ఆ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుత సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ పై ఎటువంటి ఆరోపణలు లేవు.క్రమశిక్షణ గల అధికారిగా,వృత్తిలో నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ, విశాఖ పోలీస్ శాఖకు ఆయన మంచి గుర్తింపు తీసుకువస్తున్నారు. అయితే కొందరు కింద స్థాయి సిబ్బంది సిపి కఠినంగా వ్యవహరిస్తూ ఉండడం పట్ల నచ్చక ఆయనపై బదిలీ వేటు పడిందని, అసత్య ప్రచారం చేసి సిపి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేశారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వచ్చాయి.సిపికి కూడా పోలీసు శాఖలో అంతర్గత శత్రువులు ఉన్నారని ప్రచారం కూడా జరుగుతుంది. కొంతమంది కిందిస్థాయి సిబ్బంది ఆయనపై లేనిపోని ప్రచారం చేస్తూ ఉండటం వల్ల ఆ ప్రచారమే నిజం అనుకుని అందరూ అనుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.ఒక అధికారి గాని కాకుండా సిపిలో మానవత్వం గల ఒక మంచి మనిషి కూడా ఉన్నారు. ఆయన ఇతరులకు సాయం చేయడంలో ఎప్పుడూ ముందు ఉంటారు. పోలీసులకు అయితే నేమి పోలీసు కుటుంబాలకు అయితేనేమి లేదా బయట ప్రజలకు కూడా ఎవరైనా ఇబ్బందులు పడుతూ ఉంటే వారికి సహాయం చేసేందుకు ఆయన ఎప్పుడూ వెనకడుగు వేసింది లేదు. ఈ కారణంగా విశాఖ ప్రజలకు ఆయన ఆప్తుడయ్యారు. ప్రజలు కూడా ఆయనను తమ ఆత్మబంధువుగా భావిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల సిపి విశాఖపట్నం నుంచి బదిలీ అవుతున్నారు అనే విస్తృతంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నేరుగా ఆయనే తాను బదిలీ బదులు కావడం లేదని అయినా స్పష్టం చేయడం జరిగింది. ఆయనకు ఎటువంటి రిమార్క్ లేకపోవడం వల్ల, పోలీసు శాఖలో ఆయన చేస్తున్న వినూత్న ప్రయోగాలు, ప్రయత్నాలు సఫలం అవుతూ ఉండటం పోలీసు శాఖకు మంచి పేరు తీసుకు వస్తూ ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి విశాఖపట్నం సీపీగా అతనిని కొనసాగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆయన సిపిగా చేసిన మంచి పనులు తనని మళ్లీ విశాఖపట్నంకు సీపీగా కొనసాగించేలా చేశాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా క్రింది స్థాయి పోలీసు సిబ్బందికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమును పోలీసు సంక్షేమ నిధుల నుండి ఖర్చుపెట్టి వారి ఫ్యామిలీ అందరికీ భరోసా కల్పించడం పట్ల ఇప్పటికే ఆయనకు మంచి గుర్తింపు వచ్చింది. క్రింది స్థాయి సిబ్బంది యొక్క ఫ్యామిలీలకు ఇబ్బంది కలగకుండా పోలీస్ కానిస్టేబుల్ అందరికీ ఉన్నంతలో వారు కోరుకున్న దగ్గర పోస్టింగులు ఇచ్చి క్రింది స్థాయి సిబ్బందికి దేవుడయ్యారు. విశాఖ ప్రజలందరికీ 24 గంటలు అందుబాటులో ఉండడానికి తన సెల్ ఫోన్ నంబర్ ను ప్రజలందరికీ తెలిసేలా అందుబాటులో ఉంచి పోలీసు విధులను ప్రజలకు చేరువు చేశారు. నవ సమాజ నిర్మాణం అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చెడు అలవాట్లు చేరువు కాకుండా నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని వారందరికీ బోధించి మంచి మార్గాన్ని పట్టేలా తీర్చిదిద్దుతున్నారు. విశాఖ సిటీలో రౌడీ మూకల ఆట కట్టించడానికి ప్రత్యేక ప్రణాళిక తయారుచేసి శాంతి భద్రతలను అదుపులోనికి తీసుకొచ్చారు. విశాఖ సిటీలో మంచి నడవడిక కలిగిన పోలీసులను ఎంచి పోస్టింగులను ఇవ్వడం ద్వారా సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇచ్చారు. తన దగ్గరకు బాధతో వచ్చేవారికి ఏదో ఒక మేలు చేసి పంపడం తన నైజం. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు చేదోడు వాదోడుగా గా సహాయం చేస్తూనే ఉన్నారు. విశాఖలో సీపీ గా శంఖబ్రత బాగ్చీ వల్ల తమకు న్యాయం జరుగుతుందని ప్రజలకు గట్టి నమ్మకం ఏర్పడింది. ఇవ్వన్నీ చూసి రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు సర్కార్ గుర్తించిందిని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అందుకే బదిలీ వేటు లేకుండా మళ్ళీ విశాఖ సిపిగా తననే ప్రభుత్వం పట్టాభిషేకం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమతున్నాయి.

# విఆర్వో అండదండలతో భూ మాయ..!!



**మధురవాడ, సెప్టెంబర్ 23, మేజర్న్యూస్:** మధురవాడ లో భూకబ్జాదారులు రెచ్చిపోతున్నారు. అదును చూసి ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారితో సహా స్థానిక రాజకీయ పార్టీల నేతలు కబ్జాలకు పాల్పడుతున్నారు. ఖాళీ ఉన్న ప్రభుత్వ స్థలాల వివరాలను రెవెన్యూశాఖ అధికారులు,సిబ్బంది ద్వారా తెలుసుకుని పథకం ప్రకారం ఆ భూములను కాజేస్తున్నారు. ఈ భూములకు క్రమబద్ధీకరణ పేరుతో నకిలీ పట్టాలు తీసుకుని వీటిని బినామీ పేర్లతో పెద్దమొత్తంలో అమ్మకాలు ఇప్పటికే అమ్మకాలు చేసేశారు.ప్రభుత్వ రెవెన్యూ సర్వే నంబర్ 27 లో ఉన్న ప్రభుత్వ భూములు ఇదే విధంగా కబ్జాల పాలవుతున్నాయి. తాజాగా శివ శక్తి నగర్ స్మశానవాటిక ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిను కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేపట్టేశారు. ఈ నిర్మాణం పై ఫిర్యాదులు,మీడియా పత్రికల్లో కధనాలు రావడంతో రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జా గురైన ప్రభుత్వ భూములు అక్రమాలు తొలిగించారు.తొలిగించిన భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మళ్ళీ యధావిధిగా రెవెన్యూ విఆర్వో అండదండలు పుష్కలంగా ఉండడంతో మళ్ళీ అదే భూము లో అక్రమ నిర్మాణాలు మొదలు పెట్టేశారు.భారీ ఎత్తున ముడుపులు చేతులు మారడంతో అధికారులు కబ్జా దారులకు ప్రోత్సాహించారని విమర్శలు ఇప్పుడు వచ్చిపడుతున్నాయి.ఈ సర్వే నెంలో భూముల్లో కబ్జాలు జరుగుతున్న అధికారులు నామ మాత్రంగా తొలగిస్తున్నారు. తర్వాత పరిస్థితి మళ్ళీ మాములే మారిపోతుంది. కొండ దిగువ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి విచ్చలవిడిగా లక్షలాది రూపాయలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ రూరల్ రెవెన్యూశాఖ చాలా వరకు అడ్డగోలు పట్టాలు మంజూరు చేసి కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారు. బినామీ పేర్లతోఇక్కడ భారీగా అమ్మకాలు కూడా జరుగుతున్నాయి. కబ్జాదారుల ఆగడాలకు అధికారులు వత్తాసు పాలకడంతో ఇక్కడ కబ్జాలు మూడు పువ్వులు- ఆరు కాయలు అనే తీరును నడుస్తుంది. కళ్ల ముందే ఇంత జరుగుతున్నా ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదు. ఇక్కడ కబ్జాలకు సంబంధించి అధికారుల వద్ద సమాచారం ఉన్నప్పటికీ కబ్జాదారుల పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రెవెన్యూ శాఖ లో పని చేసే కొంతమంది అధికారులు, సిబ్బంది కాసుల కోసం ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు అప్పనంగా అప్పగిస్తూన్నారు. వీరిని అడిగే వారు లేరు. ఏదైనా పిర్యాదు చేస్తే చర్యలు తీసుకోరు. పైగా కబ్జాదారులకు జాగ్రత్తగా ఉండాలని ఫిర్యాదుల కోసం ముందస్తు హెచ్చరికలు చేస్తున్నారనే సమాచారం. ప్రజలు కూడా అధికారులు తీరు పై మండిపడుతున్నారు. కబ్జాలు చేసే ఎవరి పసిన అయిన ఒకేలా చర్యలు తీసుకోవాలి. మనిషిని బట్టి,వారి స్టేటస్ ను బట్టి, డబ్బు,పరపతి ని బట్టి అధికారుల చర్యలు ఉండటం విచారకరమని ప్రజాసంఘాల నేతలు విమర్శిస్తున్నారు. పట్టపగలే కళ్లెదుటే ప్రభుత్వ భూములు కబ్జాలు పాలవుతుంటే అధికారులు చోద్యం చూస్తూ ఉండటం పై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేనికి తోడు రాజకీయ నేతలు కూడా ఈ వ్యవహారంలో తలదూర్చి కబ్జారాయుళ్లకు వంత పాడటం సరికాదని స్థానికులు అంటున్నారు. స్థానిక రాజకీయ పార్టీల కబ్జాల కు పాల్పడుతున్నారు. దీంతో ఎవరి పై ఫిర్యాదు చేయాలి.పిర్యాదు చేస్తే ఏదైన చర్య ఉంటుందా. అసలు ఉండదు.అధికార పార్టీ నేతలు భూకబ్జాలు చేస్తున్నారని పెద్ద ఎత్తున జనం ఆరోపిస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఈ భూ రాబందులు వాలిపోయి ప్రభుత్వ భూములను మింగేస్తున్నారని అంటున్నారు.ఇప్పటికైనా రూరల్ తహశీల్దార్ జిల్లా కలెక్టర్ ఈ కబ్జాలు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆదిలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, మేజర్న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహొత్సవంలో భాగంగా మంగళవారం కనకమహాలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు . భక్తులకు ఎటువంటి దేవస్థాన అధికారులు అని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం కనకమహాలక్ష్మి అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన అధికారులు తెలిపారు.

## గంగులయ్యకు రఘునాథ్ దంపతుల సత్కారం



**అరకులోయ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు,సృజనాత్మకత అకాడమీ చైర్మన్,జనసేన పార్టీ సీనియర్ గిరిజన నాయకుడు డాక్టర్ వంపూరి. గంగులయ్యను అరకులోయ నియోజకవర్గ జనసేన పార్టీ క్రియాశీల సీనియర్ గిరిజన నాయకుడు,పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సమర్డి.రఘునాథ్ అర్ధాంగి సమర్ధి.గులాబితో కలిసి ఘనంగా సన్మానించారు.విజయవాడ ఏపీ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ హరిత బెర్మ్ పార్క్ హాల్లో రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ ప్రమాణస్వీకరోత్సవానికి దంపతులు హాజరై నూతన చైర్మన్ వంపూరి. గంగులయ్యకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు,మాజీ సర్పంచ్ సమర్ధి.రఘునాథ్ మాట్లాడుతూ గంగులయ్య మరెన్నో గొప్ప పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరారు. అంతరించిపోతున్న జానపద కళలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై దృష్టి సారించండి

**- జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించండి**

**: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



**పాడేరు, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలపై దృష్టి సారించాలి, జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అధికార యంత్రాంగం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు మందిరంలో జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, గ్రామీణ నీటిపారుదల శాఖ, బ్యాంకింగ్, లేబర్, డ్వామా, జి.ఎస్.డబ్ల్యు, పంచాయతీరాజ్ శాఖలపై జిల్లా అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. పి జి ఆర్ ఎస్ లో పెండింగ్ లో ఉన్న పిర్యాదులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి హెచ్ఆర్డి మంత్రివర్యులు లోకేష్ సూచనలు పిజిఆర్ఎస్ అర్జీ దారుల మనోవేదనలు సమీక్షించారు. ముందుగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. మొండి బకాయిలు క్లీర్ అయితే కొత్త ఋణలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వారానికి ఒక టార్గెట్ పెట్టుకొని ఋణల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారులు సంబంధిత సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేయనుకోవాలన్నారు. డిజిటల్ ద్వారా బ్యాంక్ లింకేజి చేయాలన్నారు. తదుపరి డ్వామా సమీక్షలో ప్రాజెక్ట్ అధికారి డా విద్యాసాగర్ నేటికీ చేపట్టిన పనులు వివరించారు. పనికి ఆహార పథకం పనులు ఎలా మంజూరు చేయాలో ప్రణాళికలు చేసుకోవాలన్నారు. చేసిన పనులు పూర్తి నాణ్యత ఉండేలా చూడాలన్నారు. మండల స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి మొక్కలు పంపిణి, చేపట్టిన పనులు వివరించారు. 30వేల ఎకరాల్లో పూర్తి స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగాలన్నారు. ముఖ్యమంత్రి కలెక్టర్ కాన్ఫిరెన్స్ లో నిర్దేశించిన అంశాలపై సమీక్షించారు. గ్రౌండ్ వాటర్ అభివృద్ధికి డ్వామా డ్రింకింగ్ వాటర్, ఇరిగేషన్ శాఖలు కలసి ఒక బృందంగా ఏర్పాటు అయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.




## సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యం కు ఎమ్మెల్యే పంచకర్ల లేఖ



**పరవాడ, సెప్టెంబర్ 23 ,మేజర్‌న్యూస్:** సింహాద్రి ఎన్టిపిసి నుండి విడుదల అవుతున్న బూడిద (ఫ్లాయాస్) కాలుష్యాన్ని నియంత్రించాలని సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు లేఖ రాసారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సింహాద్రి ఎన్టీపీసీ నుండి వస్తున్న బూడిద కాలుష్యం వలన ఏర్పడుతున్న సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యం దృష్టికి తీసుకు వస్తున్నారని తెలిపారు. సింహాద్రి ఎన్టీపీసీ నుండి బూడిదను తరలిస్తున్న వాహనాలు బూడిదను తరలించే క్రమంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన రోడ్లన్నీ బూడిదమయం అవటమే కాకుండా పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. బూడిద వాతావరణంలో కలిసిపోయి ప్రజలు పీల్చే గాలి కలుషితం అవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఫలితంగా ప్రజలు శ్వాస కోస సంబంధిత వ్యాధులను భారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బూడిద తరలించే వాహనాలు అధిక లోడ్లతో ప్రయాణించడమే కాకుండా రక్షణ కవర్లను సరిగ్గా కప్పకపోవడం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని ఉత్తరంలో పేర్కొన్నారు. బూడిద తరలించే వాహనాలు అధిక లోడ్లతో ప్రయాణించడం వలన రహదారులన్నీ గుంతల మయంగా మారాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో రహదారు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. నిర్వాసిత గ్రామాల్లో పై యాష్ కణాల వ్యాప్తి , నీటి ప్రసరణ, నీటి వనరులు, పర్యావరణ సమతుల్యతను ప్రభావతం చేస్తున్నాయన్నారు. ఫ్లాయాస్ రవాణా కోసం టెండర్లు పిలవబోతున్నట్లు తన దృష్టికి వచ్చిందని బూడిద రవాణా చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా టెండర్లు దక్కించుకునే వాళ్లకు సూచించాలని కోరారు. బూడిద రవాణా వలన ఏర్పడుతున్న వాతావరణ కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించాలని ఉత్తరం ద్వారా సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యాన్ని కోరారు.

## అమలు లోకి వచ్చిన జీఎస్టీ 2.0– ప్రధానికి పాలాభిషేకం

**రావికమతం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** సామాన్య మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర వస్తువుల పై భారం తగ్గించేందుకు జీఎస్టీ 2. 0 అమలు లోకి వచ్చిన సందర్భంగా కూటమి నాయకులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ పాలనలో సంక్షేమం, అభివృద్ధి శరవేగంగా పరిగెడుతున్నాయన్నారు. అనతి కాలంలోనే అగ్రరాజ్యాల చెంతన భారతదేశం నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ 2.0 వలన 99 శాతం నిత్యవసర వస్తువులు ధరలు తగ్గుతాయన్నారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గూటాల చిన్న, టిడిపి అధ్యక్షుడు కోమటి



## జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు డీసీసీబీలు పై సభా సంఘం ఏర్పాటు



**నర్సీపట్నం, సెప్టెంబరు 23, మేజర్‌న్యూస్:** 16వ శాసనసభ 4వ సమావేశంలో భాగంగా సోమవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రెండు ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఏపీ శాసనసభ నియమావళి 220(1) నిబంధనల ప్రకారం, విశాఖ డెయిరీ అవినీతి అవకతవకలపై విచారణ జరుపుతున్న ప్రత్యేక సభా సంఘం నివేదిక సమర్పణ గడువును సంఘం చైర్మన్ అభ్యర్థన మేరకు మరో ఆరు నెలలు పొడిగించినట్లు స్పీకర్ తెలిపారు. అలాగే, 2019–2024 మధ్య ఏపీ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (ఆప్కాబ్), జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డీసీసీబీలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్)లపై విచారణ నిమిత్తం 05-05-2025న ఏర్పాటు చేసిన ప్రత్యేక సభా సంఘాన్ని మరల పునర్వ్యవస్థీకరించినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు.

## తోటాడ పంచాయతీని సందర్శించిన డిపిఓ ఈ సందీప్



**మునగపాక, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ పంచాయతీని, పరిసర ప్రాంతాలలో డిపిఓ ఈ సందీప్ మంగళవారం పర్యటించారు, అలాగే త్రాగునీరు, సానిటేషన్ ,పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సిబ్బందికి సూచించారు, తడి పొడి చెత్త కేంద్రాన్ని కూడా పరిశీలించారు, ఈ యొక్క కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, సర్పంచ్ దొడ్డి కోటేశ్వరరావు, మూలపేట పంచాయతీ కార్యదర్శి మొల్లేటి గంగాధర్, కూటమి నాయకులు పోలమరశెట్టి మురళి, ఆళ్ల వెంకటేష్, దొడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## శాసనసభలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో సహకార సంఘం లో నడుస్తున్న చోడవరం చక్కెర కర్మాగారాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చెరుకు సాగు గిట్టుబాటు అయ్యే విధంగా వ్యవసాయ విధానాలను రూపొందించి కర్మగారానికి పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో రైతులకు చెరుకు బకాయిలను సత్వరమే చెల్లించి వేలాది రైతు కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గోవాడ చక్కెర కర్మాగారాన్ని ఆదుకోవాలని కోరిన ఎమ్మెల్యే కొణతాల కు చోడవరం జనసేన పార్టీ శ్రేణులు రైతులు ప్రజలు కర్మాగారం కార్మికులు మంగళవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిఎసిఎస్ లో అవినీతి అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు



నర్సీపట్నం, సెప్టెంబరు 22, మేజర్‌న్యూస్: నర్సీపట్నం డిసిసిబి పరిధిలో గల పిఎసిఎస్ లలో సీఈవోలు చేస్తున్న అవినీతి అక్రమాలు కు అంతుపట్టలేదు. చెట్టుపల్లి పిఏసిఎస్ లో కోట్లు కాజేసిన ఎక్స్ సీఈవో నుంచి రికవరీ చేయడం దోబూసులాట ఆడుతున్నారని అధికారులు సహకరం అందిస్తున్నట్లు తెలుస్తుంది. అవినీతి బయట పడినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోగా రికవరీలు మాటే లేకుండా అధికారులు సహకరిస్తున్నారు అధికారులు తక్షణమే రికవరీ చేయాలని ప్రజాసంకల్ప వేదిక డిమాండ్ చేస్తుంది. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం చెట్టుపల్లి పిఏసిఎస్ లో అప్పటి సొసైటీ సీఈఓ కోటి 9 లక్షలు స్వాహా చేసినట్టుగా విచారణ లో నిర్ధారించి అతను నుంచి రికవరీ చేయాలని ఉన్నంత అధికారులు ఆదేశాలున్నా సొసైటీ అధికారులు లు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదేశాలకు తూట్లు పొడుస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి సొసైటీ రైతులకు న్యాయం చేసి సీఈవో నుంచి మొత్తం సొమ్ము రికవరీ చెయాలని ప్రజాసంకల్ప వేదిక యాంటీ కరప్షన్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లి తలుపులు డిమాండ్ చేశారు యలమంచిలి డివిజన్ లో గల చెట్టుపల్లి పిఏసిఎస్ లో సీఈవో గా పనిచేసిన చలపతిరావు రైతుల పేరుతో బినామీ రుణాలు ద్వారా కోట్లు కాజేసినట్లు సొసైటీ రైతులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి అక్రమాలు నిర్ధారించి సీఈవో ను సస్పెండ్ చేశారు స్వాహా చేసిన సొమ్ము తక్షణమే చెల్లించాలని సీఈఓ ను నోటీసులు జారీ చేశారు . అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కాలేదు తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ప్రజాసంకల్ప వేదిక కోరింది.

## మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం: సర్పంచ్ శ్రీనివాస్

అచ్యుతాపురం ,సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని వెదురువాడ సర్పంచ్ కొయ్య శ్రీనివాసరావు అన్నారు. మంగళవారంస్వస్థ్ నారీసశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, వృద్ధులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్టూరు సర్పంచ్ రమేష్ బాబు, పూడి ఆర్అర్ కాలనీ సర్పంచ్ వాసు, గొర్లె ధర్మవరం సర్పంచ్ అశ్విని నూకరాజు, వెదురువాడ ఉప సర్పంచ్ రాజేష్ వర్మ, టిడిపి సీనియర్ నాయకులు కొయ్య మహాలక్ష్మి నాయుడు, వైద్య అధికారులు శ్రావ్య ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు






## శభాష్ పోలీస్... శ్రమదానంతో రహదారిపై గుంతలు పూడ్చివేత



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణలోనే కాదు సేవా కార్యక్రమాలలో కూడా ముందుంటామని నిరూపించారు నెల్లిమర్ల పోలీసులు. నెల్లిమర్ల-రామతీర్థం రహదారి గొర్లిపేట వద్ద గుంతలతో అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. దీంతో భోగాపురం రూరల్ సిఐ జి.రామ కృష్ణ, ఎస్ఐ బి గణేష్ స్థానిక యువత సాయంతో రహదారిపై గుంతలు పూడ్చారు. ఈ సందర్భంగా సిఐ శ్రమదానం చేసిన యువతని అభినందించారు. రహదారి బాగు చేసినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# భోగాపురంలో రాబందుల కళ్ళుపై చర్యలేవి?

- వచ్చారు.. చూశారు.. వెళ్లారు..
- రెవెన్యూ అధికారులు తీరుపై మండిపడుతున్న పలువురు
- రూ.కోట్ల ప్రభుత్వ ఆస్తుల సంరక్షణపై చర్యలు ఇలాగేనా



**భోగాపురం, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** భోగాపురం భూములపై రాబందుల కళ్ళు అనే కథనం "సూర్య" పత్రికలో ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో పాటు పలు పత్రికల ద్వారా ఈ విషయాన్ని బట్టబయలు చేశారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న చెరువు కబ్జా కోరల్లో చిక్కుకొని. ఇప్పటికే అక్కడ చెరువు ఉందా అన్న పరిస్థితికి వచ్చింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ఐ వేణుగోపాలకృష్ణతో పాటు వీఆర్వో చిట్టిబాబు సంఘటనా స్థలానికి వెళ్లారు. ఈ ప్రాంతంలో అప్పలరాజు చెరువు ఉండేదని ప్రస్తుతం ఆక్రమణకి గురవడం వాస్తవమే అంటూ వారు తెలియజేశారు. పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించి అక్కడ బోర్డులు పెట్టేలా చొరవ తీసుకొని ఏమి చేయాలన్నది పంచాయతీకి అప్పగిస్తామని ఆయా రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

గతంలో ఇదే ప్రాంతంలో చెరువు స్థలంలో మట్టిని పూడ్చుతుండగా పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన రెవిన్యూ అధికారులు ఒక ప్రభుత్వ బోర్డును ఏర్పాటుచేసి మామ అనిపించారు. కొద్దిరోజుల తర్వాత తిరిగి ఆ బోర్డు మాయమై మరల యధావిధిగా చదును చేస్తూ చెరువు స్వరూపాన్ని మార్చేయడంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు. ఏదైతే కప్పిన మట్టి అంతా తీసేయాలని, సదరు వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తే మరొకరు ఇలాంటి ఆగడాలకు ముందుకు రారని పలువురు సూచిస్తున్నారు. దీనిపై తాసిల్దార్ రవణమ్మ వివరణ కోరగా దానిపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడానికి వెనకాడేదే లేదని చెప్పుకొచ్చారు.

## బొబ్బిలి నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే బేబినాయన

- మంచి ప్రశ్నలు వేసిన ఎమ్మెల్యే బేబినాయనను అభినందించిన స్పీకర్ అయ్యన్న



**బొబ్బిలి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** వర్షాధార రైతులకు సాగునీటి సదుపాయం కల్పించాలని అసెంబ్లీలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్విఎస్కెకె రంగారావు (బేబినాయన) ముఖ్య మంత్రి చంద్ర బాబు దృష్టికి తీసుకు వచ్చారు. ఈ మేరకు మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో బొబ్బిలి నియోజకవర్గంలో బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాలలో కొంతమంది రైతాంగం కేవలం వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని, వెసులుబాటు ఉన్నచోట చెక్ డ్యామ్ లు నిర్మించి, తద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని బేబీ నాయన కోరారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యేకి కొంత నిధులు కేటాయిస్తే, కొన్ని సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని తెలుపగా, అందుకు స్పందించిన గౌరవ స్పీకర్ శ్రీ అయ్యన్న పాత్రుడు ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన ని మంచి ప్రశ్న అడిగారని అభినందిస్తూ, ఈ విషయాన్ని గురించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియుఆర్థిక మంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ విషయమై ప్రభుత్వం ఆర్థిక వెసులుబాటు కల్పిస్తే, తాను కూడా సంతోషిస్తాని అన్నారు.

# యుద్ధప్రాతిపదికన పూడిక తీత పనులు





**విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతర, విజయనగరం ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో నగరంలోని అన్ని మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను, పూడిక తీత పనులను చేపడుతున్నారు. ప్రధానంగా కాలువలను పరిశుభ్రపర్చే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది ప్రత్యేక వాహనాలతో కాలువల్లో చెత్తాచెదారాలను తొలగిస్తున్నారు. దీనికితోడు అడపాదడపా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లోని కాలువల్లో నిల్వ నీటిని, పెద్దపెద్ద కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలను జెసిబిల సహాయంతో పూడికతీత పనులు చేపడుతున్నారు. చిన్న చిన్న వీధులలో బాబ్ కార్టలు, ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలతో కాలువలను శుభ్రపరుస్తున్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ పైడితల్లి అమ్మవారి పండగ నాటికి కాలువల్లో మురికి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా అన్ని అవరోధాలను తొలగిస్తామని తెలిపారు. కాలువలలో చెత్తా చెదారాలు వేయకుండా సహకరించాలని నగర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొత్తవలసలో భారీ వర్షం.. చెరువులు తలపించేలా ప్రధాన రోడ్లు..



**కొత్తవలస, సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** వాతావరణ మార్పులతో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కొత్తవలస ప్రధాన రహదారులన్నీ జలమయమై చెరువులు తలపించేలా కనిపిస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నుండికుండ పూత వర్షం కురిసింది దీంతోజంక్షన్ లో ఉన్నషాపుల్లోకి నీరు వెళ్లి వెళ్లడంతో వ్యాపారస్తులందరూ నానా ఇబ్బందులు పడ్డారు షాపుల్లో ఉన్న సామాన్లను తడిసి ముద్దయ్యాయి.దీంతో ఏం చేయాలో తెలియక వ్యాపారస్తులందరూ లబోదిబోమంటున్నారు . జయ టాకీస్ నుండి జంక్షన్ మూడు రోడ్ల జంక్షన్ వరకు. మరియు విశాఖ అరకు ప్రధాన రహదారులు కూడా పూర్తిగా నీరు చేరడంతో రాకపోకలు కూడా అంతరాయం ఏర్పడింది. అయినా పాలకులు గాని అధికారులు గాని పట్టించుకోవడం లేదు చినుకు పడితే చాలు జంక్షన్ అంతా జలమయం అవుతుంది ఎక్కడ తీరు అక్కడ నిలిచిపోవడంతో ఇటు వ్యాపారస్తులు అటు వాహనదారులు కూడా ఇబ్బంది. దీనికి కారణం డ్రైనేజీలు సరిగ్గా లేకపోవడమే ఉన్న కాలువలు పూర్తిగా మట్టితో మూసి పోవడంతో నీరంతా రోడ్డుపై ప్రవహిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దీనికి శాశ్వత మార్గాన్ని చూపాలని పలువురు కోరుతున్నారు.

## గాయత్రీదేవి అలంకరణలో పైడితల్లి అమ్మ



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాయత్రీదేవి అవతారంలో విజయనగరం పైడితల్లి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు .అమ్మవారిని అరటి పళ్ళతో ప్రత్యేకంగా అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యజుర్వేద పారాయణదారు, వేదపండితులు, అర్చకులు నాగేంద్రశర్మ మాట్లాడుతూ



అమ్మవారిని దర్శించుకున్న వారికి సుఖసంతోషాలు ప్రాప్తిస్తాయని చెప్పారు. అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## ఎరువుల దుకాణాలపై తాసిల్దార్ ప్రత్యేక నిఘా

- అధిక వసూల్లకు పాల్పడితే చర్యలు తప్పవు
- రైతులను ఇబ్బందులు పెట్టే చర్యలు మానుకోవాలి



**భోగాపురం, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల కేంద్రంలో ఉన్న మాత వెంకటేశ్వరరావు ఎరువుల దుకాణాన్ని తాసిల్దార్ రవణమ్మ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇండెంట్ ప్రకారం యూరియాని తీసుకొస్తున్నారా లేదా, రైతులకు అందుతుందా లేదా అన్న వివరాలను తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేస్తున్నామని దుకాణ నిర్వాహకులు మాత కిరణ్ తాసిల్దార్‌కు వివరించారు. ప్రస్తుతం 39 బస్తాలు యూరియా ఉందని, అవసరమైన రైతులు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొస్తున్న స్లిప్పు ఆధారంగా వారికే నేరుగా ఇస్తున్నామని తెలియజేశారు. అదనంగా ఎవరి వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయొద్దని, ఇక్కడే కాకుండా మండలంలో ఉన్న ఎరువుల దుకాణంలో ఇలాంటి ఫిర్యాదులు అందితే వారిపై చర్యలకు వెనుకాడేదే లేదని తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వాసు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి..




- వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడుతుండటంతో రానున్న నాలుగు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఈ సూచనలు చేశారు. ఈనెల 26వ తేదీ నాటికి అల్పపీడనం వాయుగుండంగా బలపడి, అదే రోజు దక్షిణ ఒడిస్సా – ఉత్తరాంధ్ర తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, మత్సకారులు వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల కారణంగా ముఖ్యంగా, ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతీ మండలంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, కలెక్టరేట్‌లో 08942-240557 నెంబరుతో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లకు నష్టం జరిగితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు వాగులు, సాగునీటి కాలువలు, చెరువులు వద్దకు వెళ్లకుండా చూడాలని, మట్టి గోడల ఇళ్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, పశువులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అలాగే మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఆయన స్పష్టం చేశారు. వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.




## అంగరంగ వైభవంగా ప్రారంభమైన కొత్తమ్మతల్లి ఉత్సవాలు

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు





**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** భక్తుల పాలిట కల్పవల్లిగా పేరొందిన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి శతాబ్ధి జాతర ఉత్సవాలు మంగళవారం ఉదయం అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయాశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవాదయ శాఖ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ కోరాడ చిన్నగోవిందలు స్వాగతం పలకగా వేదపురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మలు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయంలోనికి తోడుకోని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కొత్తమ్మతల్లి కృపా, కటాక్షాలతో తమ కుటుంబం రాజకీయంగా ఇంత స్ధాయికి ఎదిగామని, కొత్తమ్మతల్లి అండ ఉంటే ఎంతటి పనిన్కెనా చేయించుకోని ముందుకు సాగగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహ్మద్ ఖాన్, ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డిలు, కింజరాపు హరివరప్రసాద్, హరిప్రభాకర్, టీడీపీ నాయకులు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మీ, దేశం నేతలు బోయిన గోవిందరాజులు, పాటు పలువురు ప్రజాప్రతినిదులు, అదికారులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఈ జీసీ బిల్లులను చెల్లించాలి

పంచాయతీ రాజ్ కమీషనర్‌ను కోరిన ఎమ్మెల్యే శిరీష



**పలాస, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పలాస నియోజక వర్గంలో పెండింగ్ లో ఎన్ ఆర్ ఈ జీసీ బిల్లులు బకాయిలు ఉన్నాయని,వాటిని తక్షణమే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పంచాయితీ రాజ్ కమీషనర్ క్రిష్ణ తేజను కోరారు. ఈ మేరకు మంగళవారం తాడేపల్లి లో గల పంచాయితీ రాజ్ కమీషనర్ కార్యాలయంలో ఆమె మర్యాదపూర్వకంగా కలిసారు. ఎన్ ఆర్ ఈ జీసీ బిల్లులు గతంలో బకాయిలు ఉండడం వల్ల వజ్రపుకొత్తూరు ఎంపిడిఓ కార్యాలయ భవనం అసంపూర్తిగా నిలిచిపోయిందని,త్వరతగతిన బిల్లులు మంజూరు చేస్తే అటువంటి ప్రభుత్వ కార్యాలయాలకు మోక్షం కలుగుతుందని కమీషనర్ కు ఎమ్మెల్యే శిరీష వివరించారు.

## కుల ధ్రువీకరణలో ఇబ్బందులు...

- అసెంబ్లీలో ఎమ్మెల్యే గొండు శంకర్




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ సాక్షిగా నియోజకవర్గంలోని గార మండలంలో కొన్ని జాతుల వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరులో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ సభ దృష్టికి తెచ్చారు. గార మండలంలోని సతివాడ, బోరవానిపేట తంగుళ్ళవానిపేట తదితర ప్రాంతాల్లో ఎర్ర గొల్లలు, పాములు పట్టేవారు ఉన్నారని వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన స్పీకర్ కు వివరించారు. ఆర్డీవో వద్దకు వెళ్లి సంబంధిత పత్రాలు తీసుకువస్తే గాని ఎమ్మార్వోలు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి న్యాయం చేసే దిశగా మంత్రి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు. ఎమ్మెల్యే శంకర్ తమ వారి కోసం అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల ఎర్ర గొల్లలు, పాములు పట్టేవారు కృతజ్ఞతలు చెబుతున్నారు.

## 9 కిలోల గంజాయితో నిందితురాలు అరెస్ట్

: కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ



**పలాస, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పలాస రైల్వే స్టేషన్ నుంచి తమిళనాడు ప్రాంతానికి గంజాయిని అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన గజపతి జిల్లా, మరభగ్రామానికి చెందిన కిరణ్ ఆనంద అనే నిందితురాలు ను పలాస రైల్వే స్టేషన్ సమీపంలో పట్టుకొని ఆమె వద్ద నుంచి 9.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని కాశీబుగ్గ సి.ఐ. పి.సూర్యనారాయణ తెలిపారు.

# జగన్ ప్రభుత్వం రైతన్నల పాలిట పెన్నిధి...

- 5 ఏళ్లలో రూ. 1,86,548 కోట్లు రైతుల ఖాతాల్లో జమ ...
- కూటమి ప్రభుత్వ హయాంలో ఎరువులు, యూరియా కోసం రైతుల నిరీక్షణ.



పాతపట్నం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: గత ఐదేళ్ల వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వ పాలనలో రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఐదేళ్లలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు రూ. 1,86,548 కోట్లు జమ చేసి వ్యవసాయ రంగాన్ని పునరుజ్జీవింపజేసిందని గుర్తు చేశారు. రైతులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా సాయం అందిస్తూ, పంట పెట్టుబడుల భారం తగ్గించారు. విత్తనాల నుంచి పంట విక్రయాల వరకు రైతులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ఆర్.బి.కెలను ఏర్పాటు చేసి, వ్యవసాయాన్ని మరింత సులభతరం చేశారు. రైతాంగానికి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా అందించడం ద్వారా సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సకాలంలో పంటల బీమా చెల్లింపులు చేసి, వారిని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించారన్నారు. తెలుగుదేశం కూటమి పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, వ్యవసాయ అవసరాలైన ఎరువులు, యూరియా, పురుగు మందుల సరఫరాలో ఘోరంగా విఫలమైందని అన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అందిన మద్దతు, సకాలంలో జరిగిన సరఫరాతో ప్రస్తుత టీడీపీ పరిస్థితిని పోల్చుతూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా నేరుగా గ్రామంలోనే అందుబాటులో ఉండేదన్నారు. "కియోస్క్ ద్వారా బుక్ చేసుకున్న 24 గంటల్లోనే రైతుల కళ్లాలకు యూరియా సరఫరా చేసేవారు. దీంతో లోడింగ్, అన్లోడింగ్, రవాణా ఖర్చుల రూపంలో ప్రతి బస్తాకు రూ.20-50 వరకు ఆదా అయ్యేది" అని వివరించారు.

### ఎన్ఎస్ఆర్ఐటి ఇద్దరు అధ్యాపకులకు

## జాతీయస్థాయి అవార్డులు



**ఆనందపురం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం శొంఠ్యాం పంచాయతీలో గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అటానమస్ కళాశాల కు చెందిన ఇద్దరు అధ్యాపకులకు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపేటెన్సిస్ ఆధ్వర్యంలో ఈ అవార్డును సాధించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఉత్తమ ఉపాధ్యాయ ప్రొఫెసర్ అండ్ విభాగపతి బి .శివప్రసాద్, అసోసియేటెడ్ ప్రొఫెసర్ అండ్ లీడ్ ఐ ఐ ఈ ఉత్తమ మెంటార్ అవార్డును అందుకున్నారు. విద్యార్థులలో నైపుణ్యత ప్రతిభ అభివృద్ధికి కృషి చేసినందుకు ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేస్తారు అందులో భాగంగా కళాశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు రావడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమానికి జెఎన్టియు జీవి పైసాన్సులర్ ప్రో. రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న ఎన్ఎస్ఆర్ఐటి కళాశాల అధ్యాపకులు నిర్వాహకులకు వైస్ ఛాన్సలర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గాదేవి నవరాత్రుల ముహూర్తపురాట



**ఆనందపురం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం వేములవలస జంక్షన్ లో ప్రతి ఏట నిర్వహించే దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా ఇక్కడ అమ్మవారిని ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా ముహూర్తపురాట శ్రీలక్ష్మి పైడితల్లమ్మ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ముహూర్తపు రాట ఏర్పాటు చేశారు అక్టోబర్ 2 దసరా నుండి 12వ తేదీ వరకు 11 రోజులు ఉత్సవాలు ఏర్పాటు చేస్తామని ఆలయ ఉత్సవ కమిటీ శ్రీ లక్ష్మి పైడితల్లమ్మ ఆటో స్టాండ్ యూనియన్ తెలిపారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు పలు ప్రాంతాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. నక్కవానిపాలెం లక్కీ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరుపుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలో పాల్గొన్న మధుర మీనాక్షి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆయా అసోసియేషన్ ప్రతినిధులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. అనంతరం చైతన్య నగర్ లోని హిమాయత్ గౌరీ కనకదుర్గ ఆలయంలో పూజలు చేశారు. కే ఆర్ ఎం కాలనీ లో యూత్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించే పూజల్లో, రమా టాకిస్ వద్ద యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్, సీతంపేట వినాయకుని ఆలయం వెనుక సీతంపేట బాయ్స్, దొండపర్తి సంపత్ వినాయక అసోసియేషన్ వద్ద జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయా కమిటీ ప్రతినిధులు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని సత్కరించి, ప్రసాదం అందజేశారు.

### స్వతంత్ర నగర్‌లో

## వివాహిత మహిళ అదృశ్యం



**మధురవాడ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్:** స్వతంత్ర నగర్, మధురవాడలో ఒక వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. స్వతంత్ర నగర్ లో నివాసముంటున్న పల్లికిల మాధురి (32) అనే వివాహిత అదృశ్యమయ్యింది. భర్తతో గొడవపడి 19వతేది శుక్రవారం ఇంటి నుండి వెళ్ళిపోయిందని ఆమె భర్త అశోక్ కుమార్ సోమవారం పీఎంపాలెం పోలీసులను ఆశ్రయించారు. అశోక్ కుమార్ ఇచ్చిన పిర్యాదుపై మహిళ మిస్సింగ్ కేసు నమోదు చేసారు. ఈ కేసును హెడ్ కానిస్టేబుల్ చినరాజు దర్యాప్తు చేస్తున్నట్లు మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు.

# వ్యవసాయ రంగానికి అగ్రీ స్టాక్

**విశాఖ సిటీ, సెప్టెంబరు 23, మేజర్ న్యూస్:** దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగానికి సాంకేతికతను జోడించినప్పుడే రైతు...దేశం సుభిక్షంగా ఉంటుందని 28వ జాతీయ ఇ-గవర్నెన్స్ సదస్సులో పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. విశాఖపట్నం నావోటెల్ లో 28వ జాతీయ ఇ-గవర్నెన్స్ సందర్భంగా మంగళవారం అగ్రి స్టాక్ .. వ్యవసాయానికి డిజిటల్ పరిష్కారంపై చర్చ జరిగింది. భారత ప్రభుత్వ వ్యవసాయ & రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది ఆన్‌లైన్‌లో ఈ సెషన్‌కు అధ్యక్షత వహించారు. ఆయన వ్యవసాయ పరిశోధన మరియు విద్య శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ప్యానెలిస్టులలో వ్యవసాయ & రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ప్రమోద్ కుమార్ మెహెర్దా, వ్యవసాయ & రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వ్యూహాత్మక సలహాదారు రాజీవ్ చావ్లా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ, మార్కెటింగ్ & సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుదితి రాజ్‌శేఖర్ , డెహాట్ సహ వ్యవస్థాపకుడు సి ఇ ఓ శశాంక్ కుమార్ చర్చల్లో ఉన్నారు. వ్యవసాయం కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ని రూపొందించడానికి భారత ప్రభుత్వం సెప్టెంబర్ 2024లో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను ఆమోదించిందని దేవేష్ చతుర్వేది తెలిపారు. సకాలంలో, విశ్వసనీయమైన పంట సంబంధిత సమాచారం అందరు రైతులకు అందుబాటులో ఉండేలా, రైతు-కేంద్రీకృత డిజిటల్ పరిష్కారాలను నడిపించడానికి అగ్రి స్టాక్ వ్యవస్థను రూపొందించబడిందని వివరించారు. 2026-27 నాటికి 11 కోట్ల రైతు డిజిటల్ ఐడెంటిటీలను ఉత్పత్తి చేస్తామన్నారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 2025 ఖరీఫ్‌తో ప్రారంభించి పంటల వారీగా ప్లాట్ల డేటాను సేకరించే లక్ష్యాలను అగ్రి స్టాక్ నిర్దేశించింది. విశ్వసనీయ వ్యవసాయ డేటాలో ఉన్న అంతరాన్ని పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ వ్యవస్థ ప్రభావవంతమైన డిజిటల్ పరిష్కారాలు, సేవల అభివృద్ధిని అనుమతిస్తుంది. రైతు డేటాబేస్ ఆధార్ లింకేజ్, భూమి యాజమాన్య రికార్డులు మరియు మ్యుటేషన్ తర్వాత డైనమిక్ నవీకరణలతో సహా రైతు వివరాలను ఏకీకృతం చేస్తుంది. జాతీయ స్థాయిలో ఖచ్చితమైన పంట రికార్డులను నిర్ధారించడానికి డిజిటల్ క్రాప్ సర్వే అన్ని వ్యవసాయ ప్లాట్‌లను ఛాయాచిత్రాలు,జియో-ట్యాగ్‌లతో రుజువుగా రికార్డ్ చేస్తుంది. జియో-ఫెన్సింగ్ ఉపయోగించి ధృవీకరించబడుతున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయంలో బెంచ్‌మార్కింగ్ సేవా... బట్వాడా వంటి అంశాలపై తీసుకెళ్లడానికి సదస్సుల్లో సభ్యులు చర్చించారు. జవాబుదారీతనం, సామర్థ్యం, పౌర-కేంద్రీకృత పాలన యొక్క అవసరాన్ని ప్రధాన ఉద్దేశ్యం కావాలన్నారు. డిజిటల్ సాధనాలు, వినూత్న ప్రక్రియల వల్ల సంస్థాగత పనితీరు, పారదర్శకత ఫలితాలు ఎలా మెరుగుపడతాయో చర్చించారు. వికసిత్ భారత్ దార్శనికతకు మద్దతు ఇవ్వడంలో అగ్రి స్టాక్ పాత్రను ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు.

# చిరు వ్యాపారులపై కూటమి సర్కార్ కక్షసాధింపు...!

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

విశాఖ నగరంలోని పలు ప్రాంతాల్లో తోపుడు బండ్లు, బడ్డీల కూల్చివేతలను నిరసిస్తూ జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో వైయస్సార్సీపీ శ్రేణులు, హాకర్లతో కలిసి మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు.అడుగడుగునా ఈ ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు అనేక ఆంక్షలు విధించారు. జీవిఎంసీ వద్ద ర్యాలీని అడ్డుకునేందుకు కూడా పోలీసులు విఫలయత్నం చేశారు. అయినా కూడా వైయస్ఆర్‌సీపీ శ్రేణులు, హాకర్లు తమ ఆందోళనను కొనసాగించారు. ర్యాలీ అనంతరం తోపుడు బండ్ల వ్యాపారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ జీవీఎంసీ అదనపు కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం కె.కెరాజు గారు మీడియాతో మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులు తొలగించిన దుకాణాలేవీ అక్రమంగా ఏర్పాటు చేసినవి కావు. ఈ దుకాణాలకు గతంలో ట్రేడ్ లైసెన్స్‌లు ఇచ్చి, విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇచ్చి ఇదే అధికారులు హాకర్ జోన్లలో వ్యాపారాలను ప్రోత్సహించారు. ఇదే జీవీఎంసీ అధికారులు ప్రభుత్వం మారగానే కుట్ర పూరితంగా దుకాణాలను తొలగించడం దుర్మార్గం. జీవీఎంసీ అధికారుల దాడుల్లో దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు తక్షణం నష్ట పరిహారం చెల్లించాలి. ప్రభుత్వం స్పందించకుంటే మేయర్, ఎంపీ, కూటమి ఎమ్మెల్యేలను బయట తిరగనివ్వం. బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి వైయస్సార్సీపీ పోరాటం చేస్తున్నదని చెప్పారు..

### మొదట అనుమతులిచ్చి వారే ఇప్పుడు కూల్చేస్తారా?..

విశాఖ నగరంలో దశాబ్దాలుగా రోడ్డు పై బడ్డీ కొట్లు, తోపుడు బండ్లు.. ఇతరత్రా మార్గాల ద్వారా వ్యాపారం చేసుకుంటూ స్వయం ఉపాధితో కుటుంబాలను పోషించుకుంటున్న వేల మందిని ఇబ్బంది పెట్టేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కనీసం ముందస్తు నోటీసులివ్వకుండా వారి వ్యాపార సామగ్రిని జేసీబీలతో ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ ఐదు రోజులుగా వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో జీవీఎంసీ అధికారులను ప్రశ్నిస్తూనే ఉన్నాం.చిరువ్యాపారుల పొట్టకొట్టేలా కర్కశంగా వ్యవహరిస్తున్న జీవీఎంసీ తీరును వైయస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. వారికి ప్రత్యామ్నాయ వ్యాపార మార్గాలు చూపించకుండా ఉన్నపళంగా దుకాణాలు కూల్చివేసి వెళ్లిపోమ్మంటే ఎక్కడికి వెళ్లగలరని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే వారు కుటుంబాలను ఎలా పోషించుకోవాలి? ముందస్తు ప్రణాళిక ప్రకారమే



అధికారులు ఈ విధ్వంసానికి తెగబడ్డారు. నిజంగా ఆక్రమణలు ఉన్నా, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్న సమాచారం ఉంటే వాటినే తొలగించాలి, వారిపైనే చర్యలు తీసుకోవాలి. అంతేకానీ, దుర్మార్గపు చర్య తో చిరువ్యాపారాలతో కుటుంబాలను పోషించుకుంటున్న వారి పట్ల ప్రభుత్వం ఇంత నిర్ధాక్షణంగా వ్యవహరించడం చాలా తప్పు..పైపెచ్చు జీవీఎంసీ కూల్చిన చాలా దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులున్నాయి. వారంతా దశాబ్దాలుగా విద్యుత్ శాఖ కేటాయించిన మీటర్లతో కనెక్షన్ తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నారు. అవన్నీ ఈరోజు కొత్తగా పుట్టుకొచ్చినవి అన్నట్టుగా జేసీబీలను మోహరించి కూల్చివేయడం నోరులేని వ్యాపారుల పట్ల ప్రభుత్వ చిన్నచూపుకి నిదర్శనం. గతంలో ఉన్న జీవీఎంసీ కమిషనర్లే స్వయంగా హాకర్ జోన్ల పేరుతో స్థలాలు కేటాయించి నంబరింగ్ ఇచ్చి, ట్రేడ్ లైసెన్స్‌లు ఇచ్చి అధికారికంగా ప్రభుత్వమే వ్యాపారాలను ప్రోత్సహిస్తే కూటమి ప్రభుత్వం మాత్రం కర్కశంగా వాటిని తొలగించేసింది. రోడ్డున పడ్డ 40 వేల కుటుంబాలు... ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయం కారణంగా విశాఖ నగరంలో దాదాపు 40 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. డైలీ ఫైనాన్స్, ముద్ర లోన్స్, వైయస్సార్ చేయూత, చేదోడు ద్వారా లోన్లు పొంది చాలా మంది మహిళలు వ్యాపారాలు చేసుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్నారు. సొంత కాళ్లపై నిలబడాలనుకున్న మహిళలను ఈ ప్రభుత్వం వేధిస్తుంది. వీరంతా ఇప్పుడు లోన్లు కట్టేదారి లేక అల్లాడిపోతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి బాధితులందరికీ నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వం స్పందించకుంటే వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో బాధితుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. మేయర్,ఎమ్మెల్యేలు, ఎంపీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# వీధి విక్రయదారులకు శుభవార్త

- అర్హులైన వీధి విక్రయదారుల గుర్తింపుకు జీవీఎంసీ చర్యలు
- అపోహలు,వదంతులు ,అసత్య ప్రచారాలు నమ్మవద్దు
- యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం.సత్యవేణి



మేజర్ న్యూస్, సిటీ బ్యూరో:
వీధి విక్రయదారులకు జీవియంసీ శుభవార్త చెప్పనుంది. అందుకు తగ్గ సన్నాహాలు చేస్తుంది. దీనిప్రకారం. శాశ్వత ప్రతిపదికన వారికీ ఉపాధి కల్పించేందుకు సన్నాహాలు చేస్తుంది. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. పాదచార మార్గాలు, రహదారులు, ముఖ్య కూడళ్లలోని తాత్కాలిక ఆక్రమణలను తొలగించి ప్రజల రక్షణ, సౌకర్యాలను కల్పించడం ఒక వైపు జరుగుతుండగా, మరోవైపు వీధి విక్రయదారుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడుతోందని, జీవీఎంసీ అర్హులైన వీధి విక్రయదారులను గుర్తించి వారికి వ్యాపార అవకాశాలు, జీవనోపాధి ప్రయోజనాలు కల్పించే చర్యలు తీసుకుంటోందని ,ఈ కార్యక్రమంపై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని యూ.సీ.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం. సత్యవేణి వీధి విక్రయదారులు, ప్రజలకు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్లు ఇప్పటికే జోనల్ కార్యాలయాలలో వీధి విక్రయదారుల కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారన్నారు. ఆపరేషన్ లంగ్స్ ముఖ్య ఉద్దేశ్యం నగర పరిశుభ్రత, రక్షణతో పాటు ప్రజలు, పాదచారులు, వాహనదారులకు సౌకర్యాలు కల్పించడం, అలాగే వీధి విక్రయదారుల వ్యాపార ప్రయోజనాలను కాపాడుతూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీధి విక్రయదారుల చట్టం మరియు వీధి విక్రయ విధాన మార్గదర్శకాల్లో అర్హులుగా గుర్తింపు పొందిన వారికి ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పిస్తామని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఇప్పటికే నగరంలో 21 విక్రయ జోన్లను టౌన్ ప్లానింగ్ శాఖ గుర్తించి ప్రభుత్వానికి నివేదించిందని, అదనంగా మరిన్ని విక్రయ జోన్లను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ లంగ్స్‌లో భాగంగా ఆక్రమణల తొలగింపు విషయమై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని ప్రజలు, వీధి విక్రయదారులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## అరణ్య గర్జన సభను జయప్రదం చేయండి




అరకులోయ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: ఈనెల 27వ తేదీ శనివారం హైడ్రోపవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అరణ్య గర్జన పేరిట నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ పిలుపునిచ్చారు. స్థానిక గిరిజన సంఘం భవనంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పై రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ జస్కీ కన్వీనర్ బురిడి.దశరథ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ హుకుంపేట మండలం,బూర్జ పంచాయతీకి చెందిన మజ్జి వలస మారుమూల గ్రామంలో అరణ్య గర్జన సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు గిరిజన ప్రజా ప్రతినిధులు,గిరిజనులు, విద్యార్థులు,ప్రజా సంఘాల నిర్వాహకులు తప్పనిసరిగా బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతినిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 13,51ను వెంటనే రద్దు చేయాలని బహిరంగ సభలో డిమాండ్ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. గిరిజనుల జీవితాలతో ఆటలాడుకుంటున్న ప్రభుత్వం తక్షణమే జీవోలను రద్దు చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రజలకు తీవ్ర నష్టం

-ప్రజా వ్యతిరేకతను ఉన్నతాధికారులకు చెప్పండి..

- పెదగంట్యాడ తహసీల్దార్‌కు విన్నవించిన వాయిస్ ఆఫ్ గాజువాక ప్రతినిధులు



పెదగంట్యాడ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:గంగవరం పోర్టు కాలుష్యం,స్వతంత్ర నగర్ లోని డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసనతో సమీప కాలనీ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, ఇటువంటి పరిస్థితుల్లో అదానీ యాజమాన్యం సిమెంట్ ఫ్యాక్టరీ పెడితే ప్రజలంతా రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వాయిస్ ఆఫ్ గాజువాక ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు అధ్యక్ష,కార్యదర్శులు చిక్కా సత్యనారాయణ,టీవీ నాగేశ్వరరావు,ఉపాధ్యక్షుడు హిమంత్ తదితరులు పెదగంట్యాడ తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిమెంట్ ఫ్యాక్టరీ వలన కలిగే ఇబ్బందులను వివరించారు. ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని,అయితే మెజారిటీ పీపుల్ నిర్ణయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇప్పటికే అనేక కాలనీలు కాలుష్య కోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్నాయని ఈ క్రమంలో సిమెంట్ ఫ్యాక్టరీ తగదని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకునేదాకా తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## జీవీఎంసీ మంచినీటి విభాగ సిబ్బంది నిర్లక్ష్యం

వృధాగా పోతున్న మంచి నీరు



మధురవాడ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: మధురవాడ డి మార్ట్ ఎదురుగా సర్వీస్ లైన్ లో మంచినీటి మెయిన్ పైపు నుండి త్రాగునీరు ఉవ్వెత్తున ఎగసి పడుతుంది. మంగళవారం పైపును ముందు జంక్షన్ లో బ్లాక్ చెయ్యకుండానే ఎస్కేప్ హోల్ తెరచి వదిలి వేయటంతో మంచినీరు వృధాగా పోతుందని స్థానికులు తెలిపారు. జీవీఎంసీ మంచినీటి విభాగ సిబ్బంది నిర్లక్ష్యం పై స్థానికులు మండిపడుతున్నారు. మంచినీరు లభించక ఎంతో మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉన్న నీటిని ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్ల నీరు వృధా అవుతుందని స్థానికులు తెలిపారు. జీవీఎంసీ మంచినీటి విభాగ సిబ్బంది తక్షణమే స్పందించి నీరు వృధాగా పోకుండా చూడాలని కోరుతున్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం తొలగింపు

- కాసులకు కక్కుర్తిపడి విగ్రహాన్ని ప్రక్కకు మారుస్తారా!
- ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నాలు
- జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దద్దిమి కోటేశ్వరరావు



ఆరిలోవ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 13వ వార్డు రామకృష్ణాపురం గ్రామంలో బిఆర్ఎస్ రోడ్డుకు అనుకొని ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఉన్నచోట నుండి ప్రక్కకు మార్చడంలో లాలూచీ ఏమిటో అర్థం కావడం లేదని విశాఖ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దద్దిమి కోటేశ్వరరావు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే రామకృష్ణాపురం గ్రామంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చాలా ఏళ్లుగా ఉండేదని అంబేద్కర్ వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహించేవారుమని అన్నారు. స్థానిక గ్రామ సంఘం పెద్దలు సొమ్ములకు కక్కుర్తిపడి అంబేద్కర్ విగ్రహం వేరేచోటకు మార్చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. 12 వ వార్డు బిజెపి నాయకుడు వడ్డీ నాగరాజు కు సంబంధించిన ఇంటి ఎదుట అంబేద్కర్ విగ్రహం ఉండడంతో ఆయనే స్థానిక సంఘం నాయకులతో చేతులు కలిపి పెద్ద మొత్తంలో సొమ్ములు ఇచ్చి విగ్రహాన్ని మార్పినట్లు తెలిపారు. విగ్రహాన్ని తొలగించిన స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అది ప్రభుత్వ భూమి అని వాపోయారు. జీవీఎంసీ కమిషనర్, దీనిపై స్పందించి ఆ స్థలం చుట్టూ కంచె వేయాలని మాల మహానాడు అధ్యక్షుడు దద్దిమి కోటేశ్వరరావు జిల్లా కలెక్టర్, జివియంసి కమిషనర్ కోరారు.

## యుబిఐ,ఎస్ బి ఐ బ్యాంకర్లు పాండ్రంగి పెంట గ్రామాల్లో అవగాహన సదస్సు



పద్మనాభం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు పద్మనాభం మండలం లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఖాతాదారులకు అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగినది. పాండ్రంగి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ వారు ఖాతాదారులకు బ్యాంక్ మేనేజర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి జనరల్ మేనేజర్ ఆర్ కె మహన, ఎల్ డి ఎమ్ శ్రీనివాస్, డిప్యూటీ రీజినల్ హెడ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పి రాజేష్ హాజరైనారు. పెంట గ్రామంలో ఎస్ బిఐ అనంతవరం బ్రాంచ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలపై ప్రజలకు అవగాహన ముఖ్య అతిథిగా హాజరైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఆర్ కె మహన , ఎస్ బిఐ ఏ జి ఎమ్ రాధాకృష్ణ మూర్తి ,ఎల్ డి ఎమ్ శ్రీనివాస్ , సి ఎమ్ ఎఫ్ ఐ వేణుగోపాల్ , ఎఫ్ ఐ మేనేజర్ రాఘవేంద్ర , ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతవరం శాఖ మేనేజర్ బెన్ యోనా ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ రెండు గ్రామాల్లో బ్యాంకర్లు నిర్వహించిన అవగాహన సదస్సుల్లో వారు మాట్లాడుతూ. ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఈకేవైసీ, నామిని, సైబర్ క్రైమ్ లపై అవగాహన జన్ ధన్ ఖాతాల నవీకరణ దిశగా చర్యలు.గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయికి బ్యాంకు సేవలు గురించి ఖాతాదారులకు క్లుప్తంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొనడం జరిగినది.

ఘనంగా

## దేవీ నవరాత్రులు

- దర్శించుకున్న ఎమ్మెల్యే భార్య పద్మజా



ఆరిలోవ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 12వ వార్డు, పెదగదలి వద్ద వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు ధూళి రఘు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో ఆహ్వానం మేరకు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సతీమణి పద్మజా పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ధూళి రఘు సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ జరిపించారు . అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే అమ్మవారి నవరాత్రుల మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పద్మజ తెలిపారు. కార్యక్రమంలో ధూళి రఘు కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## కడగండి వజ్జాయ్ గూడ రోడ్స్‌కు నిధులు మంజూరు చేయండి



**సీతంపేట సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** సీతంపేట, కుశమి గ్రామాల్లో వారపు సంతలు జరుగు తాయి. ఈసంతలకు గిరిజనులు తాము పండించే అటవీ ఉత్పత్తులు జీడి, మామిడి, కొండ చీపుర్లు పెద్ద ఎత్తు న సంతలకు తెస్తుంటారు. కోడిస నుండి కడగండి రోడ్డు, కోడిస నుండి వజ్జయి గూడ రోడ్డు లు అద్వానంగా ఉన్నాయని వాటికి నిధులు మంజూరు చేయాలని పాలకొండ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ రోడ్లు భవనాలు శాఖ మంత్రి బి సి జనార్ధన రెడ్డి ని కోరారు. మంగళవారం శాసన సభ ప్రస్నో త్త సమయంలో పై రెండు రోడ్లు గూర్చి సభా ముఖంగా జయకృష్ణ మాట్లాడారు.

## గరుగుబిల్లి మండలంలో వైసీపీకి గట్టి షాక్

- టీడీపీలో చేరిన ఎంపీపీ ఉరిటి రామారావు,అనుచరులు - కండువాలు వేసి ఆహ్వానించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్
- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో చేరికలు - ఎంపీపీతో పాటు చేరిన పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది.ప్రస్తుతం మండల పరిషత్తు అధ్యక్షులుగా వున్న ఉరిటి రామా రావుతో పాటు పలువురు ఎంపీటీసీ సభ్యు లు, సర్పంచులు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు.ఈమేరకు మంగళగిరిలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతోపాటు పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనువాసరావు, కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి,రాష్ట్ర తెలు గుదేశం పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ తదితరులు తెలుగు దేశం పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈమేరకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు, ఎంపిటిసి సభ్యులు చింతల రూపవతి, కొత్తూ రు ఎంపిటిసి సభ్యులు గుంట్రెడ్డి అన్నపూర్ణమ్మ,రావుపల్లి ఎంపీటీసీ సభ్యులు యందవ సదానందం, మరుపెంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల,రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్),బురద వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మి,పెదగుడబ సర్పంచ్ జాగాన సరస్వతి ,కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గొట్టాపు శ్రీవేణి, దళాయివలస సర్పంచ్ గులిపల్లి నారాయణమ్మ,రాయిం దొరవలస సర్పంచ్ బేత వెంకట నాయుడు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టాపు తేజేశ్వరరావు, మూడడ్ల అప్పారావు,బోను చంద్ర శేఖరరావు, చింతల మల్లి నాయుడు, గుంట్రెడ్డి శంకరరావు, నల్ల రవికుమార్, జాగాన మురళీమోహన్, మువ్వల సింహాచలంనాయుడు, పెదిరెడ్డి శ్రీనువాసునాయుడు, గుంట్రెడ్డి శంకర్రావు,బోను సురేష్, బాణాల సురేష్,పప్పల సత్యన్నారాయణ, అల్లు అప్పలనాయుడు, అక్కేన రామకృష్ణ, దాసరి ఆదినారాయణ, గొట్ట గౌరునాయుడు, రాజాన వెంక టనాయుడు,తదితరులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనువాసరావు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు.



ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడు తూ గరుగుబిల్లి మండలం ఎంపీపీ ఉరిటి రామారావుతో పాటు పలువు రు ఎంపీటీసీలు సర్పంచ్ లు,నాయ కులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి రావడం శుభపరిణామం అని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో మండలంలో పాత, కొత్త అనే బేధం లేకుండా నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.కురుపాం నియోజక వర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నాయకులు అదే విధంగా కొత్తగా పార్టీలో చేరిన నాయకులు సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షే మం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురు షోత్తమునాయుడు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్),ముదిలిబాబు విజయవాంకుసం, ఎడ్ల శ్రీనువాస రావు, కొత్తూరు కుడి కాలువ నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు,పొట్నూరు వెంకట నాయుడు, ఆర్నిపల్లి గంగాధర నాయుడు, పెద్దింటి శ్రీధర్,యామల శ్రీనివాసరావు, కురుపాం ఏఎంసి డైరెక్టర్ అంబటి రామకృష్ణ, మార్కొండ పకీరునాయుడు, మంత్రబుడ్డి జగ్గునాయుడు,గులిపల్లి శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గ అమ్మవారి సేవలో జిల్లా కలెక్టర్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ కోటదుర్గమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో పూం ్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించి, భక్తులతో మమేకమై ఏర్పాట్ల పట్ల భక్తులను అడిగి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం, లోటుపాట్లు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆలయ కమిటీకి కలెక్టర్ సూచనలు జారీచేశారు. ఈయనతో పాటు పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్, తహసీల్దార్ రాదాకృష్ణ మూర్తి పాల్గొన్నారు.

### భారీ వర్షాలకు కొట్టుకుపోయిన

## వట్టి గెడ్డ రిజర్వాయర్ కుడి కాలువ రిటైనింగ్ వాల్

- వరద నీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** జి.ఎం.వలస మండలం, రావాడ వట్టి గెడ్డ రిజర్వాయర్ కుడి ప్రధాన కాలువలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రిటైనింగ్ వాల్ కొట్టుకుపోయింది. దీంతో రైతులు వరద నీరు పంట పొలాలపై పడటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై చిన మేరంగి నీటి సంఘం అధ్యక్షులు, వట్టి గెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్ వెంటనే స్పందించి కొట్టుకుపోయిన రిటైనింగ్ వాల్ స్ధానంలో ఇసుక బస్తాలతో గండిని పూడ్చారు. ప్రస్తుతం రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు చేపట్టారు. భారీ వర్షాల వల్ల కొట్టుకుపోయిన రిటైనింగ్ వాల్ విషయాన్ని రావాడ వట్టిగడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు చైర్మన్ ఎం.సత్యం నాయుడు ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మించాలని కోరడం జరిగిందని ముంజేటి ప్రసాద్ తెలిపారు.

## గాయత్రీ దేవి అవతారంలో పోలమాంబ దర్శనం

- పోలమాంబకు పసుపు కొమ్ములతో అలంకరణ - సాయంత్రం గణపతి హోమం, తోమాల సేవ



**మక్కువ, సెప్టెంబర్ 23, (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రల ఇలవేల్పు , గిరిజనుల ఆరాధ్య దైవం పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసిన శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రి వేడుకలు ఘనంగా రెండవ రోజైనా విదియ మంగళవారం శ్రీ పోలమాంబ అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ పోలమాంబ అమ్మవారిని పసుపు కుంభలతో అలంకరించారు. అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పోలమాంబ అమ్మవారి చదరు గుడిలో జరుగుతున్నాయి.

సాయంత్రం ఐదు గంటల నుండి గణపతి హోమం (గరిక ి తో), తోమాల సేవ శ్రీ పోల మాంబ అమ్మవారికి నిర్వహిం చారు. ప్రముఖ ఋత్విక్యులు బ్రహ్మశ్రీ కె.శ్రీనివాస్ శర్మ విజయ నగరం వారిచే పూజా కార్య క్రమాలు అంగరంగ వైభవంగా రంగా నిర్వహిస్తున్నారు. తదుపరి గణపతి పూజ, పరివార దేవతల అందరకు హోమం, శ్రీ గాయత్రీ హోమం, మండప పునః పూజ, గరిక హోమం శ్రీ గణపతికి విశేష హోమ కార్యక్రమంలు అత్యంత వైభవోపేతంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు.

తదుపరి విశేష హోమములు అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడమైనది. సాయంత్రం విశేష హోమములు ఘనంగా నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమంలలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వాహ అధికారి బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మార్కొండ మురళీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కోడూరులో సామూహికంగా పలుపత్ర ద్రావణం తయారీ



**బాడంగి, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** మండలంలోని కోడూరు గ్రామంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సామూహికంగా పలుపత్ర ద్రావణం తయారు చేశారు. ఈ ద్రావణం పంటలకు పురుగులు, తెగుళ్ల నివారణతో పాటు, మంచి ఎదుగుదలకు కూడా ఉపయోగపడుతుంది. ఎకరాకు 30 లీటర్లు సరిపోతుందని అధికారులు తెలిపారు. రైతులు ఇలాంటి సేంద్రియ ద్రావణాల వినియోగం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించి, ఖర్చులను తగ్గించుకోవచ్చని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఐసిఆర్‌పి ఎం.సుభద్ర. ట్రైనింగ్ ఐసిఆర్‌పి పి.లక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం ఆర్ఐగా వేణుగోపాల్ కృష్ణ



**భోగాపురం, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా డి.వేణుగోపాల్ కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఇక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా ఉంటూ ప్రస్తుతం ఆర్ఐగా విధుల్లో చేరడంపై తాసిల్దార్ రవణమ్మతో పాటు రెవిన్యూ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. భోగాపురం మండలం మీద పూర్తిస్థాయి అవగాహన ఉందని, ఎలాంటి రెవెన్యూ సమస్యలు ఉన్నా క్రింది స్థాయి నుంచి సమాచార సేకరణపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించేలా చొరవ తీసుకుంటామన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆర్ఐ ఇమ్రాన్ బొబ్బిలి రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బాధ్యతలు చేపట్టారు.

**ఎల్.కోటలో ఎమ్మెల్యే కోళ్ల ఆధ్వర్యంలో ప్రారంభమైన**

## దసరా నవరాత్రి ఉత్సవాలు



**లక్కవరపు కోట, సెప్టెంబర్23 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రం లోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ దుర్గా దేవి నవ రాత్రి ఉత్సవాలు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలోప్రారంభం అయ్యాయి. వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ అలాగే శ్రీ గురు బృందం పర్యవేక్షణలో నిర్వహించే ఈ ఉత్సవాలు వచ్చే నెల 4వ తేదీ వరకు కొనసాగానున్నాయి. తొలి రోజు అమ్మ వారు బాల త్రిపుర సుందరి దేవి గాపండి తుల వేద మంత్రాలతో పూజలు అందుకుంది ఈ సందర్భంగా కలస స్థాపన సర్వ దేవతారదన అగ్ని ప్రతిష్ట గణపతి హెూమం భక్తి శ్రద్ధాలతో నిర్వహించడం జరిగింది తొలి రోజు పూజలో కుటుంబం సభ్యులు గ్రామస్థులు శ్రీ గురు బృందం సభ్యులు పాల్గొన్నారు రెండవ రోజు దుర్గమ్మ శ్రీగాయత్రీ దేవి అవతారంలో పూజలు అందుకుంది. ఈ సందర్భంగా అమ్మ వారి అవతార విశేషాలు భక్తులకు శ్రీ హరి శర్మ వివరించారు ఈ నవరాత్రులు అమ్మ ను పూజిస్తే అమ్మ కృపతో మనుస్యులు అనుభవించే అనేక కష్టాలు తొలగిపోతాయని ఈ నవరాత్రులు నిష్ఠ భక్తి శ్రద్దలతో పూజలు దాన ధర్మాలు నిర్వహించడం ద్వారా మంచి జరుగు తుందని శ్రీహరిశర్మ తెలిపారు. ప్రతి రోజు జరిగే పూజా కార్యక్రమాలలో గ్రామస్తులు పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలి అని సూచించారు.

## కోటి చెరువు ఏరియాలో చెత్త వేసిన వారిపై జరిమానా విధించండి : కమిషనర్ ఆదేశం



**బొబ్బిలి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** కోటి చెరువు ఏరియా లో చెత్త వేసిన వారిని గుర్తించి జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో ఫ్లై ఓవర్ ఏరియా మరియు కోటి చెరువు గట్టు ఏరియాలలో పర్యటించారు. అనంతరం ఫ్లై ఓవర్ ఏరియాలో హాస్పిటల్ ముందు ఉన్న కాలువ సమస్యను పరిశీలించి పరిష్కారం దిశగా సూచనలు జారీ చేశారు.

కోటి చెరువు వద్ద చెత్తలను వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని తెలియజేశారు, ప్రస్తుతం అక్కడ ఉన్న చెత్తలను ఏరివేయించాలని ఆదేశించారు. కోటి చెరువు గట్టు పై ఉన్న వాకింగ్ ట్రాక్ సందర్శించి అక్కడ ఉన్న మొక్కలను పరిశీలించారు. కోటి చెరువు గర్భంలో చెత్తలను వేయకుండా చూడాలని, నీరు కలుషితం కాకుండా చూడాలని ఆదేశించారు.

## జాతీయ కవితా మహెూత్సవంలో గౌరీ నాయుడుకు సన్మానం



**లక్కవరపు కోట సెప్టెంబర్23 (మేజర్ న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్ర సార్వస్వత పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాకుళం గురజాడ విద్యాసంస్థలు నిర్వహణలో జరిగిన గురజాడ అప్పారావు జయంతి సభలో కిత్తన్నపేట యువసాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, ఏపీ స్టేట్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడు కి ఘన సత్కారం జరిగింది. నవయుగ వైతాళికుడు, అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా శ్రీకాకుళం లో నిర్వహించిన జాతీయ కవితా మహెూత్సవం సదస్సులో సామాజిక, సాంస్కృతిక అంశాలపై గౌరీ నాయుడు రచించిన చైతన్యవంతమైన కవితలను చదివి విద్యార్థులను, సాహిత్య అభిమానులను అలరించారు. గురజాడ అప్పారావు జీవితం, సాహిత్య రచనలు, మహిళా అభ్యుదయానికి గురజాడ సాహిత్యం ద్వారా అందించిన సేవలను విశ్లేషిస్తూ శ్రీకాకుళం జిల్లాలో వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులను, సాహిత్య అభిమానులను ఉద్దేశించే ప్రత్యేక ప్రసంగం చేశారు. సాహిత్య, సంగీత సాంస్కృతిక కళా రంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషిని సదస్సు కన్వీనర్ ముకుందరావు సభకు పరిచయం చేశారు. ముగింపు సమావేశంలో ఆంధ్ర సర్వస్వత పరిషత్ అధ్యక్షుడు సుప్రసిద్ధ సంగీత గాయకుడు గజల్ శ్రీనివాస్, గురజాడ విద్యాసంస్థల అధినేత స్వామి నాయుడు, అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రజిని, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ బాలాజీ, విశ్వ సాహితి సాంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు రమావతి తదితరులు గౌరీనాయుని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌరీనాయుడు మాట్లాడుతూ మూఢనమ్మకాలు, వరకట్నం, బాల్యవివాహాలు వంటి సాంఘిక దురాచారాలను సమాజంలో రూపుమాపడానికి సాహిత్యం ద్వారా విశేష కృషి చేసిన మహాకవి గురజాడ అప్పారావు జయంతి సభకు అతిథిగా ఆహ్వానించిన సదస్సునిర్వాహకులకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌరీ నాయుడుకు జరిగిన సత్కారం పట్ల సాహితీ సంస్థల ప్రతినిధులు, కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## సెలవులు అధికారులకేనా.. కార్మికులకు వర్తించవా..?

**– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం**






**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** విజయనరం మున్సిపల్ కార్పొరేషన్ గా మార్పు చేసి నేటికి 10 ఏళ్లు పూర్తి అయినది. 30 వార్డులుగా ఉన్న పట్టణం 50 డివిజన్లుగా విస్తీర్ణం పెరిగింది. జనాభా పెరిగింది. పారిశుద్ధ్యం కూడా విపరీతంగా పెరిగింది. కానీ పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు సంఖ్య నేటికి పెరగడం లేదు. తక్కువ మంది కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం విజయనగరంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం ముందు ఎ.పి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టి అనంతరం డి.సి.ఎల్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు చెల్లించడం లేదన్నారు. 1942 (18) చట్టం ప్రకారం రావల్సిన వారాంతపు శెలవులు మంజూరు చేయడం లేదనీ తెలిపారు. అదే విధంగా సాధారణ శెలవులు, పండగ శెలవులు, జాతీయ శెలవులు కూడా మంజూరు చేయకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు ఆరోగ్యం బాగులేక శెలవులు పెడితే ఆఫ్సెంట్ వేయడం, జీతాల్లో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. మాకు చట్ట ప్రకారం రావాల్సిన శెలవులు ఇప్పించమని అధికారులను కోరితే నచ్చితే పనిచేయండి లేకపోతే విధులు నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 29 నగర పంచాయితీలు మొత్తం 123 అర్బన్ లోకల్ బాడీస్ ఉంటే 122 మున్సిపాలిటీల్లో వారాంతపు సెలవులు అమలు జరుగుతున్నప్పుడు విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఎందుకు వర్తించవని అశోక్ ప్రశ్నించారు. ఎసి రూములో పనులు చేస్తున్న అధికారులకు సెలవులు తీసుకుంటారు కానీ కార్మికులు అడిగితే విధుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడతారా అని అశోక్ మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిష్కారం చేయకపోతే భవిష్యత్తు పోరాటాలకి సిద్ధం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. రంగరాజు, జలగడుగుల కామేష్, ఉపాధ్యక్షులు కళ్యాణం శ్రీను, కార్యదర్శి తుపాకుల శ్రీను, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామ తీర్థంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం అంకురార్పణ ఘనంగా నిర్వహించారు. రామస్వామి వారి ఆలయంలో వేకువ జామున ప్రాతఃకాల అర్చన, బాలభోగం అర్చకులు జరిపించారు. సీతారాముల నిత్యకల్యాణం ఘనంగా చేపట్టారు. యాగశాలలో సుందర కాండ హవనం నిర్వహించారు. సాయంత్రం శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం కార్యక్రమాల అనంతరం వైదిక సిబ్బంది బ్రహ్మోత్సవాలకు ఘనంగా అంకురారోపణ జరిపించారు. బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహిస్తామని అర్చక స్వాములు తెలిపారు.

# శ్రీ గాయత్రీ దేవి రూపంలో కాళికాదేవి అవతారం





**పూసపాటిరేగ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** మండలంలోని దసరా శరన్నవరాత్రోత్సవాలు భక్తి పారవస్యంతో భవానీల శరణు ఘోష మధ్య కొనసాగుతూనే ఉన్నాయి శరన్నవరాత్రుల ఉత్సవ కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన మంగళవారం దుర్గాదేవి అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో దర్శనం ఇవ్వడంతో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, ప్రత్యేక హెూమాలు దేదీప్యమానంగా సాగాయి కుమిలి లో పురాతన ద్వాదశ దేవాలయమైన శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయంలో శ్రీ గాయత్రీ దేవి రూపంలో కాళికాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు ప్రధాన అర్చకులు కొమ్మపల్లి కామేశ్వర శర్మ, ప్రసాద్ రావు ఆధ్వర్యంలో అమ్మవారికి శుద్దోదక స్నానంతో పాటు ఆరంజ్ చీరలతో అలంకరించారు. వివిధ పుష్పాలతో అమ్మవారిని పూజలను నిర్వహించారు. మొదట కలస పూజతో ప్రారంభమైన కార్యక్రమం అమ్మవారికి లలితా సహస్రనామాలు, శ్రీ గాయత్రీ మంత్రోచ్ఛరణ, దేవి ఖడ్గమాల నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి నైవేద్యంగా కొబ్బరి అన్నం తో పాటు అల్లం గార్లను నివేదించారు. చివరగా అమ్మవారికి లోక కళ్యాణార్థం ప్రత్యేక హెూమాలను నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూసపాటి రాగులో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రధాన అర్చకులు ప్రసాదరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పేరాపురంలో నిర్వహించిన భవాని భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భవానీ పీఠంలో ప్రత్యేక పూజలతో పాటు లలితా సహస్ర నామాలు, దేవి ఖడ్గమాల కార్యక్రమం దేదిప్యమానంగా సాగింది. కొప్పెర్ల లో కూడా భవాని పీఠం ఆధ్వర్యంలో పంచామృతాలతో కూడిన అభిషేకాలను, ప్రత్యేక హెూమాలను నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం అవసరం



**భోగాపురం, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో కాలానుగుణమైన రోగాలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, కేవలం పోషక విలువలు ఉన్న పదార్థాలను తింటూ, నిత్యం వ్యాయామం చేసినట్లయితే అనారోగ్యాలు దూరమవుతాయని డాక్టర్ ప్రవంతి తెలిపారు. భోగాపురం మండలం ముక్కాం గ్రామంలో నిర్వహించిన 8వ రాష్ట్రీయ పోషణ మాసం, స్వస్థ్ నారీ- సుశక్తి పరివార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంతోపాటు, అంగన్వాడీలు పోషకాలు కలిగిన పదార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రెయ్యుడు, బడే నాయుడు, డాక్టర్ దివ్య, అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి, కార్యకర్తలు కొర్లమ్మ, అనిత తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గేదెలవాని పాలెంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభి యాన్ ప్రత్యేక వైద్య శిబిరం



**లక్కవరపు కోట, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** మండలంలోని గేదెల వాని పాలెం గ్రామం లో గురువారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభి యాన్ కార్యక్రమంలో బాగంగా ప్రత్యే వైద్య శిబిరము ఎల్ కోట పి ఎచ్ సి డాక్టర్ ప్రవీణ్ కుమార్ గ్రామ సర్పంచ్ చప్పాదేముడు ఇతర నాయకులు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో మహిళ లు పిల్లలు వృద్ధులు బాలింతలు మొత్తంగా 160 మంది పాల్గొన్నారు. మహిళలకు క్యాన్సర్ లక్షణాలు పై అవగాహన కల్పించి ఎటువంటి టెస్ట్ లు చేస్తారో తెలియజేసారు. అలాగే 60 ఏళ్ళు నిండిన మహిళలకు కెన్సర్ స్క్రీనింగ్ టెస్టులు టీబి రక్త హీనతకి సంబందించిన రక్త పరీక్షలు నిర్వహించి రోగ లక్షణాలు వున్నవారికి మందులు ఇచ్చి ఇంజక్షన్‌లు వేశారు. ఈ కార్య క్రమంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది అంగన్వాడీ ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

## చిత్ర కోట బొడ్డవలస గ్రామంలో పొలం పిలుస్తుంది

– కార్యక్రమంలో పాల్గొన్న ఏఓ మజ్జి



**బొబ్బిలి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** మండలం లోని చిత్రకోటి బడ్డవలస గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్య క్రమం నిర్వహించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రస్తుతం పంటలపై ఎరువులు యజమాన్యం అదేవిధంగా తెగుళ్లను గుర్తించి తదన గుణముగా తీసుకోవలసిన చర్యల కోసం రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ముఖ్యంగా ప్రస్తుతం వరి పంటలో ఎక్కువ మంది రైతులు చేను ఎర్రబడుతుంది అనే ఒక ఫిర్యాదుతో ఎక్కువ మంది రావడం జరుగుతుంది. ఇది ప్రధానంగా పంటలో పంట భూములో పటాస్ లోపం వలన చేను ఎర్రబడమనేటువంటి లక్షణాలు కనిపిస్తున్నాయి కావున యూరియా ఎంత ముఖ్యమో రైతులు కూడా పోటాస్ ఎకరానికి 20 నుండి 25 కేజీలు విధిగా ఇప్పుడు వేసుకోవాలని రైతులకు సూచించడం జరిగినది. అదేవిధంగా ప్రస్తుతం ప్రధానంగా పొడ తెగులు పంట పొలాలలో వరి పొలాల్లో గుర్తించడం జరిగినది దాని నివారణకు హెక్సా కొనజోల్ అనే శిరింద్ర నాసిని ఎకరానికి అర లీటర్ చొప్పున పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రైతులు మరియు వ్యవసాయ సహాయకులు నాగభూషణం పాల్గొనడం జరిగింది.

## దిబ్బగుడ్డివలస గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమం



**బొబ్బిలి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** బొబ్బిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్, పిరిడి సెక్టార్ పరిధిలో గల దిబ్బగుడ్డివలస గ్రామంలో పోషణ అభియాన్ లో భాగంగా మంగళవారం గ్రామాలోగల అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపిటిసి నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు మరియు పిల్లలకు పౌష్టికాహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వివరించడం జరిగినది. సదరు కార్యక్రమంలో పిరిడి సెక్టార్ పర్యవేక్షకులు కె.పద్మ పోషణ అభియాన్ పథకం పై అవగాహన కల్పించడం జరిగింది. సదరు కార్యక్రమం గ్రామ పెద్దలు గర్భవతులు, బాలింతలు మరియు పిల్లలు ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు పాల్గొని సదరు కార్యక్రమంని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## ఆరోగ్యవంతమైన మహిళ సుస్థిర సమాజానికి మూల స్తంభం



**బాడంగి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** ఆరోగ్య వంతమైన మహిళ సమా జానికి బలం, ఆధారం, పునాది అవుతుందని ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బలంగా నిలు స్తుంది. కుటుంబం బలంగా ఉంటే సమాజం సుస్థిరంగా ఉంటుందని గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు అన్నారు మంగళవారం గజరాయిని వలస గ్రామంలో "స్వస్థ్ నారీ–స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. స్టాళ్లలో ప్రదర్శించిన పోషకాహార పదార్థాల వినియోగం ద్వారా అనీమియా వంటి సమస్యలు నివారించవచ్చని వివరించారు.

అలాగే శిశువులకు, చిన్న పిల్లలకు అందించవలసిన సరైన ఆహారపు విధానాలపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా సీమంతం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంను రేజేరు సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పాల్తేరు సచివాలయం పరిధిలో కూడా నిర్వహించారుఈ కార్యక్రమంలో వారితో పాటు హెచ్ వి నిర్మలాదేవి ప్రజా ప్రతినిధులు మెడికల్ ఆఫీసర్స్ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నేత్ర వైద్యంపై అవగాహన



**బొబ్బిలి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** గుంటూరు శ్రీ కన్వెన్షన్ హాల్లో మూడు రోజులపాటు వైభవంగా జరిగిన ఏపీ ఆప్తాల్మిక్ కాన్ఫరెన్స్–నేషనల్ సింపో జియం నేత్ర వైద్య సదస్సులో బొబ్బిలి పట్టణానికి చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు వివరించారు. ఈ సదస్సులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి మాత్రమే కాకుండా, దేశంలోని పలు రాష్ట్రాల నుండి నేత్ర వైద్య నిపుణులు, శాస్త్రీయ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేత్ర వైద్యరంగంలోని ఆధునిక సాంకేతికతలు, పరిశోధన ఫలితాలు, చికిత్సా విధానాలపై విస్తృత చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు ఒంటి కన్ను గ్లాకోమా నిర్ధారణ, చికిత్సపై తన ప్రత్యేక ప్రజెంటేషన్ చేశారు. పవర్‌పాయింట్ ద్వారా గ్లాకోమా రోగుల నిర్ధారణలో కొత్త పద్ధతులు, చికిత్సలో జాగ్రత్తలు, రోగుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్య నిపుణులకు వివరించారు. గత ముప్పై ఐదు సంవత్సరాలుగా గ్లాకోమా వైద్యంలో ఉన్న అనుభవాన్ని పంచుకుంటూ, ఒంటి కన్ను రోగుల వైద్యంలో తాను సాధించిన విశేష అనుభవాలను శాస్త్రీయ వేదికపై వెల్లడించారు. డాక్టర్ అప్పారావు ప్రజెంటేషన్‌ను పాల్గొన్న నిపుణులు ఎంతో ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న నేత్ర వైద్య నిపుణులు పరస్పరం చర్చలు జరిపి కొత్త అనుభవాలను పంచుకున్నారు. బొబ్బిలి ప్రాంతానికి చెందిన డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు గుర్తింపు పొందినందుకు స్థానిక ప్రజలు, వైద్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఆయనను అభినందిస్తూ, ఆయన సేవలు బొబ్బిలి ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## ఆర్‌పి గోవిందమ్మ ఆరోపణలు అవాస్తవం

**నెల్లిమర్ల, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** తనపై ఆర్ పి గోవిందమ్మ చేసిన ఆరోపణలు అవాస్తమని బదిలీపై వెళ్లిన నెల్లిమర్ల నగరపంచాయతీ మెప్మా టిఎంసి దన్నాన గోవింద వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనపై ఆర్ పి బయిరెడ్డి గోవిందమ్మ కలెక్టర్ గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదు అవాస్తవమని చెప్పారు. ఆర్ పికి సంబంధించిన డ్వాక్రా గ్రూపు తీర్మానం చేసి పీడికి పంపించామని చెప్పారు. అందులో సిఓ లెటర్, టిఎల్ ఎఫ్ ఆర్ పి పెట్టిన ఆధారంగా పంపించినందుకు గోవిందమ్మ తనపై అక్రోసంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. సభ్యుల బ్యాంకు రుణాల మంజూరు సమయంలో తాను ఎటువంటి పైకం తీసుకోలేదని చెప్పారు. అలాగే గోవిందమ్మపై లైంగిక వేధింపులు అవాస్తమని తెలిపారు. తన కుమార్తె పెళ్లికి ఎటువంటి రూ.3.80 వేలు తీసుకోవడంలో అబద్దమని చెప్పారు. తాను అక్కడ ఉద్యోగం చేసిన సమయంలో రాను ఆరోపణలు ఇప్పుడు చేయడంలో వెనుక ఎవరో కావాలని ఆరోపణలు చేయిస్తున్నారని చెప్పారు.

## భీమవరం వైసిపి కోటకు బీటలు.?

**వైసిపిని చీల్చేందుకు టీడీపీ మండల నాయకుడు మంత్రాంగం.!**

**డోలాయమానంలో వైసిపి నేత!**

మెరకముడిదాం సెప్టెంబరు 23 మేజర్ న్యూస్. మెరకముడిదాం మండలం లో గల భీమవరం వైసిపి కంచుకోటకు బీటలు వారే ప్రమాదం పొంచి ఉందని విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసినది. ఆదమరచి ఉన్న భీమవరం వైసిపి పార్టీ పై, టీడీపీలోకి కొత్తగా వచ్చిన ఒక మండల టిడిపి నాయకుడు పంజా విసిరారు. భీమవరం వైసీపీ లో చిచ్చు పెట్టి టీడీపీలోకి లాక్కునేందుకు ఒక బలమైన నేత కు గాలం వేశారు.గడచిన ఎమ్మెల్యే ఎన్నికల్లో టిడిపి కి పరోక్షంగా సహకారం అందించారని భావించి భీమవరం గ్రామానికి చెందిన ఒక అగ్ర కుల నాయకుని, వీక్ నెస్ ను అడ్డం పెట్టుకొని వైసిపిలో చిచ్చు పెట్టి టీడీపీలోకి ఆ నాయకున్ని లాక్కునేందుకు ఆ టిడిపి మండల నాయకుడు భీమవరం నాయకుని కి దీపావళి, దసరా ఆఫర్లు లాగ ఆఫర్లు మీద ఆఫర్లు ఆయన ముందు పెట్టేశారని బహిరంగంగానే గుస గుసలు వినిపిస్తున్నాయి. నీవు టీడీపీలో చేరితేకనక, నీవు వైసీపీని విడిచి పెట్టి టిడిపి లోకి వచ్చేస్తే కొండంచు పంచాయతీల పగ్గాలు మొత్తం నీకే అప్పగిస్తామని ఆశపెట్టినట్లు పేరు తెలుపటకు ఇష్టపడని వారు కొందరు "మేజర్ న్యూస్" వద్ద ప్రస్తావించారు. అయితే ఆ భీమవరం వైసీపీ నాయకుడు, మండల టిడిపి నాయకుడు పెట్టిన ఆఫర్లను తిరస్కరించినట్లు తెలియవచ్చింది. దాంతో ఆ టిడిపి మండల నాయకుడు చేసిన మూడో ప్రయత్నం కూడా బెడిసికొట్టింది. ఇది ఆ నోటా! ఈ నోటా! ఈ విషయం తెలుసుకున్న భీమవరం వైసిపి అప్రమత్తమైంది. దీంతో టీడీపీకి మొదటికే మోసం వచ్చింది. "ఇంట్లో ఈగలు మోత, వీధిలో డప్పులు మోత" అన్న సామెతలా, ఆ మండల నాయకుడు పరిస్థితి ఇప్పుడు తయారైంది. తను సొంత ఎంపీటీసీ స్థానంలో ఉన్న చినబంటుపల్లి, చెల్లాపురం పంచాయితీకు చెందిన టిడిపి నాయకులును చక్కదిద్దుకోలేక పోయిన, ఆయన ఇతర పార్టీలు వారిని లాక్కుని ఎంపీపీ అయిపోదామని యావ చూస్తే జనం నవ్వి పోతున్నారు. అలా తాపత్రయ పడే ఇప్పటికి రెండు పంచాయితీలు బుదరాయవలస, కొర్లాం లో గల వైసిపి నాయకులును కలుపు కోవాలని ఆయన చేసిన ప్రయత్నం బెడిసి కొట్టింది. అక్కడ ఈయన ధోరణితో వైసిపి అలెర్ట్ అయింది. ఇప్పుడు భీమవరం లో వేసిన ప్లాను అట్టర్ ప్లాప్ అయినట్లు సమాచారం. దీంతో మండల నాయకుడు అభాసు పాలయ్యారు. మండల నాయకత్వాన్ని అడ్డు పెట్టుకొని ఎదుట వారిని ప్రోలోబాలుకు గురిచేయడం ఆయనకు అలవాటేనని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సంఘటనలతో మండల వైసిపి అలర్ట్ అయి, స్థానిక సంస్థల ఎన్నికల వేడిని పార్టీ కేడరులో నింపేందుకు మూడంచెల సూత్రాన్ని అమలు చేయుటకు సమాయత్తం అవుతోంది. టిడిపి వారు చేస్తున్న ఈ లాంటి పనులు" పడుకున్న సింహాన్ని తట్టి లేపేలా "ఉందని రాజకీయ విశ్లేషకులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిణామాలతో ఇరు పార్టీలలో ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని ఉత్కంఠత రేగుతోంది.

## ఆధార్ శిబిరాలు తనిఖీ



**రామభద్రపురం, సెప్టెంబరు 23 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఆధార్ ప్రత్యేక శిబిరాలను ఇన్చార్జ్ ఎంపీడీవో సీహెచ్. సన్యాసిరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ ఆధార్ కేంద్రంలో జరుగుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా 5-15 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న పిల్లల బయోమెట్రిక్ నవీకరణ పూర్తిచేసుకోవాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న బయోమెట్రిక్ షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా రామభద్రపురం, కొట్టక్కి, రొంపల్లి, గొల్లలపేట, ఆరికతోట, కోటశిర్లాం, పాతరేగ సెంటర్లలో ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.

## ముసిరాం సచివాలయంలో స్వస్త్ నారీ ససేక్త పరివార్ అభియాన్



**కొత్తవలస సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** గర్భిణీలకి, పిల్లలకి వ్యాధినిరోధక టీకాలు, పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం .:వైద్యాధికారి డా ": ఇ.గోపాలకృష్ణ.పి. హెచ్. సి వియ్యంపేట పరిధిలో గల ముసిరాం సచివాలయంలో సర్పంచ్ చింతల రాములమ్మ అధ్యక్షతన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన స్వస్త్ నారీ ససేక్త పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించి నట్లు వైద్యాధికారి ఇ. గోపాలకృష్ణ తెలిపారు..ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే.సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల కి వ్యాధినిరోధక టీకాలు, మంచి పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలు కి బాల్య వివాహాలు చేయరాదని, గుడ్ టచ్ బాడ్ టచ్ అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలు కి, యుక్త వయసు అమ్మాయిలకి, 60సంవత్సరాల మహిళలు కి బీపీ, షుగర్, హెచ్. బి.క్యాన్సర్ స్క్రీనింగ్, రక్త హీనత పరీక్షలు, క్షయ పరీక్షలు, ఆయుష్మాన్ వయో వందన కార్డ్స్, అబి ఐడి రిజిస్ట్రేషన్ ప్రసూతి మరియు శిశు సంరక్షణ కార్డ్స్ పై మహిళలు కి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు జీవన విధానం, ఆహార అలవాట్లు, జంక్ ఫుడ్స్ వినియోగం,పిల్లలు కి వ్యాధినిరోధక టీకాలు అవశ్యకత అంగన్వాడీ పిల్లలు కి పోషణ అభియాన్, ఎత్తులు, బరువులు చూడటం, ఐసీడీఎస్, అంగన్వాడీ సిబ్బంది పోషణ అభియాన్ ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అనంతరం ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వెంకటలక్ష్మి,హెల్త్ సూపర్ వైజర్స్, జగదాంబ, పద్మావతి, ఈశ్వరరావు, సత్యారావు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, ఎం.ఎల్.హెచ్.పి.లు,అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

## రైతులు ఈ- పంట నమోదు చేసుకోవాలి : వ్యవసాయశాఖ ఏడీ మధుసూదనరావు



**రామభద్రపురం, సెప్టెంబరు23, మేజర్ న్యూస్ :** మండలంలో రైతులు తప్పనిసరిగా ఈ- వంట నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.మధుసూదనరావు తెలిపారు. మండల పరిధిలోని కొట్టక్కి గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈ- పంట నమోదు చేయడం వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు పోయిన రైతులకు లబ్ధిచేకూరుతుందన్నారు. అలాగే వరిపంటలో రెండో దఫా ఎరువుగా 500 ఎంఎల్ నానో య సూరియా వాడాలని తెలిపారు. దీనివలన వరిపంట మంచి దిగుబడి ఇస్తుందని అన్నారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వలన భూఆరోగ్యం, పంటల నాణ్యత దెబ్బతింటుందని హెచ్చరించారు. మండల వ్యవసాయాధికారి అమ రాశివ మాట్లాడుతూ పంటల బీమా, మద్దతు ధర, వడ్డీలేని రుణాలను రైతులకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది జి. సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

## తూటి కాడ కషాయం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలోని కృష్ణాపురం, మల్లంపేట గ్రామాల్లో మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్-1 పి. సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక రైతుల సమక్షంలో సామూహికంగా ఇరు గ్రామాల్లో కలిపి 80 లీటర్లు తూటి కాడ కషాయం తయారు చేశారు.ఈ సందర్భంగా రైతులకు కషాయం తయారీ విధానం, దానిని పంటలపై వాడడం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరంగా తెలియజేశారు. తూటి కాడ కషాయం వాడకం వరిలో వచ్చిన దోమ నివారణ కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## మహిళ లైంగిక వేధింపులపై మహిళ వెల్ఫేర్ సొసైటీ ప్రత్యేక దృష్టి



**మక్కువ,సెప్టెంబర్23,(మేజర్ న్యూస్) :** మానవ అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా మహిళ వెల్ఫేర్ సొసైటీ నిరంతరం పనిచేస్తుందని మహిళ వెల్ఫేర్ సొసైటీ సీతానగరం, పార్వతీపురం సెక్రటరీ ఏ పద్మ తెలిపారు. మంగళవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , దెబ్బ గడ్డ గ్రామపంచాయతీ విజయరాంపురం గిరిజన గ్రామంలో గిరిజన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా పై తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంతి ఇరిగేషన్ ఉద్యోగి చుక్క చినబాబు మాట్లాడుతూ.. గిరిశిఖర గ్రామాల ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పన , ఆర్థికపురోభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలోని దబ్బగెడ్డ పంచాయతీలోని పరిధిలోగల విజయరాంపురం గిరిజన గ్రామంలో మహిళా వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ ఏ పద్మ ఆధ్వర్యంలో మన్యం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ, టాటా కంపెనీ వారి సౌజన్యంతో గిరిజనులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడారు.. ఈ మధ్య కాలంలో మహిళలుపై జరుగుతున్న అరాచకాలు, అక్రమ రవాణాలు, బాల్య వివాహాలు నిర్మూలన, బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని, పనులకు పంపించకుండా చదివించేలా తమ సంస్థ ద్వారా అవగాహన విక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన గ్రామాల్లో సీజనల్ వ్యాధులుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగ సూచనలు సహాయం అందించారు. గిరిజనులు ఆహారపు అలవాట్లులో పోషక ఆహారంపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో అధిక శాతం మంది త్రాగుడుకి బానిసలుగా మారుతున్నారు. అలాంటి వారిని సక్రమమైన మార్గంలో నడిపించేందుకు మనమందరం కృష చేయాలన్నారు. సేంద్రియ వ్యవసాయం పద్ధతిలో పంటలు పండిస్తూ పోషకాహారంతో కూడిన వంటకాలు భుజించాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆహరపు అలవాట్లలో భాగంగా తప్పకుండా మరిగించిన నీటిని సేవించాలని సూచించారు. అనంతరం రెడ్ క్రాస్ సోసైటీ చైర్మన్ మంచిపల్లి శ్రీరామ్ సోజన్యంతో దోమ తెరలు, కార్పటర్ల్ గిరిజనులకు పంపిణీ చేసారు. మహిళా వెల్పేర్ సొసైటీ గుంజి ఫౌండేషన్ వారి సహకారంతో ఈ నెల 530 గిరిజన కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గిరిజనులు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## తొలగింపు ఆలోచన మానుకోవాలి

**గుమ్మలక్ష్మీ పురం, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** గిరిజన గర్భిణీ స్త్రీల వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తు, గిరిజన గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందిస్తున్న వారిని తొలగించాలనే ఆలోచన జిల్లా అధికారులు మానుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ అధ్యక్షులు తాడంగి సాయిబాబు,ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేసారు. గత ఏడు సంవత్సరాలుగా ఛాలీ చాలని జీతంతో గిరిజన గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. అలాగే వారికి గత ఏడు నెలలుగా ఇవ్వాల్సిన బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సాలూరు,గుమ్మ లక్ష్మీ పురం వైటీసీ లో నిర్వహిస్తున్న గిరిజన గర్భిణీ స్త్రీలు వసతి గృహం సేవలకు "నీతి అయోగ్"కూడా గుర్తించి ప్రసంసించిదని తెలిపారు.

## నేడు బిజెపి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్, రక్తదాన శిబిరం నిర్వహణ

**గుమ్మలక్ష్మీ పురం, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మెగా మెడికల్ క్యాంపుతో పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపును ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిపుణుల వైద్యుల సలహా మేరకు నిర్వహిస్తామన్నారు. అలాగే రక్తదానానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరూ ఈ రక్త దాన శిబిరంలో పాల్గొనీ ఎంతోమందికి సహాయం చేసే వారు అవుతారని కోరారు.

## సంతలో వైద్య శిబిరాలు ద్వారా మెరుగైన వైద్యం అందాలి

### – ఐటీడిఏ పీఓ పవార్ స్వప్నికల్ జగన్నాథ్



**సీతంపేట సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సీతంపేట సంత వద్ద నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంతకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమయ్యే మందులను ఇవ్వాలని వైద్య సిబ్బందికి సూచించారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలోగల అన్ని సంతల వద్ద ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం వద్దకు వచ్చే రోగులకు చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్‌వో కె.విజయ పార్వతి, వైద్యాధికారులు భాను ప్రతాప్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర టిడిపి అధ్యక్షులను కలిసిన పెద్దింటి శ్రీధర్



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశా రు.ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు మరింత కష్టపడి పని చేయాలన్నా రు.అదే విధంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద సంఖ్య లో సీట్లను కైవసం చేసుకునేలా పనిచేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు శ్రీధర్‌కు సూచించారు.

# గిరిజన గ్రామాలకు రహదారి పనులు చేపట్టాలి

### – వాడజంగి,ఇజ్జకాయి గ్రామ గిరిజనులు అధికారులకు విన్నపం





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** మండలంలో గల బీరుపాడు పంచాయతీ, ఒరిస్సా సరిహద్దులకు ఆనుకుని ఉన్న గిరిశిఖర గ్రామాలైన వాడజంగి,ఇజ్జకాయి లో ఆగి ఉన్న రహదారి పనులు ప్రారంభించుటకు సంబంధిత ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయా గ్రామ గిరిజనులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... గండపాక ప్రధాన బీ.టి రోడ్డు నుండి వాడ జంగి గ్రామానికి సుమారు ఐదు కిలోమీటర్లు, మరియు వాడజంగి గ్రామం నుండి ఇజ్జకాయి గ్రామానికి రెండు కిలోమీటర్లు మొత్తంగా 7 కిలోమీటర్లు ఆగి ఉన్న బీ.టీ రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం. ఈ మేరకు రహదారి సౌకర్యం లేక అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు 108 కాల్ చేసిన వాహనం కూడా గ్రామానికి రాలేని పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు కూడా అత్యవసర పరిస్థితుల్లో తనిఖీలను చేసుకునేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్ళవలసి వచ్చినప్పుడు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ వార్డు మెంబర్లు కిల్లక.రాజారావు, కిల్లక.వేమన్న, మరియు గ్రామ పెద్దలు తోయక. తిరుపతిరావు, కిల్లక. సుందర్ రావు, పువ్వల.మోహన్, కిల్లక. దూదుమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తమ గ్రామాలకు వేసి మధ్యలో ఆపేసిన బీ.టీ రోడ్డు పనులు ప్రారంభానికి తక్షణ చర్యలు తీసుకొని మా కొండ శిఖర గిరిజన గ్రామాల గిరిజన ప్రజలకు మేలు చేయగలరని కోరుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రభుత్వ వైద్యులు సమ్మెకు సన్నద్ధం

### దీర్ఘకాల తమ సమస్యలు పరిష్కరించాలి : వైద్యులు డిమాండ్



**సీతంపేట సెప్టెంబర్ 23మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ తరపున ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ గారికి, ఐటీ డి ఏ పీఓ గారికి మరియు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వారికి సమ్మె పై అలానే మా డిమాండ్ల్పువినతిపత్రం ఇవ్వటంజరిగింది. మా ప్రధాన డిమాండ్లు ఇన్-సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించడం. టైమ్-బౌండ్ ప్రమోషన్లు అమలు చేయడం. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50% ట్రైబల్ అలవెన్స్ మంజూరు.నోషనల్ ఇన్‌క్రిమెంట్స్ మంజూరు, చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకు రూ.5000 అలవెన్సు నేటివిటీ, అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం.అదనంగా, తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలుఇవి పీహెచ్ సి వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవు ఇవ్వాలి. వైద్యుల జాబ్ చార్ట్ ఇవ్వాలి,విషపూరితమైన పని వాతావరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. అనధికారిక వ్యక్తులు (ఉదా: నాన్ మెడికల్, శాఖ కు సంబంధం లేనివారు) పీహెచ్లను విచ్చలవిడిగా ఇన్స్పెక్ట్ చేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.తగినంత స్టాఫ్ నర్సులు లేకపోయినా పీహెచ్‌సిలను మేము నడిపిస్తున్న కఠిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు పరిష్కారం కాలేదు. దీంతో మేము నిరసనకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు.ప్రజలందరూ మా నిరసన ప్రజలపై కాదు, ప్రభుత్వ నిర్లక్ష్యం పై మాత్రమే అని గమనించాలి. కరోనా వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా మేము ప్రజాసేవలో వెనుకడుగు వేయలేదు. అయినప్పటికీ, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరుగునపరుస్తూనే ఉంది.అందువల్ల, ఇక మాకు మిగిలింది సమ్మె ద్వారానే మా గళం వినిపించడం. తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించకపోతే, ఈ గురువారం సమ్మె కార్యాచరణ ప్రకటించి నిరవధిక సమ్మె కు దిగుతాం అని తెలిపారు. వైద్య సేవల్లో అంతరాయం కలగడంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అవుతుందని తెలిపారు.

## ఆయుర్వేదంతో ఆరోగ్యం మెరుగు : ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ హేమాక్షి



**సీతానగరం, సెప్టెంబర్23, మేజర్ న్యూస్ :** ఆరోగ్యానికి ఆయుర్వేదం ఆవశ్యకతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి తెలిపారు. 10 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని బూర్జ,ఆయుర్వేద వైద్యశాలలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుర్వేద ఆవశ్యకత మరియు అందుబాటులో ఉన్న ఉచిత ఆయుర్వేద వైద్య సేవలపై డాక్టర్ హేమాక్షి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రతీ ఏటా సెప్టెంబర్ 23న జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందనీ, ఆయుర్వేద ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్ సారాంశం అని అన్నారు. మన దేశ ఆయుర్వేద వైద్యానికి ప్రాచీన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యత ఉందనీ, దీర్ఘకాలికంగా వేధిస్తున్న అనేక రుగ్మతలకు ఆయుర్వేద వైద్యం ద్వారా మంచి ఫలితాలు ఉంటున్నాయని తెలియజేశారు.

కాలానుగుణంగా ప్రబలే కొన్ని అనారోగ్య సమస్యలకు ఆయుర్వేదం చక్కని పరిష్కారం అనీ, ఇప్పటికే పలు గ్రామాల్లో ఉచిత ఆయుర్వేద శిబిరాలు నిర్వహిస్తూ అనేక రుగ్మతలకు వైద్యం అందజేస్తూ, ప్రజల్లో ఆయుర్వేద ఆవశ్యకతపై అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు. ఆయుష్ శాఖ ద్వారా ఆశా కార్యకర్తలకు కూడా శిక్షణ ఇచ్చి,ప్రజలకు ఆయుర్వేదంపై అవగాహన కల్పించే విధంగా పుస్తక మెటీరియల్ ను అందజేయడం జరిగిందన్నారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఔషద మొక్కలపై డాక్టర్ హేమాక్షి అక్కడ వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శ్రీనివాసరావు, పద్మ,విజయ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామసభలు సక్రమంగా నిర్వహించాలి : ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక వినతి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** ప్రజలు నేరుగా తమ సమస్యలను, అవసరాలను అధికారుల ముందుంచుకునేందుకు గ్రామసభలు ప్రధాన వేదికని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మన్యం జిల్లా కన్వీనర్ పాలక సుధీర్, కో-కన్వీనర్, కద్రక వైకుంఠరావు అన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామసభలు సక్రమంగా నిర్వహించాలని మంగళవారం స్థానిక ఎమ్మార్వో శేఖర్ కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న గ్రామసభలు సక్రమంగా నిర్వహించాలని, ఈ సభల్లో అన్ని శాఖల అధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు కీలకమని, ప్రజాస్వామ్య అమలకు పునాది గ్రామసభలని, అటువంటి గ్రామసభల్లో ప్రజలందరూ పాల్గొనేలా అవగాహన కల్పించాలని కోరారు.

# రక్తహీనత నివారణకు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

**ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి.బంగారమ్మలు**
**అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహారం ప్రదర్శన**
**గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి**



గరుగుబిల్లి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అంద జేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి, పెదగుడబ సెక్టార్ల సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మలు అన్నారు.సంపూర్ణ పోషణ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని ఉద్దవోలు, దలాయివలస గ్రామాల్లోని అంగన్వా డీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం ఉద్దవోలు గ్రామంలో పౌష్టికాహార ప్రదర్శన కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, పి బంగారమ్మలు పౌష్టికాహారం గురించి వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, బంగారమ్మలు మాట్లా డుతూ పౌష్టికాహార నిర్వహణపై మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీలు పౌష్టికాహారం కలిగిన ఆహార పదార్థాలను తీసుకో వాలని కోరారు.రక్తహీనత వంటి సమస్యలపై సూచనలు చేయాలని అంగన్వాడీ వర్కర్లకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు ఎన్.ఉష, సింహచలం, సిహెచ్ లీలావతి, ఎం భవాని తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఆధారంగానే ఎఫ్‌పిఓలు బిజినెస్ అభివృద్ధి జరుగుతుంది

**– డిజిటల్ గ్రీన్ రాష్ట్ర కోఆర్డినేటర్ వేముల కమలాకర్ – మార్కొండ నూకంనాయుడు, గొల్లు మురళీమోహన్ తదితరులు – ఎఫ్‌పిఓలకు ముగిసిన శిక్షణా కార్యక్రమం**





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** డేటా ఆధారంగానే ఎఫ్‌పిఓల అభివృద్ధి జరుగుతుందని డిజిటల్ గ్రీన్ రాష్ట్ర కోఆర్డినేటర్ వేముల కమలాకర్ అన్నారు.మండల పరిధి లోని తోటపల్లి జట్టు ట్రస్ట్ కార్యాల యంలో డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ మరియు వాలా మార్ట్ సంస్థ బాగస్వామ్య ముతో జిల్లాలో అమలవుతున్న ఈ ఫార్మ్ ప్రాజెక్టులో భాగంగా జట్టు సంస్థ, వెలుగు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఎఫ్ పి ఓలకు రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు.శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను ఎఫ్ పి ఓ లు అమలుచేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సల హాలు అందజేసేందుకు ఎఫ్ పి ఓలు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు అంత ర్జాతీయ మార్కెట్ లో అధిక డిమాం డ్ ఉందని రైతులు తమ పంటల వివరాలను ఫార్మర్ చాట్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ప్రహరాజ్ ,శిక్షకులు గిరిబాబు మార్కొండ నూకమునా యుడు, మాస్టర్ ట్రైనర్ గొల్లు మురళీమోహన్, నాగేశ్వరరావు, డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పరిశీలన

**ప్రత్యేక వైద్య శిబిరాలతో మెరుగైన వైద్యసేవలు,ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు : ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్**



**పార్వతీపురం రూరల్,సెప్టెంబర్23, మేజర్ న్యూస్ :** స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య అవగాహన కల్పించాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద అందజేస్తున్న వైద్య పరీక్షలు పరిశీలించారు.వైద్య శిబిరాన్ని ఎంత మంది ప్రజలు వినియోగించుకున్నారు, ఆరోగ్య సమస్యలు,చికిత్సా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలన్నారు.మహిళల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాదులు బిపి,షుగర్,క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు,మహిళలు,కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు, గర్భిణీలకు, పిల్లలకు వైద్య పరీక్షలు,పోషకాహార ఆవశ్యకత,ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్,క్షయ నిర్ధారణ పరీక్షలు,సికిల్ అనీమియా పరీక్షలు,పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, ఆయుష్ వైద్య సేవలు,ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, పిఎంజెఎవై సేవలు, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం మొదలగు సేవలు వైద్య శిబిరంలో అందజేయాలన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ షెడ్యూల్ ప్రకారం అక్టోబర్2 వరకు ఆ యా పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారులు డా.జి.ధరణి,డా పి.ఎల్. గోపాలకృష్ణ, స్పెషలిస్ట్ వైద్యులు డా.కామేశ్వరి,డా.భరత్ చంద్ర, డా.రమ్య, ఆయుష్ వైద్యులు డా.సుశీల,డెమో సన్యాసి రావు, సూపర్వైజర్స్ వెంకట నాయుడు, జయలక్ష్మి, శంకర్,వైద్య సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలపై ఆధునిక పద్ధతులు ఉపయోగించాలి

**– ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధుకులు యం.శ్రావణ్ కుమార్ నాయుడు**





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** పంటలపై ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తే అధిక రాబడులను సాధించవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు ఎం.శ్రావణ్ కుమార్ నాయుడు తెలిపారు. మంగళవారం జియ్యమ్మవలస మండలంలోని చింతల బెలగాం గ్రామంలో యం. సత్యంనారాయణ, పెద్దింటి కృష్ణ, జామి శంకరరావు, ఎస్. కూర్మ నాయుడు రైతుల క్షేత్రాలలో 7.50 ఎకరాల విస్తీర్ణం లో డ్రోన్ ద్వారా జిల్లేడు ద్రావణం స్ప్రేయింగ్ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తక్కువ సమయంలో ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. రసాయనిక ఎరువులు అయిన ఫొటాస్ కు బదులుగా, ఖర్చు లేకుండా జిల్లేడు ద్రావణం స్ప్రేయింగ్ చేసుకోవడం వలన అధిక ప్రయోజనం రైతులు పొందుతారన్నారు. డ్రోన్ కి 1ఎకరాకు 400రూపాయలు ఖర్చు అవుతుందనీ, జిల్లేడు ద్రావణంకు ఖర్చు ఏమి ఉండదు కావున పంటలకు హాని చేసే పురుగులు, తెగుళ్ల నియంత్రణకు బాగా పని చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనంతరం జట్టు వ్యవస్థాపకులు మరియు సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ గ్రామాలు పూర్తి స్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేయాలి అంటే ఈ డ్రోన్ ద్వారా సులువు అవుతుందనీ, ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. రీజనల్ తీమోటిక్ లీడ్ కే. ప్రకాష్ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడులు పెరిగి, దిగుబడులు తగ్గుతున్న సమయంలో కొత్త పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో పని సులభంగా అవుతున్న మార్గాలను పాటించాలన్నారు. రైతులు అందరూ ఇలా చేసుకోవాలన్నారు.డ్రోన్ వలన ఉపయోగాలు లాభాలు గూర్చి రైతులు క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎన్ ఎఫ్ ఏ ఆర్.శ్రీను వాసు రావు, మాస్టర్ ట్రైనర్ బి.శ్రీరామ్,బి. ధనుంజయ, యం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు ద్రావణంతో ఆరోగ్యవంతమైన పంటలను పండించవచ్చు





**పాచిపెంట, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** జిల్లేడు ద్రావణంలో అనేక పోషకాలు ఉంటాయని అన్ని పంటలపై పిచికారి ద్వారా ఆరోగ్యవంతమైన పంటను పండించవచ్చని మండల వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. మండలంలో పింద్రంగి వలస గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లేడు మొక్కలో తెల్లని లేటెక్స్ తో పాటుగా కార్డియాక్ గ్లైకోసైట్స్ మరియు ఫ్లేవనాయిడ్స్ మరియు ఫినాల్స్ ఉంటాయని ఇవి పంటలకు పోషకాలను అందించడంతో పాటుగా పురుగులు మరియు తెగుళ్లను కూడా సమర్థవంతంగా నివారిస్తుందని తెలిపారు. జిల్లేడు ద్రావణం తయారీ అతి సులువైనదని ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 కిలోల జిల్లేడు ఆకు, 10 కిలోల ఆవు పేడ, 10 లీటర్ల ఆవు మూత్రం వేసి 48 గంటల పాటు మురగపెట్టి వడగట్టి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు తెగుళ్ల ఆశించే అవకాశం ఉందని పత్తి పంటపై పేనుబంక పచ్చ దోమ ఆశించి ఉన్నాయని దీని నివారణకు వేప గింజల కషాయం ఉత్తమమైనదని తెలిపారు. పత్తిని ఫిబ్రవరి నెల వరకు పండించేటప్పుడు గులాబి రంగు పురుగుపై జాగ్రత్త వహించాలని అంతేకాకుండా పత్తి తీసివేసిన తర్వాత ఎండు పువ్వులను నాడెపు గుంతలో వేసుకుని నాణ్యమైన ఎరువులు తయారు చేసుకోవచ్చని తెలిపారు.

అనంతరం ఎలాంటి ఎరువులు పురుగుమందులు వేయకుండా కేవలం గ్రామం నుండి వస్తున్న వ్యర్థపు నీటి ద్వారా పండించిన రైతు వై లక్ష్మణరావు పత్తి పంటను పరిశీలించారు. ఎలాంటి తెగుళ్ల లేకుండా ఆరోగ్యంగా ఉందని రైతులు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అనంతరం సి ఆర్ పి కర్రి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 200 లీటర్ల జిల్లేడు ద్రావణాన్ని తయారు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్నాన వీరయ్య, గ్రామ పెద్దలు సింహాచలం, ఆదినారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఝాన్సీ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఆయుర్వేద డే కార్యక్రమం నిర్వహణ

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 23 (మేజర్ న్యూస్) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆయుర్వేద డే బోటనీ డిపార్ట్మెంట్ అధ్యాపకులు సత్యారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి. రామయ్య అధ్యక్షత వహించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఆయుర్వేద వైద్యం చాలా గొప్పదని, దాని యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా అధ్యాపకులు సత్యారావు ఆయుర్వేద వైద్యం అనేది చాలా ముఖ్యమైన భారతదేశ వైద్యం అని అన్నారు. నేడు అనేక రోగాలు ఆయుర్వేద వైద్యం వల్ల నివారించవచ్చునని, ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో ఆయుర్వేదాన్ని వినియోగిస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ స్వరూప, అధ్యాపకులు చిన్నా రావు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రకృతి సహజ సిద్ధంగా అడాలి వ్యూ పాయింట్ : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**సీతంపేట, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రకృతి సహస సిద్ధ మైన ఆదలి వ్యూ పాయింట్ అతి సుందరమైన ప్రాంతమని, పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని సహజ సిద్ధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సీతంపేట వద్ద గల అడాలి వ్యూ పాయింట్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యుత్తమ పర్యాటక ప్రదేశాల్లో ఒకటని, జిల్లా యంత్రాంగం మంచి పర్యాటక కేంద్రంగా గుర్తించి కొన్ని సౌకర్యాలు కల్పించిందని అన్నారు. అయితే ప్రకృతి సిద్ధంగా ఉండి, ఆహ్లాదకర వాతావరణంలో ఉండే ఈ వ్యూ పాయింట్ లో కాంక్రీటుతో కట్టిన కట్టడాలు కన్నా వెదురుతో చేసిన కట్టడాల వలన సహజసిద్ధంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయడం వలన విశేషంగా పర్యాటకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విచ్చేసే పర్యాటకులకు అవసరమైన అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు పాలకొండ మునిసిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన పట్టణాభివృద్ధికి అవసరమైన టౌన్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు.

మున్సిపల్ పరిధిలో ఉండే చెరువులను అభివృద్ధి చేయాలని, చెరువుల చుట్టూ మొక్కలను నాటి సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేయడం వలన పాదచారులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. మునిసిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందరూ పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వివిధ విభాగాలను తనిఖీ చేసిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న అధికారులకు సంబంధించిన చార్టులను ప్రజలకు తెలిసేలా ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్,జిల్లాపర్యాటక అధికారి ఎన్.నారాయణ రావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ నాగభూషణం, ఏపీఓ చినబాబు, డిపి ఓ సతీష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆది కర్మయోగిపై సమీక్షించిన పీఓ



**పార్వతీపురం, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** ఆది కర్మయోగి అభియాన్ కింద సిద్ధం చేసిన విజన్ ప్లాన్ ను ఎంపీడీఓలు పునః పరిశీలించి ఐటీడీఏకు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలోని గిరిమిత్ర సమావేశ మందిరంలో ఆది కర్మయోగి అభియాన్ పై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్టర్ ట్రైనీలు, బ్లాక్ మాస్టర్ ట్రైనీలతో జెసీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పార్వతీపురం, జి.ఎల్.పురం, జియ్యమ్మవలస, కురుపాం, కొమరాడ, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, పాలకొండ, భామిని, వీరఘట్టం మొదలగు 12 మండలాల్లోని 165 గ్రామాల్లో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలు కానుందని తెలిపారు. ఈ 165 గ్రామాల్లో గల 949 హేబిటేషన్లను కవర్ చేస్తూ గ్రామ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇదివరకే ఆదేశించామని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 6 నుంచి ఇప్పటి వరకు నిర్దేశించిన షెడ్యూలు మేరకు ప్రతీ హిబిటేషనును కవర్ చేస్తూ గ్రామసభలు నిర్వహించిన సంగతిని ఆయన గుర్తుచేసారు. 5 గ్రామాలు మినహా మిగిలిన 160 గ్రామాల్లో గ్రామ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అయిందని, బుధవారం వరకు సమయం ఉన్నందున ఆ గ్రామాలకు చెందిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం కాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. గ్రామాల్లో గుర్తించిన ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు.ప్రాధాన్యత అంశాలను తమ దృష్టికి తీసుకు రావాలని, రానున్న మూడు రోజుల్లో వాటి వివరాలను సిద్ధం చేయాలని అన్నారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన గ్రామ కార్యాచరణ ప్రణాళికను సమర్పించడంతో పాటు ఆది కర్మయోగి వెబ్ సైట్ నందు నమోదు చేయడం పట్ల అవగాహన ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ఏపీఓ ఎ.మురళీధర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్టర్ ట్రైనీలు, బ్లాక్ మాస్టర్ ట్రైనీలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం మండల కమిటీ సమావేశం



**సీతానగరం, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** మండలం, అంటిపేట గ్రామంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం రెడ్డి లక్ష్మీనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణ మూర్తి మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికి ఇంత తిండి పెట్టే రైతు ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతు పరిస్థితి అమ్మబోతే అడివి కొనబోతే కురివిలా తయారయిందని, గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వ సహాయము లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారని, రాష్ట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరను ప్రకటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని, రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి మద్దతు పలుకుతున్నాయని, ఓట్ల కోసం వేదికలపై రైతే రాజు అని కల్లబొల్లి మాటలు చెబుతున్నాయని, ఢిల్లీ నడిబొడ్డున దేశ రైతాంగ సంవత్సరం పాటు ఉద్యమం చేస్తే రైతులపై నిరంకుశంగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం తీరు, అలాగే తాజాగా రైతుకు యూరియా,ఎరువులు సక్రంగా అందుబాటులో లేకుండా ఇబ్బందులు పెట్టిందని, బ్యాంకుల నుండి రుణాలు లేక ప్రైవేట్ వ్యాపారస్తులు వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి రైతులు దివాలా తీస్తున్నారని, ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మెడలు వంచాలంటే రైతాంగం యావత్తు ఐక్యంగా ఉద్యమించి పోరాడాలని అన్నారు. అనంతరం చిట్టి సూర్యనారాయణ,అధ్యక్షులు సిరికి శ్రీనివాసరావు, కార్యదర్శి మండల కమిటీ సభ్యులు రెడ్డి రాము, ,బల్ల నారాయణస్వామి, ,బొన్నాడ కృష్ణమూర్తి,.రెడ్డి సత్యనారాయణ, పైల విశ్వనాథం, లంక గోపాలం . బంకురు నూకం నాయుడు . బోను స్వామి నాయుడు. గుల్ల తిరుపతి లను ఏకగ్రీవంగా 11మందితో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# 50 పీవిటిజీ హెూమ్ స్టేలు లక్ష్యం కావాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**సీతంపేట సెప్టెంబర్ 23మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ పరిధిలో వచ్చే పర్యాటకుల కొరకు 50 పీవిటిజీ హెూమ్ స్టేలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా అడాలి వ్యూపాయింట్ సందర్శన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. సీతంపేట చుట్టు పక్కల సుందరమైన ప్రదేశాలు ఉన్నాయని, అయితే వచ్చే పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అవసరమైన వసతులు లేవని అన్నారు. ఇందుకోసం ఈ ఏడాది ఐటిడిఏ ద్వారా వ్యూ పాయింట్స్, జలపాతాలు చుట్టుపక్కల 50 పీవిటిజి హెూమ్ స్టేలను నిర్మించేలా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు స్థానిక యువతకు రుణాలు మంజూరు చేయాలని, పర్యాటకుల కొరకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా పర్యాటక అధికారి ఎన్. నారాయణ రావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ రమాదేవి, ఏపీఓ చినబాబు, డిడి అన్నదొర తదితరులు పాల్గొన్నారు.

# రావివలసలో ఇంటింటికి అరిసెలు ప్రసాదం పంపిణీ

**అప్పన్న భవానిస్వామి ఆధ్వర్యంలో అరిసెల ప్రసాదం పంపిణీ**

దేవినవరాత్రులు సందర్భంగా ప్రసాదం పంపిణీ చేసిన భవాని భక్తులు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావి వలస గ్రామంలో మంగళవారం సింగుపురపు అప్పన్న భవాని స్వామి సన్నిధానం ఆధ్వర్యంలో అరిసెలు ప్రసాదములను పంపిణీ చేశారు. ఈమేరకు సింగుపురపు అప్పన్న భవాని స్వామి సన్నిధానం ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి అరిసెలు ప్రసాదమును భవానీ భక్తులు పంపిణీ చేశారు.దాదాపు మూడు వేలు అరిసెలు తయారు చేయించి గ్రామంలో అరిసెలు ప్రసాదమును ఇంటింటికి పంపిణీ చేయడం జరిగిందని సింగుపురపు అప్పన్న భవానిస్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో భవాని భక్తులు రంభ తవిటినాయుడు, బంగా రాజు ,శివ, రమేష్,వెంకటరమణ, సింహాచలం, కొల్లి గౌరునాయుడు, శ్రీహరి, యాదగిరి, శ్రీను, కార్తీక్, రాజు, కృష్ణ, భాస్కరరావు, మోహన చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తల్లి దండ్రులు బహు పరాక్

**– ఎస్ఐ అమ్మన్నరావు**





**సీతంపేట సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** ఆశ్రమ పాఠశాలలకు పరిమిత మైన బాలబాలికలు దసరా సెలవులకు తమ స్వగ్రామాలకు వెళ్లడంతో స్వేచ్ఛగా సరదాగా గడపాలని పిల్లల్లో ఉండడం సహజం. ఐయితే బుధవారం ఏజెన్సీలోని అచ్చబ గ్రామంలో సరదాగా స్నానం చేద్దామని వెళ్లిన కొండగొర్రి మౌనిక, (12)పాలక అంజలి (11)లలు దగ్గర లో గల నేటికుంటలో పడి మృత్యు వాత పడ్డారు. వీరిరువు రు ముత్యాలు ఆశ్రమ పాఠశాలలో చదువు చున్నారు. దసరా సెలవులకు ఇంటికి వచ్చి న తమ పిల్లలు విగత జీవులుగా మారడం తల్లి దండ్రులు జీర్ణించుకో లేక పోతున్నారు. దీనిపై సీతంపేట ఎస్ ఐ అమ్మన్నరావు స్పందిస్తూ ఏజెన్సీ లో ముమ్మరంగా వర్షాలు పడుతున్నాయని గెడ్డలు, వాగులు, జలపాతాలు నీటితో నిండి ఉంటాయాన్నారు. తమ పిల్లలు పట్ల తల్లిదండ్రులు అప్రమత్తం గా ఉండాలన్నారు. అలాగే ఉపాధి హామీ పదంలో తవ్విని గుంటలు, చెరువులు ఊ బితో ఉంటాయని అటువంటి చోటుకు వెళ్లకుండా తల్లి దండ్రులు బాధ్యతగా మెలగా లన్నారు. పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండదని, ట్రావిక్ నిబంధనలు తెలియవు కాబట్టి పిల్లలకు టూ వీలర్స్ ఇవ్వొద్దని ఎస్ఐ అమ్మన్న రావు స్పష్టం చేశారు. అలాగే తాము చదువుకున్న ఆశ్రమాల్లో ఆట పాటలు ఉండవు. పీడీలు ఉన్నా ఆడించరన్న అపవాదు లేక పోలేదు. గతంలో డ్రిల్ల్ పీరియడ్ ఉండేది.అలాగే గతం లో ప్రతీ శనివారం ఆనంద్ లహరి కార్యక్రమం ఉండేది. డిజే సౌండ్స్ తో పిల్లలు సరదాగా గడిపేవారు. పాఠశాలలో సరదా కాలక్షేపం లేక సెలవులకు ఇంటికి వెళితే అచ్చబ సంఘటనలు జరగడం దురదృష్ట కరమే. ఇప్పటికి కొన్ని ఆశ్రమ లో పిల్లలే సొంతంగా నెట్ గుడ్డ తో చిన్నపాటి బాలుతో వాలీ బాల్ అడు కుంటారు. చదువుతో పాటు క్రీడలు ముఖ్యమంటారు. మరి అధికారులు ఆవైపుగా దృష్టి సారించి చదువుతో పాటు క్రీడలపైన స్పందించాల్సిన అవసరం ఉంది.

# త్రిసభ్య కమిటీ విచారణలో నిజనిర్ధారణ ఎర్రయ్య కుటుంబానికి భరోసా



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** కొన్ని నెలల క్రితం వేటకి వెళ్లి సముద్రంలో గల్లంతయిన పూడిమడక గ్రామానికి చెందిన చోడపల్లి ఎర్రయ్య మిస్సింగ్ కేసు పై మంగళవారం త్రిసభ్య కమిటీ విచారణ జరిగింది తాసిల్దార్ జి సత్యనారాయణ సిఐ నమ్మ గణేష్ ఆధ్వర్యంలో సచివాలయంలో విచారణ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఎర్రయ్య మరణించినట్టు స్పష్టంగా తెలిపారు కమిటీ గ్రామస్తులు వాగ్మాలను రికార్డు చేసి ఎర్రయ్య చనిపోయినట్లు నిర్ధర్నించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారి విజయ్ మాట్లాడుతూ డెత్ సర్టిఫికెట్ అందరి వెంటనే ప్రభుత్వం తరఫున అవసరమైన పరిహారం ఎర్రయ్య కుటుంబానికి అందిస్తామని తెలిపారు ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాం అని స్పష్టం చేశారు ఈ విచారణలో పంచాయతీ కార్యదర్శి సరస్వతి విఆర్‌ఓ అప్పలరాజు ఎర్రయ్య తల్లి మాయావతి గ్రామం మత్స్యకార నాయకులు మెరుగు ప్రవీణ్ కుమార్ యజ్జాల శ్రీరామ్ వాసుపల్లి అప్పారావు ధోని ఎర్రయ్య మెరుగు మూలరాజు మెరుగు నూకరాజు ఇర్రిపల్లి కోదండ తదితరులు పాల్గొన్నారు.

# పాల రైతు ల సమస్యల పరిష్కారానికి 24న చలో విశాఖ డైరీ జయప్రదం చేయండి



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పాల రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని ఏ.పీ. రైతు సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న చలో విశాఖ డైరీ కార్యక్రమానికి పాల రైతులందరూ హాజరుకావాలని ఏ.పీ. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, సి.ఐ.టి.యు.నాయకులు ఆర్ రాము కే సోమునాయుడు అచ్చుతాపురం మండలంలో మడుతూరు చీములపల్లి భోగాపురం అప్పన్నపాలెం కొండకర్ల గ్రామాలలో ఉన్న రైతులను కలిసి కరపత్రాలను ఇచ్చి, గోడపత్రిక ను ఆవిష్కరించి ఈనెల అనగా 24 సెప్టెంబర్ 2025 బుధవారం జరుగు చలో విశాఖ డైరీ కార్యక్రమానికి పాల రైతులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పాల రైతుల కృషి వలన విశాఖ డైరీ ఇప్పటివరకు అభ్జివృద్ధి పదంలో నడిచిందని, వందల కోట్ల రూపాయలను అర్జించిందని, ఇతర పాల డైరీలను తట్టుకొని నిలబడిందని అన్నారు. కానీ ఈ మధ్యకాలంలో పాలకవర్గంలో అవినీతి విపరీతంగా పెరగడం వలన డైరీ చైర్మన్ తో సహా తమ స్వార్థ ప్రయోజనాల కోసం విశాఖ డైరీ ని వాడుకుంటూ రైతులను నష్టాలు పాలు చేస్తున్నారని ఆరోపించారు. బయట మార్కెట్లో విశాఖ డైరీ ఉత్పత్తులకు ఎక్కువ ధర చెల్లించి ప్రజలకు ప్రజలు కోరుకుంటున్నారని, అయినప్పటికీ పాల రైతులకు మాత్రం తక్కువ ధరను చెల్లిస్తున్నారని, దీనివలన పాల రైతులు ఆర్థికంగా నష్టపోతు తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం విశాఖ డైరీ అవినీతిపై వేసిన హౌస్ కమిటీ విచారణ పూర్తి చేసి దోషులను ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించి డైరీ ఆస్తులను మరియు పాల రైతులను కాపాడాలని, పాల సేకరణ ధర లీటర్ కు పది రూపాయలు పెంచాలని, ప్రతి మూడు నెలలకు బోనస్ ఇవ్వాలని, చనిపోయిన రైతు కుటుంబానికి పరిహారం ఇవ్వాలని, పశువులకు ఉచిత భీమా, మందుల, దాణా 75% రాయితీతో ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల అనగా 24 సెప్టెంబర్ 2025 బుధవారం చలో విశాఖ డైరీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రమణ శ్రీను వర బాబు గిరి సంజీవ్ ఈ కార్యక్రమంలో పాల రైతులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం ఎస్ ఈ జడ్, బ్రాండ్ఎక్స్, ఫార్మా పరిశ్రమల కార్మికులకు 20 శాతం బోనస్ చెల్లించాలి సీఐటీయూ




**అచ్చుతాపురం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** దసరా, దీపావళి పండుగలు వస్తున్నాయి ఈ పండుగలలో కార్మికులందరికీ 20 శాతం బోనస్సు అక్టోబర్ నెల జీతంతో కలిపి ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోమనాయుడుకోరారు బోనస్ అనేది కార్మికులకు బకాయి పడ్డ వేతనమని యాజమాన్యాల ఇష్ట ఇష్టాలను బట్టి చెల్లించేది కాదని యాజమాన్యాలు బోనస్ ఇవ్వని చోట గతంలో అనేక పోరాటాలు చేసి బోనస్ సాధించుకున్నారని పోరాడితే, అడిగితే తప్ప ఎస్ ఈ జెడ్ , బ్రాండ్ఎక్స్ ,ఫార్మా పరిశ్రమల్లో బోనస్ చెల్లించడం లేదు లేబర్ అధికారులు జోక్యం చేసుకొని చట్ట ప్రకారం బోనస్ అమలయ్యే విధంగా చూడాలి. బోనస్సు బిక్ష కాదు మన హక్కు పేమెంట్ ఆఫ్ బోనస్ యాక్ట్ 1965 లో వచ్చింది మేనేజ్మెంట్ కార్మికులు జీతంతో పాటు అదనంగా ఇచ్చే నగదు చెల్లించే బోనస్సు అన్ని పరిశ్రమల్లో ఎస్ ఈ జెడ్, బ్రాండిక్స్ ,ఫార్మా పరిశ్రమల్లో 20% బోనస్సు కచ్చితంగా చెల్లించాలి ,అధిష్టాన్ విశాఖ ఆపేరల్స్ లో అరగంట సమయం పెంచి మహిళా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు పెంచిన అరగంట సమయం వెంటనే రద్దు చేయాలని సిఐటియూ డిమాండ్ చేస్తున్నది.

# ఎం 92, ఎం 96 క్యూడీ మినీ ఎల్ఈడీ ఏఐ టీవీలను తీసుకువచ్చిన హైయర్ ఇండియా

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** వరుసగా 16 ఏళ్లు నంబర్ వన్ గ్లోబల్ హోమ్ అప్లయన్సెస్ బ్రాండ్ గా ఉన్నటువంటి హైయర్ అప్లయెన్సెస్ ఇండియా తాజాగా ఎం 92, ఎం 96 క్యూడీ మినీ ఎల్ఈడీ ఏఐ టీవీల ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు హైయర్ అప్లయెన్సెస్ ఇండియా అధ్యక్షుడు ఎన్.ఎస్. సతీష్ తెలిపారు. ఇప్పటికే ఎన్నో ఉత్పత్తుల ద్వారా భారతీయ వినియోగదారులకు అద్భుతమైన సేవలందిస్తోన్న హైయర్ ఇండియా ఇప్పుడు ఈ దసరా సీజన్ కోసం తన ప్రీమియం ఎం 92, ఎం 96 క్యూడీ మినీ ఎల్ఈడీ ఏఐ టీవీల ను ప్రారంభించిందన్నారు. దీనిద్వారా హోమ్ ఎంటర్ టైన్ మెంట్ లో సరికొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పనుందని, ఇక ఇందులో ఉన్న ఫీచర్స్ విషయానికి వస్తే... లేటెస్ట్ ఏఐ అల్ట్రా సెన్స్ ప్రాసెసర్, డాల్బీ విజన్ ఐక్యూ, క్యూడీ మినీ ఎల్ఈడి టెక్నాలజీ ఉందన్నారు. అంతేకాకుండా కెఈఎఫ్ ద్వారా సౌండ్‌తో పాటు ఇండస్ట్రీలో టాప్ పొజిషన్ లో ఉన్న శక్తివంతమైన 6.2.2 ఛానల్ స్పీకర్ సిస్టమ్ ఉందన్నారు. అంతేకాకుండా ప్రీమియం ఆడియో కోసం డాల్బీ అట్మోస్‌తో ఆధారితమైన ఎం 92 మరియు ఎం 96 సిరీస్ ఉండడం వల్ల... దేశవ్యాప్తంగా స్మార్ట్ టీవీ అనే పదానికి సరికొత్త అర్థాన్ని ఇచ్చినట్లు అవుతుంది. దీంతోపాటు ఇందులో కన్పించే స్పష్టమైన విజువల్స్‌ను అద్భుతమైన సౌండ్ తో సజావుగా మిళితం చేస్తాయన్నారు. సినిమాటిక్ విజువల్స్, సూపర్బ్ ఆడియో మరియు తెలివైన పనితీరును కోరుకునే వివేకవంతమైన వీక్షకుల కోసం ఇది రూపొందించబడిందని తెలిపారు.




# పీ -ఫోర్ సర్వే పై సచివాలయ సిబ్బందికి శిక్షణ



**దేవరాపల్లి, సెప్టెంబరు 23, మేజర్‌న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం పీ -ఫోర్ సర్వే పై ఎంపీడీవో ఎం. వి. సువర్ణరాజు ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలను తెలియజేశారు. బంగారు తల్లి కుటుంబాల అర్హులు వివరాలను యాప్ లో ఎలా అప్లోడ్ చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి జి. లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు ,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడివాడ ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడుకు ప్రశంసా పత్రం




**రావికమతం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ సంస్థ డైరెక్టర్ వినీత్ సింగల్ రావికమతం మండలం మేడివాడ హైస్కూల్ చెందిన బి.మహాలక్ష్మి నాయుడుకు ప్రశంసా పత్రం అందజేశారు. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ శాఖలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ డిజబులిటీస్ విభాగం ఆంధ్ర యూనివర్సిటీ సంయుక్తంగా మంగళవారం దివ్యాంగుల సాధికారతపై భారీ స్థాయిలో సెమినార్ నిర్వహించింది. దివ్యాంగులు దివ్యాంగు విద్యార్థులు, ప్రత్యేక ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో దివ్యాంగుల సాధికారతకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు, కృత్రిమ అవయవాలు, వివిధ రకాల దివ్యాంగులకు ఉపకరణాలు తదితర వివరాలు తెలియజేశారు అనంతరం మేడివాడ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు బి మహాలక్ష్మి నాయుడు, భవిత కేంద్ర ఉపాధ్యాయుడు జగన్నాథ నాయుడు గత కొంతకాలంగా వికలాంగుల సాధికారతకు శ్రమిస్తున్న వైనం తెలుసుకొని ప్రత్యేక ప్రశంస పత్రాలు అందజేశారు.

## పీ -ఫోర్ సర్వే పై సచివాలయ సిబ్బందికి శిక్షణ



మునగపాక, సెప్టెంబరు 23, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం పీ – ఫోర్ సర్వే పై ఎంపీడీవో. ఎం ఉషారాణి ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలను తెలియజేశారు. బంగారు తల్లి కుటుంబాల అర్హులు వివరాలను యాప్ లో ఎలా అప్లోడ్ చేయాలో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి ప్రసాద్, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు,పంచాయతీ కార్యదర్శులు ,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ ఘటాలు, సారె ఊరేగింపు



అచ్యుతాపురం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: మండలంలో ఎం జగన్నాధపురం గ్రామంలో ఏనుగు కొండపై కొలువున్న దుర్గమ్మ అమ్మవారి ఘటాలు, సారె ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. గరగలు పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, స్వీట్లు మొదలైనవి మహిళలు తలపై పెట్టుకొని దుర్గాదేవి భక్తి గీతాలు ఆలపిస్తూ మంగళ వాయిద్యాలు కోలాట ప్రదర్శనలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి విమర్పించారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భవానీ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఐటిఐ అప్రెంటిస్ కోసం దరఖాస్తు ఆహ్వానం

అనకాపల్లి ప్రతినిధి ,సెప్టెంబర్ 23 ,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా సంస్థలో ఐటిఐ చదివిన వారి కోసం అప్రెంటిస్ శిక్షణ నిమిత్తం దరఖాస్తులను కోరుతోంది .ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులు సెప్టెంబర్ 25వ తేదీ నుండి అక్టోబర్ 12వ తేదీ వరకు ఏపీఎస్ఆర్టీసీ అప్రెంటిస్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని విజయనగరం జోనల్ ట్రైనింగ్ కేంద్రం నిర్వాహకులు ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు విజయనగరం జోన్ పరిధిలోగల 9 జిల్లాల అభ్యర్థులు ఆయా జిల్లాల్లో గల ప్రజా రవాణా సంస్థ జిల్లా అధికారి వారి కార్యాలయంలో కానీ గవర్నమెంట్ ఐటిఐ అప్రెంటిస్ అడ్వైజర్ కార్యాలయంలో కానీ పూర్తి వివరాలు తెలుసుకొని దరఖాస్తు చేయాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు వారి జిల్లాలో ఖాళీలు లేకపోతే పక్క జిల్లాల్లో చేస్తామని అనుమతి పత్రాన్ని కూడా ఇచ్చినట్లయితే అర్హులైన వారికి అప్రెంటిస్ శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. అప్రెంటిస్ కొరకు ప్రధానంగా డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, డ్రాఫ్స్ మెన్ ట్ సివిల్, సీట్ మెటల్, పెయింటర్, వెల్డర్ తదితర ట్రేడు ల్లో ఉత్తీర్ణత పొంది అప్రెంటిస్ శిక్షణ కొరకు ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేయాలని అన్నారు. గతంలో అప్రెంటిస్ చేసిన వారు వీటికి అనర్హులని తెలిపారు. అర్హులు ఎంపిక విజయనగరం జోనల్ ట్రైనింగ్ కేంద్రంలో జరగనుందని దీనికోసం అభ్యర్థులు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు .మరిన్ని వివరాలకు విజయనగరం జోనల్ ట్రైనింగ్ కేంద్రం ఫోన్ నెంబర్ 08922294906కు కార్యాలయం పనిచేస్తున్న సమయంలో వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యల

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మైదాన ప్రాంత గిరిజనులు



దేవరాపల్లి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: మాడుగుల నియోజవర్గంలోని మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులను నాన్ షెడ్యూల్ ఏరియాలో చేర్చి గిరిజనులకు న్యాయం చేయాలని మాడుగుల నియోజవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే బండారు శాసనసభలో మాట్లాడుతూ మైదానం ప్రాంతం నాన్ షెడ్యూల్ ఏరియాలో లేకపోవడం వలన గిరిజనులకు ఐటీడీఏ, ప్రభుత్వం నుంచి ఏ పథకాలు ఏవి వర్తించడం లేదన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు వర్తించే అన్ని పథకాలు నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న గిరిజనులకు కూడా వర్తింపజేయాలన్నారు. మైదాన ప్రాంత గిరిజన సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల తామరబ్బ పంచాయితీ గిరిజనులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన సమస్యలు కృషి చేసిన మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుకి అభినందనలు తెలిపారు. ఈ మేరకు గిరిజనులు మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తామరబ్బ గిరిజన పంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు, గ్రామ కార్యదర్శి మొసలి తమ్మయ్య, బూత్ కన్వీనర్ శెట్టి అప్పలకొండ, డెబ్బరి రాజుబాబు బూత్ కో కన్వీనర్, గ్రామ కార్యదర్శి ఉబేటి రాజు, జుత్తాడ అప్పలకొండ, మొసలి గౌరీ, దురియ సత్యం, టిడిపి నాయకులు మొసలి పైడి రాజు, గిరిజన ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

– పశుసంవర్ధక శాఖ ఏడిఏ దినేష్ కుమార్



దేవరాపల్లి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్: రైతులందరూ పశువులకు వేసే గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కె. కోటపాడు పశుసంవర్ధక శాఖ ఏడిఏ దినేష్ కుమార్ అన్నారు. మంగళవారం దేవరాపల్లి మండలంలోని ఎండపల్లి పాలెం, చిననందిపల్లి, మామిడిపల్లి గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండపల్లి పాలెం గ్రామంలో జరిగిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సీజన్లో పశువుల జాగ్రత్త పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం ఎం. అలమండ లోని పశు వైద్య కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో జరిగే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగేటట్లు చూడాలని అలమండ పశువైద్యాధికారిణి కే హెచ్ పి మంజ షారాణిని ఆదేశించారు. మామిడిపల్లి గ్రామంలో వైద్యాధికారిని ప్రియాంక ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ఉన్నారు.

## షుగర్ పేషెంట్ కు ఆర్థిక సహాయం



మునగపాక, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన పెంటకోట మహేష్ కొంతకాలంగా షుగర్ వ్యాధి ఎక్కువ అవడంతో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ కు ఈ సందర్భంగా ఆడారి దానకర్ణ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే మెయిన్ రోడ్ జంక్షన్ లో తన సొంత నిధులతో స్పీడ్ బ్రేకర్లను కూడా ఏర్పాటు, కరోనా సమయంలో ఆడారి దానకర్ణ గ్రామంలో ఉన్న ప్రజలకు కాయగూరలు గుడ్లు పంపిణీ చేశారని తెలిపారు,మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం చేతుల మీదుగా మహేష్ కు అందజేశారు

## నర్సీపట్నం రూరల్ పరిధిలో డ్రోన్ సహాయంతో పటిష్ట నిఘా



నర్సీపట్నం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్: జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ సి.ఐ రేవతమ్మ , ఎస్.ఐ రాజారావు మరియు సిబ్బంది నర్సీపట్నం సర్కిల్ పరిధిలో గల నెల్లిమెట్ల, గబ్బాడ, రావణాపల్లి, ఏటి గైయిరం పేట శివారు ప్రాంతాల్లో డ్రోన్ సహాయంతో పర్యవేక్షించడం జరిగింది. ఈ డ్రోన్ సహాయంతో అసాంఘిక కార్యక్రమాలు జరిగే నిర్మానుష్య ప్రాంతాలలో పెంచడం జరిగింది . డౌనూరు చెక్ పోస్ట్‌లి పరిసర ప్రాంతాల్లో గంజాయి రవాణా చేసే ప్రత్యామ్నాయ మార్గాల్లో డ్రోన్ సహాయంతో తనిఖీలు చేపట్టడం జరిగింది. అదే చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు చేయడం జరిగింది అని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



అచ్యుతాపురం, సెప్టెంబర్23, మేజర్‌న్యూస్: అచ్యుతాపురం ఆర్అండ్ బి రోడ్డు విస్తీర్ణంలో భాగంగా నేడు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ రాజశేఖర్,ఏఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అచ్యుతాపురం సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే కె.వి లైన్లు మార్చడం వలన గొర్ల ధర్మవరం, మెట్ట ధర్మవరం, వెదురువాడ, లంక ధర్మవరం, మార్టూరు రోడ్డు, సాయి ప్రియ లేఅవుట్, ఆర్ ఆర్ కాలనీ, వెంకటాపురం జంక్షన్, దెబ్బపాలెం, జగనన్న కోనలి, వెనయ్యపేట, చోడపల్లి, రామన్నపాలెం, కొత్తూరు మోసయ్యపేట, భోగాపురం రోడ్,ఎస్సి బిఎల్ కాలనీ,ఎలమంచిలి రోడ్డు,గాజువాక రోడ్డు, అనకాపల్లి రోడ్డు, పూడిమడక రోడ్డు గల ప్రాంతాలకు బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,విద్యుత్ అంతరాయంకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

సూర్య
బుధవారం 24 సెప్టెంబర్ 2025

# నక్కపల్లి కు స్టీల్ ప్లాంట్ రాకతో కూటమినాయకులకు పాలాభిషేకం

**నక్కపల్లి, సెప్టెంబర్ 23, మేజర్న్యూస్:** నక్కపల్లి కు స్టీల్ ప్లాంట్ రాకతో కూటమినాయకులు ప్రధాని నరేంద్ర మోడీ , సిఎం.చంద్రబాబు నాయుడు , డిప్యూటి సిఎం.పవన్ కళ్యాణ్ , హోం మంత్రిఅనితమ్మ ,అనకాపల్లి ఎం.పి. సీఎం రమేష్ ల చిత్ర పటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం చేసారు. నక్కపల్లి మండలంలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నక్కపల్లి మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు లు మట్లాడుథూ ఈనెల 27వ తారీఖున నక్కపల్లిలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలందరూ పాల్గొని స్టీల్ ప్లాంట్ తెచ్చిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలని చెప్పారు. ఈ స్టీల్ ప్లాంట్ రావడం వల్ల సుమారుగా 70 వేల మందికి ఉపాధి కలుగుతుందని , పాయకరావుపేట నియోజకవర్గం మరో విశాఖపట్నం కానుందని అభిప్రాయపడ్డారు. భూములు ఇచ్చిన రైతులకి ఆర్ఆర్ కార్డులు ఇవ్వాలని, లోకల్ వాళ్లకే ఉద్యోగాలు వచ్చేలాగా కృషి చేస్తామని పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ పాల్గొన్నారు.



# కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయురాలు కృష్ణకుమారికి జాతీయ అవార్డుకు ఎంపిక

**దుంబ్రిగుడ, సెప్టెంబర్ 23, మేజర్న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కస్తూరిబా గాంధీ పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న కమ్మిడి. కృష్ణకుమారికి ప్రతిష్టాత్మక నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 కు ఎంపికయ్యారు. ఈ అవార్డును శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25న హైదరాబాద్ లక్డి కపుల్ లోని భాస్కర ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. శారద ఎడ్యుకేషన్స్ సొసైటీ ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా అత్యుత్తమ బోధన పద్ధతులు సృజనాత్మక ఆవిష్కరణలు, విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను గుర్తించి ఈ అవార్డును అందజేస్తుంది. ఈ ఏడాది ఎంపికైన వారిలో కమ్మిడి కృష్ణకుమారి కూడా ఒకరు కావడం అల్లూరి జిల్లా ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. కృష్ణకుమారి ఇంగ్లీష్ భాష పట్ల విద్యార్థుల్లో ఆసక్తి కలిగించేందుకు ప్రత్యేకమైన బోధన పద్ధతులను అభివృద్ధి చేశారు. అంతేకాకుండా ఆమె విధుల విషయంలో ఖచ్చితమైన సమయపాలన ఆమె పాటిస్తుంది. ఆమెకు వచ్చే వేతనలలో ఎంతో కొంత పేదవారి కోసం, తల్లితండ్రులు లేని అనాధ పిల్లల కోసం, వృద్ధుల కోసం అనేక సేవలు ఆమె అందిస్తుంది. విద్యార్థులలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన శక్తి పెంపొందించడంలో ఆమె కృషి ప్రశంసనీయం. ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రముఖ నాయకులు, ఆయా సంస్థ ప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామాలలో టిడిపి సమావేశాలు నిర్వహించాలి

**: పెంటకోట విజయ్**



**మునగపాక, సెప్టెంబర్ 23, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మలాడ, ఒంపోలు, అరబుపాలం పంచాయతీ ల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల మీద ప్రతి గ్రామంలో గ్రామ శాఖ మీటింగ్లు నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు,క్లస్టర్ ఇంచార్జిలు ఉల్లింగల గోవిందా సబ్బి శ్రీనివాసరావు మద్దాల కృష్ణ ఆడారి జగన్నాథరావు తెలుగు యువత నాయకులు వుల్లింగుల సంతోష్ గ్రామ శాఖ అధ్యక్షులు మొల్లేటి నారాయణరావు దొడ్డి కృష్ణ రౌతు నాగప్పారావు ఆడారి శ్రీనివాసరావు ఆడారి జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు .

# మహిళల ఆరోగ్యం.. కుటుంబ జీవనశైలికి దోహదం

**- స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి**

**- దేవుళ్ళ రూపంలో కనిపించే ప్రత్యక్ష దైవాలు వైద్యులు**

**: చింతపల్లి జెడ్ పీ టీ సీ సభ్యుడు బాలయ్య**



**చింతపల్లి, సెప్టెంబర్ 23, మేజర్న్యూస్:** మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచు కొని కేంద్రంలోని కూటమి ప్రభు త్వం నూతనంగా ప్రవేశపెట్టిన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభి యాన్" కార్య క్రమాన్ని మహి ళలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి జెడ్ పీ టీ సీ సభ్యు డు పోతురాజు బాలయ్య అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించు కొని, ఈ నెల17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పక్షోత్సవాలను నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలి సిందే. ఈ కార్యక్రమంలో భాగం గా మంగళ వారం స్థానిక ఏరి యా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెండెంట్ ఆధ్వర్యం లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ( ఎస్ ఎన్ ఎస్ పి ఏ) ప్రత్యేక వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య,. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డి సి హెచ్ ఎస్), స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి పార్టీలకు చెందిన నాయకుల తో కలసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి పార్టీలకు చెందిన నాయకు లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అదే క్రమంలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం పై కూడా వైద్యాధికారులు, సిబ్బందితో టీబీ అంతం మన పంతం అనే నినాదాన్ని అను సరించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి గా హాజరైన జడ్పిటిసి సభ్య డు బాలయ్య మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు మహిళల ఆరోగ్య సమస్య లను దృష్టిలో ఉంచుకొని స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వంటి ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహిస్తుందన్నారు. మహిళ ల కొరకు ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన ఈ ప్రత్యేక వైద్య శిబిరా లలో మహిళలు తమ ఆరోగ్య సమస్యలను, వైద్యాధికారుల దృష్టికి తీసుకు వచ్చి ఆరోగ్య సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం ఈ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. మహిళలు ఆరోగ్యం. ఆ కుటుంబాల జీవనశైలి సాఫీగా సాగేందుకు దోహదపడుతుందన్నారు. కనిపించని దైవాలు దేవుళ్ళు అయితే ప్రత్యక్షంగా కనిపించే దైవాలు వైద్యాధికారులని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వైద్యాధికారుల సేవలు



వెలకట్టలేనివనే విషయాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్య క్రమం లో డిసిహెచ్ఎస్, స్థానిక ఏరి యా ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ నీలవేణి మాట్లా డుతూ "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" వంటి కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరాల్లో వివిధ రకాల అనారోగ్య పరిస్థితులపై మహిళలు అవగాహన పెంచు కోవాలని ఆమె సూచించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో గర్భాశయ సమస్యలు,అధిక రక్తపోటు, మధుమేహం, ఇతర ఆరోగ్య పరీక్షలు, గర్భిణీ ల నమోదు, వ్యాధి నిరోధక టీకాల సేవలు, హిమోగ్లోబిన్ పరీక్షలు, క్షయ వ్యాధి నిర్ధారణ కోసం కఫం నమూనాల సేక రణ మరియు అందుకు సంబంధించిన వైద్య పరీక్షలు, పోషకాహారం మరియు ఆరోగ్య కరమైన జీవనశైలి తదితర అలవాట్ల పై మహిళలకు ఈ సందర్భంగా ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జల్లి హలియా రాణి, కవడం ఈశ్వరరావు, కూటమి నాయకులు రీమల ఆనంద రావు తదితరులు మాట్లా డారు. ఈ వైద్య శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ వాసవి, మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ సాహితీ,, స్థానిక చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రభావతి, డెంటిస్ట్ డాక్టర్ చంద్ర శేఖర్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ రమేష్, డాక్టర్ లావణ్య, డాక్టర్ రుక్మిణి, ఈ ఎన్ టి వైద్య నిపుణురాలు డాక్టర్ చందన, ఫిజియోథెరపీ డాక్టర్ సరోజినీ, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి., హెడ్ నర్సులు రవణమ్మ సరోజినీ, వెంకట రత్నం, సీతమ్మ,, కూటమి నాయకులు మంగ్లు, షేక్ ఖాసిం వలీ, అప్పారావు, ఏనుగుల సత్యనారాయణ, చింతపల్లి, గూడెం కొత్త వీధి మండల టీబీ సూపర్వైజర్లు అశోక్ కుమార్, ప్రసాద్, ఎస్ టి ఎల్ ఎస్ ఏ వి ఏ వెంకట రావు తో పాటు వైద్య సిబ్బం ది, అధిక సంఖ్యలో మహి ళలు, గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన

**- 151 మందికి వైద్య పరీక్షలు**

**దేవరాపల్లి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్యపేట గ్రామంలో మహిళా ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వస్తి నారి స్వసక్తి అభియాన్ మెడికల్ ప్రోగ్రాం ను మండలంలోని నాగయ్యపేట దేవరాపల్లి పిహెచ్సి వైద్యాధికారి వనజ, ఆయుష్ వైద్యాధికారి గ్రీష్మ 151 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇందులో గర్భిణీలకు, కిషోర్ బాలికలకు ఆరోగ్యాన్ని పరిశీలించారు. గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, మధుమేహం, గర్భాశయం క్యాన్సర్ వంటి సమస్యలకు తగిన వైద్య సలహాలు చికిత్సలు అందించారు. రక్తహీనత, సికిల్ సెల్ అనీమియా, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. అదేవిధంగా పోషకాహారం పై అవగాహన, ఆయుర్వేద వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో



సి హెచ్ ఓ ఎం. ఆనంద్, సూపర్వైజర్ జి. కె పుష్పరాజు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యలక.

## "కిడారి-సివేరి"లకు ఘన నివాళులు

**- రైట్ అప్,నివాళులర్పిస్తున్న టిడిపి శ్రేణులు**



**అరకులోయ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆదివాసీల ముద్దు బిడ్డలు, స్వర్గీయ మాజీ శాసనసభ్యులు కిడారి. సర్వేశ్వరరావు,సివేరి సోమలకు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గిరిజన ప్రజా ప్రతినిధులు,బంధువులు మంగళవారం ఘన నివాళులర్పించారు.ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న మాజీ శాసనసభ్యులు మావోయిస్టుల తూటాలకు బలయ్యారు.అరకులోయ నియోజకవర్గం పరిధిలోని డుంబ్రిగుడ మండల కేంద్రానికి సమీపంలో గల లివిటిపుట్టు గ్రామ ప్రధాన రహదారిలో కిడారి.సర్వేశ్వరరావు,సివేరి. సోమలను మావోయిస్టులు తుపాకులతో కాల్చి చంపిన విషయం పాఠకులకు తెలిసిందే.ఆనాటి నుంచి ప్రజాదరణ పొందిన ఈ గిరిజన నాయకులకు ప్రతి సంవత్సరం టిడిపి శ్రేణులు,బంధువులు నివాళులర్పిస్తూ వారి సేవలను స్మరించుకుంటున్నారు.ఈ ఏడాది మృతులు సర్వేశ్వరరావు,సోమల ఘాట్ల వద్ద నాయకులు,కార్యకర్తలు, బంధువర్గం,గిరిజనులు చేరుకొని ఆ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునికి వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి.అబ్రహాం, పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి.ఈశ్వరి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో.సాయిరాం,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ అప్పారావు,మాజీ జిసిసి చైర్మన్ శెట్టి.లక్ష్మణుడు, అనంతగిరి జెడ్పిటిసి దీసరి.గంగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు బాకూరి.వెంకటరమణరాజు, పాంగి.పాండురంగస్వామి,షేక్ అబ్దుల్ రెహమాన్, కూన.రమేష్,పొద్దు.అమ్మన్న, శెట్టి.బాబురావు,బొరి బొరి. లక్ష్మి,ద్రౌపతి,చెడ్డ.లక్ష్మి,సురేష్, ఎంపీటీసీలు,పంచాయతీ సర్పంచులు,వార్డు మెంబర్లు, కార్యకర్తలు,అభిమానులు, గిరిజనులు,బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టైలిష్‌గా వోల్వో ఈఎక్స్30

**- రూ.39,99,000 ధరతో ప్రీ రిజర్వ్ చేసుకోండి..**

**- ఈ ఆఫర్ అక్టోబర్ 19 వరకు మాత్రమే**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఎంతో మంది ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వోల్వో ఈఎక్స్30 కారు ధరను వోల్వో కార్ ఇండియా అధికారికంగా ప్రకటించింది. స్టైలిష్ ఎలక్ట్రిక్ కార్‌గా పేరుగాంచిన ఈఎక్స్30 ఇప్పుడు లగ్జరీ ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత సులభతరం చేస్తూ.. ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధరను రూ.41,00,000గా నిర్ణయించింది. అయితే, ఈ పండుగ సీజన్ సందర్భంగా వోల్వో కార్ ఇండియా, దాని డీలర్లు ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తున్నారు. అక్టోబర్ 19, 2025 లోపు ప్రీ-రిజర్వ్ చేసుకున్న వారికి ఈ కారును కేవలం రూ.39,99,000 ప్రత్యేక ధరకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా వోల్వో కార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి మల్హోత్రా మాట్లాడుతూ ఈ కార్ ఐదు రంగుల్లో లభిస్తుందని తెలిపారు. డెలివరీలు నవంబర్ 2025 మొదటి వారం నుంచి ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. ఇది హొసకోటె (బెంగళూరు)లోని వోల్వో కార్ల ప్లాంట్‌లో లోకల్ అసెంబుల్ అవుతున్న మూడవ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) మోడల్‌గా నిలిచిందన్నారు. ప్రతి ఈఎక్స్30తో పాటు 11-కేడబ్ల్యు చార్జర్ ను స్టాండర్డ్ ఆఫర్‌గా అందిస్తున్నామని పేర్కొన్నారు.

## దేవీ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు భాగంగా మంగళవారం అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంల అమ్మవారు భక్తులకు సరస్వతి దేవిగా చిన్నారులకు సామూహిక సరస్వతి దేవి పూజ సందర్భంగా పుస్తకాలు పంపిణీ చేశారు. రెండవ రోజు అమ్మవారు భక్తులకు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో



ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ జీవో నెంబర్ 51 తక్షణమే రద్దు చేయాలి

**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇచ్చిన జీవో నెంబర్ 51 తక్షణమే రద్దు చేయాలని గసభ సర్పంచ్ పాంగి. సునీత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవయుగ, ఆదాని బడ కార్పొరేట్ కంపెనీలకు



అల్లూరి సీతారామరాజు జిల్లాలో 30 కేంద్రాలలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఒప్పందలు చేసుకోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం జారీ చేసిన 51 జీవో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజన చట్టాలు, హక్కులను కాలరాస్తుందని దుయ్యబట్టారు. గత వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూటమి ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. వైసిపి ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం తేడా లేదని విమర్శించారు. గిరిజన ప్రాంతంలో ఉన్న భూములు, వనరులు సంపదను దోచుకుని పోతుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పిశాచట్టం, గ్రామ సభల అధికారులను తుంగలో త్రొక్కి ఏకపక్షంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినా అనుమతులు వెంటనే రద్దు చేయకపోతే తీవ్రంగా ప్రతిఘటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గసభ మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు మెంబర్ సత్యనారాయణ, రాజ్ కుమార్, గోపాల్, రాములమ్మ, మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు

## దసరా ఉత్సవాల్లో నిబంధనలు పాటించాల్సిందే

**: చింతపల్లి సి ఐ వినోద్ బాబు**



**చింతపల్లి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాలకు సంభందించి పోలీసుల సూచనలు తప్పకుండా పాటీంచా ల్సిందేనని చింతపల్లి సి ఐ ఎం వినోద్ బాబు అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్ధర్ ఆదేశాలు, స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా సూచనల మేరకు చింతపల్లి అన్న వరం పోలీస్ స్టేషన్ ల పరిధిలో దసరా ఉత్సవాల్లో పోలీసులు సూచించిన నిబంధనలను నిర్వా హకులు తప్పకుండా పాటించాల్సిం దేనని సూచించారు. ఈ మేరకు ఉత్సవాల్లో మండపాలు,పందిళ్లు, వేసు కునేందుకు స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ ల,అనుమతి తప్పనిసరి అన్నారు. మండపాల వద్ద డి జె వంటి అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్స్ ను అనుమతింప బడవన్నారు సాధారణ మైక్ మాత్ర మే ఉపయోగించాలని, అదికూడా అనుమతి పొందా లన్నారు. మండ పాల కారణం గా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడ కూడదని, రాత్రి 10 గంటల అనంతరం ఏ విధ మయిన అశ్లీల నృత్యాలు నిర్వహించరాద న్నారు. ఇతర మతాల ప్రజలకు వారి ప్రార్ధనా మందిరాలకు అసౌకర్యం కలగ కుండా చర్యలు చేపట్టాలన్నారు. శోభాయాత్ర సమయంలో మద్యం సేవించి దురుసుగా ప్రవర్తిం చడం గాని, వాహనా లు నడపడం గాని చేయ రాదన్నారు.ప్రజలు శాంతి యుత వాతావరణంలో దసరా పర్వ దినాన్ని నిర్వ హించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## సర్వేశ్వరరావు, సోమల ఆశయ సాధనకు కృషి చేద్దాం..



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యేలు కిడారి సర్వేశ్వరరావు, శివేరి సోమల ఆశయ సాధనకు కృషి చేద్దామని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం లివిటీ పుట్ గ్రామంలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే శివేరి సోమ ఏడవ వర్ధంతి సందర్భంగా టిడిపి శ్రేణులు ఘన నివాళులు అర్పించి కిడారి, సోమ అమర్ రహే జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేస్తూ స్మరించుకున్నారు. అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ నాయకుడు పాండురంగ స్వామి, టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి, పెదబయలు పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్, వై సర్పంచ్ మధు, టిడిపి నాయకులు లైకోన్, గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నర్సింగ్ విద్యార్థుల రాష్ట్ర సదస్సు ప్రారంభం

**- ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా రెండు రోజుల కార్యక్రమాలు**

**- నర్సింగ్ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం లక్ష్యం**

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా ది ట్రైన్డ్ నర్సస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(టి.ఎన్.ఏ.ఐ) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో 24, 25 తేదీల్లో రెండు రోజులపాటు నర్సింగ్ విద్యార్థుల ద్వైవార్షిక



రాష్ట్ర స్థాయి కాన్ఫరెన్స్- 2025ను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ మిడ్ వైఫ్ కౌన్సిల్ రిజిస్ట్రార్, టి.ఎన్.ఏ.ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ కె. సుశీల తెలిపారు. సోమవారం సాయంత్రం రామ్ నగర్ లోని ఒక హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాన్ఫరెన్స్ వివరాలను ఆమె వెల్లడించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా రెండు రోజులపాటు లెర్నింగ్ టుడే, లీడింగ్ టుమారో జర్నీ ఆఫ్ నర్సింగ్ స్టూడెంట్స్ అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో సామర్థ్యాలను వెలికితీసి, వారిలో నాయకత్వాన్ని ప్రోత్సంహించే విధంగా రెండు రోజుల కార్యక్రమాలు ఉంటాయన్నారు. నర్సింగ్ విద్యార్థుల జీవితాలో ఒక మరపురాని సందర్భంగా ఈ కార్యక్రమం నిలచిపోతుందన్నారు. సదస్సును ఎన్టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ హాజరవుతారన్నారు.

# పాతపట్నంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**- పరిశీలిస్తున్న టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు సిహెచ్ నరసింహులు**

**పాతపట్నం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పాతపట్నం లో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం నాడు పరిశీలించిన పశుసంవర్ధక శాఖ టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్లో గల 16 మండలాల్లో 1,37,000 టీకాలు పెద్ద పశువులకు, 17,125 టీకాలు దూడలకు మరియు అదే దూడలకు ఒక నెల తర్వాత బూ స్టర్ డోస్ వేయ నున్నట్లు చెప్పారు. డివిజన్లో 65 టీములు ఈ టీకాలు కార్యక్రమాన్ని ఈనెల 15వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్యాధి సోకిన పశువుల పాలు గాని, పాల ఉత్పత్తులుగాని ఎగుమతి చేసుకునే అవకాశం కోల్పోతాయని, అందువలన ఇది రాష్ట్ర ఆదాయానికి కొంతవరకు నష్టం కలిగిస్తుందని చెప్పారు. ప్రతి పశు పోషకుడు తప్పనిసరిగా ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా నాలుగు మాసాలు దాటిన దూడల నుండి అన్ని పశువులకు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు . ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, తద్వారా రైతు ఆర్థికంగా నష్టపోవడానికి వీలు కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఈ వ్యాధి నివారణ టీకాలు రెండుసార్లు ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు, సంచార పశు వైద్యుడు డాక్టర్ కిరణ్ సిబ్బంది ఒడిరి కుమారి, నారాయణ, మోహన్, తారకేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## కాపులప్పాడ గ్రామంలో పొలం పిలుస్తోంది



**భీమిలి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** మంగళవారం భీమిలి మండలం కాపులప్పాడ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి విజయ ప్రసాద్ , వ్యవసాయ అధికారి బి. శివ కోమలి వరిపొలాలను రైతులతో పాటు సందర్శించితిరి. ప్రస్తుతము వరి పొలాల్లో ఆకు ముడతతెగులు ఎక్కువగా ఉన్నట్లు గమనించితిరి. వరి పంట పిలక పిలక దశలో ఉన్నందున ఆకు ముడత తెగులు నివారణకు గాను ఒక ఒక ఎకరానికి అయితే క్లోరోపైరీఫాస్ 400 మిల్లీలీటర్లు మందును 300-400 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని, అదే ఆకు ముడత వరి పంట చిరు పొట్ట దశలో సోకితే ఒక ఎకరానికి 400 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ఎసెఫేట్ 400-500 గ్రాములు ను 300-400 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని భీమిలి %ూణూ% విజయ ప్రసాద్ తెలిపిరి . అంతేకాకుండా జింక్ లోపం పొలాల్లో ఎక్కువగా ఉన్నందున చిలేటెడ్ జింక్ ను నీటిలో కలిపి పిచికారి చేయించాలని తెలిపిరి. అలాగే 10 నుంచి 15 ఎకరాలు ఒకే దఫా పురుగు మందులు పిచికారీ చేయాల్సిన అవసరం వచ్చినప్పుడు డ్రోన్ ను ఉపయోగించి నట్లయితే సమయాన్ని ఆదా చేసుకోవచ్చని మరియు పురుగుమందులకు అయ్యే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చని తెలిపిరి. కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలమట పై పెట్టిన కేసు కొట్టేసిన కోర్టు



**కొత్తూరు, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పై వైసీపీ ప్రభుత్వం హయాంలో పెట్టిన కేసునుకొత్తూరు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు కొట్టివేసింది.2019 లో కొత్తూరు మండలం మాతల గ్రామంలో సియం డౌన్ డౌన్ నినాదాలు చేశారని కలమట వెంకటరమణ మూర్తి , మరియు రాష్ట్ర పార్టీ కార్యదర్శి కలమట సాగర్ తో సహా మరో 19 మంది పై పెట్టిన కేసు కోర్టు కొట్టివేసిందనితెలిపారు.

## సానిటరీ వర్కర్ల మిస్సింగ్ జీతాలపై ఆప్కాస్ ఎండికి వినతి పత్రం అందజేసిన సిటు నాయకులు



**గాజువాక, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జివిఎంసి లో పనిచేస్తున్న శానిటరీ వర్కర్ల మిస్సింగ్ జీతాలు సమస్యపై ఆప్కాస్ ఎం.డి కి వినతి పత్రం సమర్పించారు. జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టీ. నూకరాజు, గొలగాని అప్పారావు, నక్క నాగరాజు, శ్రావణ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ 2022 సం,. ఫిబ్రవరి నుండి 2025 జూలై వరకు 50 మంది కార్మికులకు జీతాలు మిస్ అయ్యాయి. కార్మికులు ఆవేదన సప్లమెంటరీ బిల్లు ఎప్పుడు పెట్టి మా ఎకౌంట్లో జీతం వేస్తారు అని పదే పదే అడుగుతుంటే సమాధానం చెప్పే నాధుడు కరువై మంగళవారం విజయవాడ వచ్చామన్నారు. ప్రతినెల ఈ ప్రాబ్లం ఇలా అయితే పరిష్కారం ఎలా అని ఆప్కాస్ వారిని ప్రశ్నించారు. ఆ విషయము మీ జి వి ఎం సి అధికారులే తెలియజేయాలని సమాధానం తెలియజేశారు. సి ఐ టి యు యూనియన్ గా తక్షణము దీనిపై జి వి ఎం సి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం దిశగా పోరాటం చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

## తాటితూరులో సరస్వతి దేవినవరాత్రి మహోత్సవములు

**భీమిలి రూరల్, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** శ్రీ శాలివాహన యువజన సేవా సంఘం, రిజిస్టర్ నెంబర్ :2918/99 కుమ్మరి వీధి, తాటితూరు వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సరస్వతి దేవి నవరాత్రి మహోత్సవములు ఈరోజు అనగా 22/09/2025 అనగా సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.



ఈరోజు నుంచి అక్టోబర్ 2 వ తేదీ అనగా గురువారం దసరా వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడును.

ఈ ఉత్సవాలలో భాగంగా తేదీ 26/09/2025 అనగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించబడును. 29/09/2025 అనగా సోమవారం అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు, విద్యార్థినీ విద్యార్థులకు అక్షరాభ్యాసం, పుస్తక పూజ కార్యక్రమం నిర్వహించబడును. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీ సరస్వతి దేవి అమ్మవారి మందిరం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించబడును. అలాగే మా శాలివాహన సభ్యులచే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన శ్రీ సరస్వతి దేవి విగ్రహాలకు పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. ఇదే రోజు సాయంత్రం నాలుగు గంటల నుండి సరస్వతి దేవి అమ్మవారి ఉత్సవ విగ్రహం తాటితూరు పురవీధుల్లో ఊరేగించబడును. 01/10/2025 అనగా బుదవారం సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారి మందిరం వద్ద దీపారాధన కార్యక్రమం నిర్వహించబడును. తేదీ 02/10/2025 అనగా గురువారం అమ్మవారిని తాటితూరు పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు సరిపోయి తాటితూరు తీరంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించబడును. ఈరోజు తొలి పూజా కార్యక్రమంలో తాటితూరు గ్రామ సర్పంచ్ సంతోషి ఈశ్వర్ , పల్లంటి శ్యాంసుందర్రావు , ఉండబట్ల చిన్నారావు ,కోమర రాము , మద్దిల గురు నాయుడు , కనకారావు, పాపారావు గ్రామ వార్డు సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు. ఈ తొలి పూజ కార్యక్రమంలో ఆ శాలివాహన యువజన సేవా సంఘం ప్రెసిడెంట్ తాటిపూడి రమణ , జనరల్ సెక్రటరీ తాటిపూడి త్రినాథ్ , సెక్రటరీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలాకిలో స్వచ్ఛత హీ కార్యక్రమం..




**నరసన్నపేట /పోలాకి సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పోలాకి మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ఎంపీడీవో రవి డిప్యూటీ,ఎండిఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓడిఎఫ్ మోడల్ గ్రామాలలో చేపట్టవలసిన పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. పోలాకి మండలంలో ఉన్న 21 పంచాయతీలు , ఓడిఎఫ్ పంచాయతీలుగా రూపొందించాలని కలెక్టర్ ఆదేశించినట్లు ఎంపీడీవో తెలియజేశారు. అనంతరము స్వచ్ఛత హీ ర్యాలీ, పోలాకి పంచాయతీలో వాటర్ ట్యాంక్ నందు బ్లీచింగ్ తో క్లోరినేషన్, కళాశాల విద్యార్థులతో స్వచ్ఛత హి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పంచాయతీ కార్యదర్శి కలిశెట్టి పద్మావతి చంద్రరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ పద్మావతి, అధ్యాపక బృందం ఎస్ బి ఎం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అమ్మాజీ రావు, ఎం ఆర్ సి కృష్ణారావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



**పెద గంట్యాడ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు 76వ వార్డు లో ఘనంగా నిర్వహించారు. శ్రీ గణేష్ దుర్గా యూత్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక బీజేపీ నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఈ ప్రాంతంలో యువకులు, మహిళలు ముందుకు వచ్చి ఆధ్యాత్మిక సేవ చేయడం అభినందనీయం అని అన్నారు. కార్య క్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యావ్యవస్థ పనిచేస్తుందా !



**- వసప కేజీబివి స్పెషల్ ఆఫీసర్ ఈ నెల 20 న నల్ల బజారుకు సిద్ధం చేసిన బియ్యం పట్టివేత**

**- నాలుగు రోజులు గడుస్తున్నా స్పెషల్ ఆఫీసర్ పై చర్యలేవి ?**

**కొత్తూరు, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం వసప కస్తూరిభా గాంధీ విద్యాలయం (కేజీబివి) నల్లబజారుకు తరలించడానికి సిద్ధం చేసిన పిల్లలు బియ్యం కొత్తూరు తహసీల్దార్ పట్టుకొని నాలుగు రోజులు గడుస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అసలు జిల్లా విద్యాశాఖ పనిచేస్తుందా అని ఆయన ప్రశ్నించారు. స్పెషల్ ఆఫీసర్ పై అవినీతి అక్రమాలు వచ్చాయని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ 46 పేకట్లు బియ్యంతో పట్టుబడినా సమగ్ర శిక్ష ఎపిసి ఆమె పై చర్యలు తీసుకోకుండా జాప్యం చేయడంలో ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ పనిచేస్తుందా అన్న అనుమానం కలుగుతుందన్నారు. ఇంత భారీ ఎత్తున తరలించడానికి సిద్ధం చేసిన బియ్యం కొత్తూరు తహసీల్దార్ పట్టుకొంటే జిల్లా యంత్రాంగం మీనమేషాలు లెక్కట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేజీబివి స్పెషల్ ఆఫీసర్ అక్రమాలు పై చర్యలు తీసుకొనక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమౌతున్నా యని ఆయన జిల్లా ఎ పి సి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేజీబివి స్పెషల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట డిమాండ్ చేశారు.

# యువతే క్షయ వ్యాధి నిర్మూలనలో ముందుండాలి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23ం, మేజర్‌న్యూస్:** భారతదేశం నుంచి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే యువత ముందడుగు వేయాలని ఐఐఐటి శ్రీకాకుళం డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ అన్నారు. నిక్షయ మిత్రలుగా విద్యార్థులు బాధ్యత తీసుకుంటే, రోగులకు మానసిక–సామాజిక బలాన్ని అందించగలరని ఆయన పేర్కొన్నారు. ఎచ్చెర్ల ఐఐఐటి ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో టీబీ ముక్త భారత్ – నిక్షయ మిత్ర స్వచ్ఛంద నమోదు కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. స్వస్త్ నారీ – స్వశక్త్ పరివార్ అభియాన్ భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు యువతను నిక్షయ మిత్రలుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ ప్రసాంత్, రాష్ట్ర టీబీ కన్సల్టెంట్ డాక్టర్ మనోహర్ రెడ్డి, జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి



కోఆర్డినేటర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. శ్రీధర్, పి. గాయత్రి, క్యాంపస్ 2 ఇన్‌చార్జ్ సాగర్, వాలంటీర్లు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జి యస్ టి సరళీకరణతో పెరగనున్న ప్రజల ఆదాయం

**- జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు వెల్లడి**

**కొత్తూరు, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** యన్ డి ఎ ప్రభుత్వం తీసుకు వచ్చిన జి యస్ టి సరళీ కృత విధానం వలన ప్రజల ఆదాయం పెరుగుతుందని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు స్పష్టం చేశారు. సిరిపురం సూర్య తో మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పన్నులు భారం పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఇప్పటి వరకు ఉన్న స్లాబులను 5 ,18 స్లాబులు గా తీసుకు వచ్చారని, అన్నారు. ఈ విధానం వలన ప్రజల ఆదాయం పెరుగుతుందని, దేశంలో నూతన శకం ఆరంభమైందని అన్నారు జి యస్ టి తగ్గింపు తో స్వాదేశీ వస్తువులు కొనుగోళ్లు పెరుగుతాయని అన్నారు. పేద బడుగు, మధ్య తరగతి వర్గాల వారు కొనుగోళ్లు పెరిగి ఆనంద మైన జీవనం గడుపు తారన్నారు. పేద బడుగు వర్గాల ప్రజలకు అవసరమైన బియ్యం, పప్పు దినుసులు, వంటనూనెలు , తదితర నిత్యావసర వస్తువులు, కాస్మోటిక్స్ వస్తువులు ,అందుబాటులోనికి వస్తాయని అన్నారు. దేశచరిత్ర లో జీయస్ టి తగ్గింపు ఒక సువర్ణధ్యాయమని అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యక్షర్తలు , క్రియాశీల కార్యకర్తలు జీయస్టి తగ్గుదల వలన కలుగు ప్రయోజనలపై ప్రజల్లో చైతన్య పరచాల్సిన అవసరముందన్నారు. ఇది ఇలా ఉండగా జీయస్ టి తగ్గుదల వలన పేదంటి కల సాకార మౌతుందని అన్నారు.



# నేడు పి 4 అమలుపై శిక్షణా కార్యక్రమం

**– పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు**

**పలాస, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్ నర్ షిప్) పథకం అమలుకు సంబంధించి ప్రామాణిక ఆపరేషన్ విధానంపై నేడు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలో గల సచివాలయ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఈ మేరకు ప్రాథమిక ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్లు,ట్రైనర్ ఆఫ్ ట్రైనీ లతో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో మున్సిపల్ స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ఈ పథకం అమలుకు ఎంపిక కాబడిన 10మంది శిక్షణ పొందిన సచివాలయం



కార్యదర్శులకు పి 4 ప్రామాణిక ఆపరేషన్ విధానంపై మరింత దిశా నిర్దేశం చేయాలని కమిషనర్ తెలిపారు. పి 4 పథకం ప్రాముఖ్యతను మరియు మార్గదర్శకులు,బంగారు కుటుంబాలతో క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన మరియు ప్రామాణిక ఆపరేషన్ విధానంకై ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రామారావు తెలిపారు.

# ప్రభుత్వ ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి..

**- జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి**

**- నిరుద్యోగ భృతి ఎప్పుడు?**

**- ఏఐవైఎఫ్ డిమాండ్..**




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి.ఎన్నికల హామీ ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి.జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి.ఏఐవైఎఫ్ డిమాండ్. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువకుల సమస్యలను పరిష్కారం చేసి, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఉద్యోగ కల్పన , నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ అన్నారు . ఈరోజు అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర చేస్తున్న సందర్భంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని నమ్మబలికి ఇంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి రాష్ట్రంలో నిరుద్యోగమే లేకుండా చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వ నాయకులు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో యువతకు చెప్పాలని అన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్, లెక్చరర్, టీచింగ్, నాన్ టీచింగ్ మరియు లైబ్రరీలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం బాధాకరమని, గత ప్రభుత్వంలో ఉన్న వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని చెప్పిన ఇప్పటి ప్రభుత్వం వెంటనే వాలంటీర్లను విధులు లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ లో పనిచేసిన ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 15000 పైచిలుకు రోడ్డు మీద పడ్డారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని, కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని లేనియెడల ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణ చేసి నిరుద్యోగ యువత పక్షాన పోరాటం చేస్తుందని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రవి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సాంబశివరాజు, ఏఐవైఎఫ్ నాయకులు హేమంత్, రామోజీ, కిషోర్, పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# అప్రెంటిస్ దరఖాస్తులు ఆహ్వానం..

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆర్టీసీలో ITI పాసైన విద్యార్థులు కు అప్రెంటిషిప్ దరఖాస్తులు ఆహ్వానం. జిల్లా ప్రజారవాణా అధికారి.శ్రీకాకుళం జిల్లా పరిధి లో గల ITI పాసైన అభ్యర్థులు ( డిజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, (ట్రేడలు)25.09.2025 నుండి 12.10.2025 లోపు www.apprenticeshipindia.gov.on యొక్క వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ అప్పలనారాయణ ఒక ప్రకటన లో తెలియచేసారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న శ్రీకాకుళం జిల్లా అభ్యర్థులు 16.10.2025 తేదీన 10.00 గంటలకు ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ, వి. టీ. అగ్రహారం, విజయనగరం నందు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో బాటు ఒకసెట్ జిరాక్స్ కాపీ తీసుకొని రావలను. ఇదివరకే సెలెక్ట్ కాబడి, apprenticeship పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేయరాదు. పూర్తి వివరాలకు 08922-294906 కి సంప్రదించవలెను.

## రెండు నెలల్లో టిడ్కో గృహాల పనులు పూర్తి చేస్తాం.

**బిబి పెద గంట్యాడ టిడ్కో గృహాలను సందర్శించిన టిడ్కో , టాటా ప్రాజెక్ట్ అధికారులు**



**పెద గంట్యాడ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** రెండు నెలల్లో టిడ్కో గృహాలకు పనులు పూర్తి చేసి లబ్ధి దారులకు అందజేస్తామని టిడ్కో సూపరిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర రావు అన్నారు . మంగళవారం వెంకటేశ్వర రావు టిడ్కో , టాటా ప్రాజెక్ట్ అధికారులతో కలిసి పెద గంట్యాడ టిడ్కో గృహాలను పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాల పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పనులు పూర్తి చేస్తామని , రెండు నెలల్లో పనులు పూర్తి చేసి లబ్ధి దారులకు అందజేస్తామని అన్నారు. టిడ్కో గృహాలలో మౌళిక సౌకర్యాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడ్కో ఈ ఈ సుధాకర్ , డి.ఈ రాజేష్ , టాటా ప్రాజెక్ట్ మేనేజర్ హర్షవర్ధన్ , ఈ ఈ రాజబాబు , ఏ.ఈ గోపాల్ , సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ , జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ , టిడ్కో లబ్ధి దారులు పి. అప్పల రాజు , ఖాన్ , రమణి పాల్గొన్నారు.

## కార్లు అద్దాలు పగలకొట్టిన మతి స్థిమితం లేని వ్యక్తి

**- వర్షంలో రహదారి మధ్యలో చెట్టుకు కట్టేసిన కార్లు యజమానులు**
**- చికిత్స నిమిత్తం ఆసుపత్రి కి తరలించిన పీఎంపాలెం పోలీసులు**



**మధురవాడ, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** మధురవాడ మిదిలాపురి ఉడాకాలనీ రహదారిలో పెట్రోల్ బంక్ ఎదురుగా అమానవీయమైన ఘటన చోటు చేసుకుంది. మతి స్థిమితం లేని వ్యక్తి కార్లు అద్దాలను పగలకొట్టాడనే నెపంతో జోరున కురుస్తున్న వానలో రహదారి మధ్యలో చెట్టుకు కట్టి వేసిన ఘటనను చూసి కొందరి మనసులను కలిచి వేసింది. మతి స్థిమితం లేని వ్యక్తి అని తెలిసి కట్టిన వారికి అసలు మతి స్థిమితం లేదు అని కొందరు భావిస్తున్నారు. ఆ వ్యక్తి మాట్లాడే భాష కూడా అర్థం కావటం లేదని ఈ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని అటువంటి వ్యక్తిని ఎలా కట్టేయాలని పించిందో అర్థం కావటం లేదని అంటున్నారు. పైగా వారు ఆ వ్యక్తి ణి కట్టేసి కార్లులో పీఎంపాలెం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా పీఎంపాలెం సీఐ బాలకృష్ణ పరిశీలించి పిర్యాదు చేసిన వారికి మతిస్థిమితం లేని వ్యక్తిపై కేసు నమోదు చేయలేమని సూచిస్తూ వారికి కార్లు డామేజ్ నమోదు చేసి వారికి అప్పగించారు. సీఐ బాలకృష్ణ ఒడిసాకి చెందిన అక్షయ్ కుమార్ గా గుర్తించారు. పని నిమిత్తం విశాఖ వచ్చి మతి స్థిమితం చెడిందని అక్షయ్ కుమార్‌ను చికిత్స నిమిత్తం వాల్తేర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఇటువంటి వ్యక్తులు చేసిన వాటిపై మానవత్వంతో ఆలోచించాలని ఇలా చెట్టుకు కట్టేసి వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన సూచించారు.

## గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మెలియాపుట్టి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పశుపోషకులు గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు పిలుపునిచ్చారు . మంగళవారం మెలియాపుట్టి మండలం లోని జోడూరు గ్రామంలో జరుగుతున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెలియాపుట్టి మండలంలో 12,100 టీకాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 3,500 టీకాలు వేసినట్లు చెప్పారు. గాలికుంటు వ్యాధి సోకిన పాడిపశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, ఈ వ్యాధి సోకిన పశువు పాలు దూడ తాగితే వెంటనే చనిపోతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పాడి పశువుల పాలు మరియు పాల ఉత్పత్తులు ఎగుమతి చేసుకోవడానికి వీలు లేకుండా ఉంటుందన్నారు.పనిచేసే పశువుల్లో ఈ వ్యాధి సోకితే పని సామర్థ్యం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టీకాలు కార్యక్రమాన్ని పశుపోషకులు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జిపురం కూర్మారావు, జనసేన మండల కార్యదర్శి వాకాడ గణేష్, జీరు కృష్ణారావు, పి ఎల్ పురం పశువైద్యాధికారిని డాక్టర్ కే మౌనిక, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సింహాచలం, పశు వైద్య సహాయకులు సరస్వతి, చిన్నాలు దిల్లేశ్వరరావు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నేలకొరిగిన దేవతామూర్తుల కటౌట్లు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కొత్తమ్మతల్లి ఉత్సవాలకు విద్యుత్ అలంకంకరణతో ఏర్పాటు చేసిన కటౌట్లు పెద్ద చెరువు దగ్గర కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ సమయంలో అక్కడ ఎవ్వరు లేకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. దీంతో సుమారు మూడు గంటలపాటు విద్యుతకు అంతరాయం కలిగింది.

## పాము కాటుకి చిన్నారి మృతి



**నందిగాం, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్:** నందిగామ మండలం ముండ్రాయివలస గ్రామానికి చెందిన సిపాన శ్రీనిధి 10 పాము కాటుకి గురి అయ్యి మృతి చెందింది .కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం శ్రీనిధి ఆదివారం రాత్రి భోజనం చేసి పడుకుంది. అర్ధరాత్రి సమయంలో ఏదో కరిచినట్ల అయిందని తల్లిదండ్రులైన శివ, పవిత్ర కి చెప్పింది. జర్రి కరిచిందని తల్లిదండ్రులు మి న్నకుండిపోయారు. తెల్లవారేసరికి నోట్లో నుంచి తెల్లటి నురుగులు రాగా పాము కరిచిందని భావించి హుటాహుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. శ్రీనిధి అదే గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది .శ్రీనిధి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## అమ్మవారి జంగిడికి ప్రత్యేక పూజలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం ఉదయం ప్రారంభించిన సందర్భంగా అమ్మతల్లి గుడిలో ఉన్న అమ్మవారి జంగిడిని ఆసాదీల కుటుంబీకుల పెద్ద తలపై పెట్టుకోని అమ్మతల్లికి నిలయమైన రెడ్డిక వీధికి చెందిన కమ్మకట్లు చిన్నఅప్పలనాయుడు ఇంటి వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మేళా, తాళాలతో పెద్ద ఎత్తున పేరంటాలు జంగిడి వెనుక పెద్దఎత్తున తరలి వెళ్లారు. సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కల్లి విశ్వనాధరెడ్డి తదితర పెద్దలు ఈ ఊరేగింపులో తరలివెళ్లారు. ఈ జంగిడి గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు రెడ్డిక వీది నుండి పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య మహిళలు పసుపు కలశాలతో ఊరేగింపుగా వచ్చి మళ్లీ కొత్తమ్మతల్లి ఆలయంలో ఉంచి పూజలు నిర్వహించి అమ్మవారి దండకం చదివి కొత్త చీరను మొక్కుగా చెల్లిసారు.

# వీధి విక్రయదారులకు శుభవార్త

**- అర్హులైన వీధి విక్రయదారుల గుర్తింపుకు జీవీఎంసీ చర్యలు**
**- అపోహలు, వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దు**
**- యూ.సీ.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం. సత్యవేణి**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. పాదచార మార్గాలు, రహదారులు, ముఖ్య కూడళ్లలోని తాత్కాలిక ఆక్రమణలను తొలగించి ప్రజల రక్షణ, సౌకర్యాలను కల్పించడం ఒక వైపు జరుగుతుండగా, మరోవైపు వీధి విక్రయదారుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడుతోందని, జీవీఎంసీ అర్హులైన వీధి విక్రయదారులను గుర్తించి వారికి వ్యాపార అవకాశాలు, జీవనోపాధి ప్రయోజనాలు కల్పించే చర్యలు తీసుకుంటోందని ,ఈ కార్యక్రమంపై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని యూ.సీ.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం. సత్యవేణి వీధి విక్రయదారులు, ప్రజలకు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్లు ఇప్పటికే జోనల్ కార్యాలయాలలో వీధి విక్రయదారుల కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారన్నారు. ఆపరేషన్ లంగ్స్ ముఖ్య ఉద్దేశ్యం నగర పరిశుభ్రత, రక్షణతో పాటు ప్రజలు, పాదచారులు, వాహనదారులకు సౌకర్యాలు కల్పించడం, అలాగే వీధి విక్రయదారుల వ్యాపార ప్రయోజనాలను కాపాడుతూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీధి విక్రయదారుల చట్టం మరియు వీధి విక్రయ విధాన మార్గదర్శకాల్లో అర్హులుగా గుర్తింపు పొందిన వారికి ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పిస్తామని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఇప్పటికే నగరంలో 21 విక్రయ జోన్లను టౌన్ ప్లానింగ్ శాఖ గుర్తించి ప్రభుత్వానికి నివేదించిందని, అదనంగా మరిన్ని విక్రయ జోన్లను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ లంగ్స్‌లో భాగంగా ఆక్రమణల తొలగింపు విషయమై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని ప్రజలు, వీధి విక్రయదారులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసీలను అడవి నుండి గెంటివేతకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

**- ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలి**

**- అరణ్య గర్జన యాత్రలో సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పల నరస ఆరోపణ**





**చింతపల్లి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** మన్య ప్రాంతం నుండి ఆదివాసీలను గెంటి వేసేందుకు కేంద్ర, రాష్ట్రాల లోని కూటమి ప్రభుత్వాలు కుట్ర పూరితంగా ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్ట్ కు అనుమతులు ఇచ్చాయని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస అన్నారు. మండలం లోని సమగిరి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ అధ్యక్షతన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులకు వ్యతిరేకంగా మంగళ వారం భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భం గా ఏర్పాటు

చేసిన అరణ్య గర్జన సమావేశంలో అప్పలనరస మాట్లాడుతూ ఆదివాసీలను అడవి నుండి గెంటివేసేందుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరి తంగా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇచ్చా యని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ ను ఆది వాసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్పటికీ, గ్రామసభ తీర్మానం లేకుం డా, పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ తీర్మానాలను పట్టించుకో కుండా, అనుకూలమైన (పీజుబుల్) రిపోర్ట్ తయారు చేసి, ఆదివాసీల జీవనోపాధి, సంస్కృతి, మరియు అడవుల ను నాశనం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ పర్యావరణ విధ్వంసానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యాత్ర లో ఆదివాసీలు, స్థానిక ప్రజ లు, సీపీఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, హైడ్రో పవ ర్ ప్రాజెక్ట్ అనుమతులను వ్యతి రేకిస్తూ నినదించారు. ఆదివాసీలను "జలసమాధి" చేసే ఏ ప్రయత్నమైనా ప్రతిఘటనను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఆదివాసీల హక్కుల రక్షణ, అడవుల సంరక్షణ, పర్యా వరణ పరిరక్షణ కోసం పోరాటాన్ని ఉధృ తం చేయాలని పిలుపు నిచ్చా రు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ తీర్మానాలను అమలు చేయాలని, ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేసి, ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆది వాసీలు, స్థానిక ప్రజలతో కలిసి ఈ కుట్రను భగ్నం చేస్తామని ఈ సంద ర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఎర్రవరం లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో గత ప్రభుత్వానికి, నేటి ప్రభుత్వానికి పెద్ద తేడా లేదన్నారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర త్రినాథ్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, సింహాద్రి, వరహాలు బాబు, అధిక సంఖ్యలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన



**పలాస, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో వైసీబీ ట్రుకర్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటెన్సిఫైడ్ ఐఈసి కాంపెయిన్ నిర్వహించారు. ప్రాజెక్టు మేనేజర్ ఎం. మాధవరావు ప్రచార మార్గాల ద్వారా నివారణ చర్యల గురించి,ఐఈసి ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ కోసం అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపల్ కె.నరసింహమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినాన పాపారావు,వైసీబీ ట్రక్కర్స్ సిబ్బంది,కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## డాక్టర్ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో 10వ ఆయుర్వేదిక్ డే..



**నరసన్నపేట, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం గోపాల పెంట గ్రామంలో, శ్రీకాకుళం పట్టణంలోని మహిళా కళాశాలలో మంగళవారం 10వ ఆయుర్వేదిక్ డే, స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ అవగాహన ర్యాలీలు, వైద్య శిబిరాలను మాకి వలస పిహెచ్సి ఆయుర్వేద వైద్యులు డాక్టర్ వెలమల సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాకి వలస గ్రామ ప్రజలు, శ్రీకాకుళం ప్రభుత్వ మహిళ కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు..

## కొత్తమ్మ తల్లిని దర్శించుకున్న బిజెపి నాయకులు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** కోటబొమ్మల్లో వెలిసి ఉన్న కొత్తమ్మ తల్లి 100 వ సంవత్సర వేడుకలలో భాగంగా శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు బీజేపీ నాయకులుతో కలిసి మంగళవారం కొత్తమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొత్తమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హిట్ అండ్ రన్
## బాధితులకు పరిహారం అందించాలి: హరిబాబు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో బాధితులకు త్వరితగతిన నష్టపరిహారం చేరేలా చర్యలు తీసుకోవాలని హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ స్కీమ్ కన్వీనర్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె. హరిబాబు అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మంగళవారం జరిగిన మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. బాధితులు కుటుంబంలో వ్యక్తులను కోల్పోయి ఎంతో కష్టం లో ఉంటారని వారికి అందే నష్టపరిహారం విషయంలో అలసత్వం వహించవద్దని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ఆర్‌డీఓ సిబ్బంది త్వరిగా విచారణ పూర్తి చేసి, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పెండింగ్ కేసులు వివరాలను వివరించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వరరావు, అదనపు ఎస్పీ పి .శ్రీనివాసరావు హాజరయ్యారు.

## ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్ రైడ్

**హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించిన మంత్రులు**



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్ జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హెలికాప్టర్ రైడ్‌ను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఈ హెలికాప్టర్ రైడ్ ఎంతో అకట్టుకుంటుందని ఆయన తెలిపారు. హెలికాప్టర్ ఆకాశంలో విహరించటంతో సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు. అలాగే కొత్తపేట నుంచి కోటబొమ్మాళి వరకు ఏర్పాటు చేసిన సెంటర్ ట్కెటింగ్‌ను వారు ప్రారంభించారు.

## 17 లక్షలతో స్మశానానికి రోడ్డు



**జలుమూరు, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్:** మండలంలోని బొడ్డపాడు స్మశానము నాకు రోడ్డు మార్గం ఎనర్జీ ఎస్ 17 లక్షల నిధులతో వేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ అంపోలు తిరుపతి రావు తెలిపారు. బద్రి రోడ్డు ( ఆర్ అండ్ బి ) నుండి స్మశాన వాటిక వరకు 480 అడుగులు పొడవు, వెడల్పు పది అడుగులు తో రోడ్డు వేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన ధవలేశ్వర స్వామి కాలనీకు పంచాయితీ నిధులతో రోడ్డును వేస్తున్నట్లు తెలిపారు. 150 మీటర్లు పొడవునా 1,80,000 పంచాయితీ నిధులతో వేస్తున్నట్లు తెలిపారు.

## దీర్ఘకాలిక ఆర్థిక భద్రత రక్షణను అందించే రెగ్యులర్ గ్యారెంటీడ్ ఆదాయ ప్రణాళిక 'ఎడ్జ్'ను ప్రారంభించిన కోటక్ లైఫ్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** ఆర్థిక భద్రత ద్వారా జీవితాలను శక్తివంతం చేస్తూ 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, నేటి వినియోగదారుల మారుతున్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి రూపొందించిన సమగ్ర జీవిత బీమా పరిష్కారం, కోటక్ ఎడ్జ్ (అర్లీ డిఫైండ్ గ్యారంటీడ్ ఎర్నింగ్స్)ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. నేటి వేగవంతమైన ప్రపంచంలో వినియోగదారులు తక్షణ శ్రద్ధ అవసరమయ్యే ఆర్థిక బాధ్యతలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, పాలసీదారులకు ముందుగానే రెగ్యులర్ ఆదాయాన్ని అందించే విధంగా రూపుదిద్దుకోవడం ద్వారా, కోటక్ ఎడ్జ్, అదనపు ఆదాయాన్ని సృష్టిస్తూ వినియోగదారుల జీవన అవసరాలకు తోడ్పడటానికి ఒక ప్రత్యేక పరిష్కారం అవుతుంది. తక్షణ ప్రాధాన్యతలను తీర్చడానికి, డిమాండ్‌పై వచ్చే ఆదాయ వనరుగా ఇది వినియోగదారులకు సాధికారతను అందిస్తుంది అని కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ మహేష్ బాలసుబ్రమణియన్, చెప్పారు. తక్షణ లిక్విడిటీతో పాటు దీర్ఘకాలిక హామీ ఆదాయాన్ని సమన్వయం చేస్తూ, కోటక్ ఎడ్జ్ పాలసీదారులకు ఒకే ప్రణాళికలో అనేక ప్రయోజనాలను అందిస్తోంది. రెగ్యులర్ పేఅవుట్‌లు, ప్రారంభ రెగ్యులర్ ఆదాయం, హామీ రాబడి మరియు సమగ్ర జీవిత కవరేజీని సమన్వయం చేస్తూ ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. వినియోగదారుల జీవితాలతో పాటు ఆర్థిక పరిష్కారాలు కూడా అభివృద్ధి చెందాలి అనే నమ్మకంతోనే కోటక్ మహీంద్రా లైఫ్ యొక్క 25 ఏళ్ల ప్రయాణం ముందుకు సాగుతోందన్నారు. ఆ దిశలోనే కోటక్ ఎడ్జ్ దీర్ఘకాలిక రక్షణ, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుతూ ముందస్తు ఆదాయ మద్దతును అందించే వినూత్న పరిష్కారం అన్నారు.